ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

వరంగల్ fb.com/vaartha

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 261 పేజీలు: 8+16 వెల: 6.50


నౌహేరా షేక్ బెయిలు రద్దు చేసిన సుప్రీం కోర్టు 3లో

జార్ఖండ్ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు 5లో



'సుప్రీం' విచారణలు ఇక

## ప్రత్యక్ష ప్రసారం!

మాజీ సిజెఐ ఎన్వీ రమణ పదవీ విరమణ గతంలో ప్రసారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారత దేశ వ్యవస్థలో మరో కొత్త అధ్యాయం మొదలవుతోంది. సుప్రీంకోర్టు చరిత్రలోకూడా ఇదొక కొత్త అధ్యాయమే. ఇకపై సర్వోన్నత న్యాయస్థానంలో జరిగే అన్ని కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారంచేసేలా ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్లక్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం అయింది. యూట్యూబ్ వేదికగావాటిని ప్రసారం చేస్తు >>2

## 21 నుంచే గ్రూప్-1 పరీక్షలు



హైకోర్టు డివిజన్ బెంచి తీర్పుతో తొలగిన అడ్డంకులు

సింగిల్ బెంచి తీర్పునకు సమర్థన

అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని ఆదేశం

'సుప్రీం'కు అభ్యర్థుల అప్పీలున

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి జరగనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకి అడ్డంకులు తొలగిపోయినట్టు అయింది. గ్రూప్-1 మెయిన్స్‌కి సంబంధించిన పరీక్షలను ఈ నెల 21 నుంచి నిర్వహించాల్సి ఉండగా.. నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, ప్రిలిమ్స్‌లోని 7 ప్రశ్నలకి.. అలాగే తుది కీలో సరైన జవాబులు ఇవ్వలేదని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించగా.. వాటికి మార్కులు కలిపి తిరిగి జాబితాను ఇవ్వాలని కోరారు. వాదనలు విన్న సింగిల్ బెంచ్ రెండు పిటిషన్లను కొట్టివేస్తున్నట్టు తీర్పునిచ్చారు. తీర్పుపై గ్రూప్-1అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు >>2



శుక్రవారం హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో గ్రూప్-1 అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళన జరిపిన దృశ్యం

గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన, లాఠీచార్జి 2లో

## 9 వర్సిటీలకు కొత్త విసిలు



ఒయుకి తొలిసారిగా దళిత ప్రొఫెసర్ నియామకం

ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలుగు వర్సిటీ, అగ్రికల్చర్, హార్టీకల్చర్ వర్సిటీలకు కొత్త విసిలు

పెండింగ్‌లో జెఎన్‌టియు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9 విశ్వవిద్యాలయాలకి రెగ్యులర్ ఉపకులపతుల (విసి)ను నియమించారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకి మొదటిసారిగా దళిత ప్రొఫెసర్‌ను విసిగా నియమించారు. అదీ కూడా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్‌ను విసిగా నియమించారు. రాష్ట్రంలోని 9 యూనివర్సిటీలకి విసిలను నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం జారీ చేశారు. విశ్వవిద్యాలయాలకి విసిలను నియమించారు. వాటితోపాటు అగ్రికల్చర్ యూనివర్సిటీ, హార్టికల్చర్ యూనివర్సిటీలకి విసిలను నియమించారు. అయితే జెఎన్‌టియు సెర్చ్ కమిటీ జరిగినప్పటికీ విసి నియామకాన్ని చేపట్టలేదు.

ఈ ఏడాది మే 21 నుంచి యూనివర్సిటీలకి రెగ్యులర్ విసిలు లేకపోవడంతో.. ఐఎఎస్ అధికారులను ఇన్‌ఛార్జ్ విసిలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం 9 వర్సిటీలకి



ఎం. కుమార్ (ఉస్మానియా వర్సిటీ)



రాజిరెడ్డి (ఉద్యాన వర్సిటీ)



అల్దాస్ జానయ్య (జయశంకర్ వర్సిటీ)



నిత్యానంద రావు (తెలుగు వర్సిటీ)

అయితే విసిలనున ప్రకటించిన వాటిలో జెఎన్‌టియు లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విసి నియామకానికి గట్టి పోటీ ఉండటంతోపాటు.. గతంలో విసిగా వ్యవహరించిన వ్యక్తితోపాటు మరో వ్యక్తి పేర్ల మధ్య ప్రభుత్వం ఒకరిని నియమించడంలో ఇబ్బందిపడినట్టు తెలుస్తోంది. ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విసిలను నియమించడంతో ఒకటి, రెండు రోజుల్లో విసిలు బాధ్యతలు చేపట్టనున్నారు.

రాష్ట్రంలో 13 యూనివర్సిటీలకి రెగ్యులర్ విసిలు లేకపోవడంతో వర్సిటీల్లో పాలన సక్రమంగా జరగడంలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం విసి నియామకం కోసం ప్రక్రియను ప్రారంభించింది. విసిల నియామకం కోసం అర్హత ఉన్న ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. >>2

## మైసూరు 'ముడా' కార్యాలయంలో ఇడి సోదాలు

కర్ణాటక సిఎం సిద్ధరామయ్య బావమరిది ఇల్లు కూడా సోదా

బందీలందరినీ విడుదల చేస్తే యుద్ధం రేపే ముగిస్తాం

ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు

5లో

## ఆలయాలకు కొత్త రూపు

వచ్చే ఫిబ్రవరిలోగా యాదాద్రి రాజగోపురం బంగారు తాపడం పూర్తి


బాసర దేవాలయం పునర్నిర్మాణానికి రూ.110 కోట్లు మంజూరు

త్వరలో అధిక ఆదాయం కలిగిన దేవాలయాల అప్‌గ్రేడేషన్ : మీడియాతో మంత్రి కొండా సురేఖ



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రధానదేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం రాజగోపురం బంగారు తాపడం పనులు వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా పూర్తి చేయనున్నట్లు ఇందుకు సంబంధించి 60 కిలోల బంగారాన్ని ఈ పనులు చేపట్టిన సంస్థకు అందజేశామని తెలిపారు. భద్రాచలం దేవాలయ అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించామనీ, ఇందుకు అవసరమైన భూ సేకరణ కోసం రూ.60 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే, వేములవాడ దేవాలయానికి భక్తులు మొక్కుల కింద సమర్పించిన 850 కోడెలను రైతులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగిందనీ, వీటిని రైతులు ఎలా సంరక్షిస్తున్నారనే అంశంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వీటిని సంరక్షించడం కోసం రూ.కోటి వ్యయంతో షెడ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అలాగే, బాసర దేవాలయ నిర్మాణంకోసంరూ.110కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇక రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు వచ్చే ఆదాయాన్ని బట్టి వర్గీకరణ మూడు నెలలకు ఒకసారి జరగాల్సి ఉండగా, గత ప్రభుత్వం ఆ విధంగా చేయలేదని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 6ఎ, 6బి, 6సి, 6డి కింద ఉన్న దేవాలయాలకువస్తున్న ఆదాయాన్ని బట్టి వాటి వర్గీకరణలో మార్పులు >>2



శుక్రవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన గౌతమ్ అదాని

## స్కిల్ వర్సిటీకి 100 కోట్లు

అదాని ఫౌండేషన్ విరాళం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు18:** అదానీగ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా పోస్ట్‌చేశారు. అదానీ తనను మర్యాదపూర్వకంగా కలిశారని తెలిపారు. ఈ క్రమంలోనే అదానీ ఫౌండేషన్ నుంచి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం చెక్కు రూపంలో అందజేశారని తెలిపారు. కాగా, ఈ సమావేశంలో అదానీగ్రూప్‌ఫౌండేషన్ ప్రతినిధులు, సిఎస్ శాంతికుమారి, ఇతర అధి >>2



ఆప్ మాజీ మంత్రి

## సత్యేంద్ర జైన్‌కు బెయిలు

మనీ లాండరింగ్ కేసు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆప్ సీనియర్ నాయకుడు ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేంద్రజైన్‌కు భారీ ఉపశమనం లభించింది. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన రెండేళ్ల తర్వాత బెయిల్ మంజూరయింది. శుక్రవారం ఢిల్లీకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కోల్‌కత్తాకు చెందిన ఒక కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 >>2

## 22న రష్యాకు ప్రధాని మోడీ



బ్రిక్స్ సదస్సుకు హాజరు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో మరోసారి పర్యటించనున్నారు. ఈసారి ఈనెల 22, 23 తేదీల్లో రష్యాలోజరిగే బ్రిక్స్ కూటమి దేశాల సమావేశంలో పాల్గొనేందుకు మోడీ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. బ్రిక్స్ సదస్సు ఈసారి రష్యాలోని కజన్‌లో జరుగుతుంది. ఈఏడాది సదస్సుకు రష్యా నేతృత్వంవహిస్తోంది. అలాగే బ్రిక్స్ కూటమి దేశాధినేతలతో ప్రధానిమోడీ ఈ సదస్సు సందర్భంగానే ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని చెపుతున్నారు. ప్రపంచ అభివృద్ధి, భద్రతకు సంబంధించి విస్తృత స్థాయిలో చర్చలు జరిగే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ సదస్సులో ఐదుదేశాల అధినేతలు ప్రపంచంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, ఇతక కీలక అంశాలన్నింటిపైనా చర్చలు >>2

## మూటల కోసమే 'మూసీ ప్రేమ'

రెజువనేషన్ స్పెల్లింగ్ చెప్తే సిఎంకు రూ. 50 లక్షలు పట్టే బ్యాగ్ ఇస్తా

రూ. 1.50 లక్షల కోట్లెందుకు? 25 వేల కోట్లు చాలు

మూసీ మురికికూపం కావడానికి కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలే కారణం

పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు18:** ఢిల్లీకి మూటలు పంపటం కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మూసీపై ప్రేమ ఉందనే అనుమానం బలపడుతోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారాక రామారావు విమర్శించారు. మూసీ శుద్ధీకరణపై తెలంగాణ భవన్‌లో శుక్రవారం కెటిఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి మూసీపై అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారని విమర్శించారు. పేపర్ చూడకుండా...రెజువెనేషన్ స్పెల్లింగ్ చెప్తే >>2



శుక్రవారం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో కెటిఆర్

## తెలంగాణ విద్యా కమిషన్‌కు ముగ్గురు సభ్యులు

పిఎల్ విశ్వేశ్వరరావు, చారగొండ వెంకటేష్, జోత్స్న శివారెడ్డి నియామకం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీని నియమించిన ప్రభుత్వం.. ఇప్పుడు ముగ్గురు సభ్యులను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ సభ్యులుగా ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావుతోపాటు చారగొండ వెంకటేష్, కె జ్యోత్స్న శివారెడ్డిని నియమిస్తూ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జిఒ ఆర్‌టి నంబర్ 194ను జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ విద్యనుంచి ఉన్నతవిద్య వరకు బలో >>2

## ధాన్యం దైన్యం!



సేకరణలో కొరవడిన స్పష్టత

కొనుగోలు కేంద్ర నిర్వాహకుల్లో అనిశ్చితి

సన్నాల నిర్ధారణకు నిపుణుల కొరత

రకరకాల అడ్డంకులతో వ్యాపారులకు విక్రయిస్తున్న రైతులు

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:** తెలంగాణలో ధాన్యం సేకరణ విషయంలో సివిల్ సప్లయ్‌శాఖ అధికారులలో కొరవడిన స్పష్టత కారణంగా కొనుగోలు కేంద్రాలలో అనిశ్చితి నెలకొంది. రాష్ట్రంలో ఖరీఫ్‌లో 60.39లకల ఎకరాలలో వరిసాగు చేయగా 146.28లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వస్తుందని ప్రభుత్వం అంచనావేస్తున్నది. దీనికి గాను తెలంగాణ వ్యాప్తంగా 7139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు దశలవారిగా ఏర్పాటు చేస్తున్నారు. సివిల్ సప్లయ్ కొనుగోలు కేంద్రాలతో పాటు 4496 సహకార సంఘాలు, ఐకెపి 2102, ఇతరులు 541 కొనుగోలు కేంద్రాలు తెరిచినా ధాన్యం కొనుగోలు చేయడానికి నిర్వహకులు వెనుకాడుతున్నారు. కాంటా చేసినవెంటనే వివరాలు ఆన్‌లైన్ చేయాల్సి వుంటుంది. ఆన్‌లైన్ చేయాల్సి ఓపిఎంఎస్ పోర్టల్ లాగిన్ అవకాశం ఇంకా ఇవ్వలేదని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వాపోతున్నారు. ధాన్యం సేకరణ విషయంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకుల స్పష్టత రాకుండా అస్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో వారు సాహసించి కొనుగోలు చేయలేకపోతున్నారు.

రాష్ట్రంలో 88.09లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు మార్కెట్ వచ్చినా వాటి నిర్ధారణ చేసే నైపుణ్యం కలిగిన నిపుణులు లేరు. కొనుగోలు అనంతరం వడ్లను గతంలో మాదిరిగా మిల్లులకు పంపించాలా లేక ప్రభుత్వ ఆధీనంలోని స్టేట్‌వేర్‌హౌజ్ గోదాముల్లో నిల్వచేయడానికి పంపాలా అనే అంశంలో క్షేత్రస్థాయిలో తర్జనభర్జనలు పడుతున్నారు. మొట్టమొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ చేసేందుకువీలుగా గోడౌన్‌లు సిద్ధం చేసింది. ప్రభుత్వధాన్యం పక్కదారి పట్టకుండా ఈసారి మిల్లర్లకు కేటా >>2

## ఖర్గేతో ఢిల్లీలో డి.సిఎం భట్టి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు18:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వ పనితీరు, పథకాలు అమలు వంటి విషయాలను ఎఐసిసి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు వర్క్ చేయాల్సిన అవసరం ఉందని ఎఐసిసి అధ్యక్షుడు డిప్యూటీ సిఎంకు సూచించినట్లు తెలిసింది. ఒక జార్కండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఎఐసిసి చీఫ్ బట్టిని ఆదేశించారు. నేతల మధ్య సమన్వయం, ఎన్నికల ప్లాన్ వంటివన్నీ సమర్థవంతంగా ఉండాలనిసూచించారు. దేశ వ్యాప్తంగా బిజెపిపై >>2

వార్త

జీవించడానికి అర్హులైన వారెవ్వరూ భయపడకూడదు. భయమే అపజయాలకు కారణం.

-పుల్లర్

# ప్రకృతితో పరాచకాలొద్దు!


మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని మీద ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న మార్పులు, ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సాలకు, విపత్తులకు కారణమవుతున్నాయని ఏనాటి నుంచో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవుడి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతున్నా పట్టించుకునేవారే లేకుండాపోతున్నారు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల దగ్గర నుంచి మొదలుపెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఇంకొక పక్కనగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో దశాబ్దకాలంలో భారత్‌లో జనాభా మరో అదనంగా ముప్ఫైకోట్లకు పెరుగుతుందని, అందుకు తగ్గట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి ఎగబాకుతుంది. అందులో భాగంగానే అటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూములు అదృశ్యమైపోతున్నాయని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు వీటన్నింటికి మించి నదీలోయల్లో ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. కొన్ని రకాల ప్లాస్టిక్ కాగితాలు మట్టిలో కలిసిపోవడానికి కొన్నివందల సంవత్సరాలు పడుతుంది. అలాంటి వాటిని నిషేధించినా కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంత నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా వాహనాల సంఖ్య అంతకంతకు పెరిగి కాలుష్యాన్ని రెట్టింపు స్థాయిలో పెంచుతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని ఊహించని రీతిలో పెంచుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీ లాంటి ప్రదేశంలో వాయుకాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరుకున్న సందర్భాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా నవంబర్ నెల వస్తున్నదంటే ఢిల్లీతోపాటు అనేక నగరాల్లో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కేవలం వాయుకాలుష్యం వల్లనే పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితి వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు. ఇక నీటికాలుష్యం పరిస్థితి అదుపు తప్పుతున్నదేమో. పెరుగుతున్న మురికివాడల నుండి వెలువడుతున్న కలుషిత నీరు అంచలంచెలుగా నదుల్లోకి చేరుకొని పెద్ద పెద్ద నదులను మురికి కూపాలుగా మారుస్తున్నాయి. ఇలాంటి కారణాలతో భూమి ఉష్ణోగ్రతపెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని శాస్త్రవేత్తల హెచ్చరికలను ఆలకించేవారే లేకుండాపోయారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదు. కురిస్తే అదే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం పెరిగిపోతున్నది. గత మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా కోస్తాతీరంలో కురుస్తున్న వర్షాలు అందుకు ఉదహరించవచ్చు. మొన్న ఒక్క రోజే నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని జలదంకి గ్రామంలో గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో కొన్ని గంటల్లోనే నలభైఎనిమిది సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదు అయింది. ఇక సముద్రం ఆటుపోట్లకు గురై దాదాపు ఇరవై మీటర్లకు పైగా ముందుకు చొచ్చుకువచ్చినట్లు వార్తలు అందుతున్నాయి. కొన్ని చోట్ల గ్రామాల్లోకి కూడా నీరు ప్రవేశించింది. రానురాను ఉపద్రవాలు పెరిగిపోతూ మానవ జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యేటా సగటున మూడువందల ఎనభైకి పైగా ఉపద్రవాలు ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. వీటివల్ల లక్షలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, న్యూజిలాండ్, జపాన్, నేపాల్ లాంటి దేశాల్లో తరచుగావస్తున్న భూకంపాలు బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. సిరియాలో భూకంపం కారణంగా తొమ్మిదివేల మందికిపైగా అసువులు బాశారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనల వార్తలు వింటూనే ఉన్నాం. ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ లాంటి దాదాపు డెబ్భైనగరాలకు భూకంపం పొంచి ఉన్నట్లు శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈ వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. తుఫాన్ బారి నుంచి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. ఏదిఏమైనా ఉపద్రవాలనియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగాకృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇందులో ఇలానే నిర్లక్ష్యం చేస్తే మరెన్నో విలయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.



వోల్టేర్

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.



రామకృష్ణ పరమహంస

# ధరల పాపం తలా పిడికెడు

**అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్ నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువుధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలినాలీ చేసుకునేవారు రెక్కాడితే కానీ డొక్కాడని వారు నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య.**

దామెర్ల సాయిబాబ

పదాలకన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు. మనసు కన్నా గొప్పది సంకల్పం. మనపాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగా ప్రజలకు ఇక్కట్లమీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తోంది. ఇతర సమస్యల మాట ఎలాఉన్నా రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదనిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలకు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం. అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నారు. కానీ ఇవేమీపట్టించుకునే పరిస్థితిలో దళారులులేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం వాటిని నియంత్రిస్తామని హామీలివ్వడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకుని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వం అన్నా అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులు వారివారి విధులను స్వేచ్ఛగా చేయనీయడంలేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం, తమ సిఫారసులకు లొంగని సమర్థులైన అధికారులను బదలీ వేటుతో శంకరగిరి మాన్యాలకు పంపే సంస్కృతి ఏనాటినుంచో ఆరంభం అయింది. అందుకే గతంలో ఉన్న భయభక్తులు ఇప్పుడులేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పవచ్చు. అవినీతి ఆశలో కొందరు అధికారులు చేయరాని, చేయకూడని పనులకు ఎగబడుతున్నారు. మరికొందరు బిల్లు,బెల్లు అనే తీరులో వ్యవహరిస్తున్నారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకం అయిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబసభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయంకాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభం అయినది కూడా కాదు. కానీ ఈ సాంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతోంది. ఎన్నికలు కూడా కొంతవరకూ అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పరుచుకుంటున్నారు. చివరికి ఈ భారం అంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీనితో ఎన్ని కేకలు పెట్టినా మరెన్ని హెచ్చరికలు చేసినా తనను ఏమీ చేయలేరనే ధీమా అక్రమ వ్యాపారుల్లో అంతకంతకూ పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి, అదుపు తప్పడానికి ప్రధాన కారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలంకూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం కందిపప్పు, మినపప్పు తదితర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పులేకాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు నూనెల వంటి ధరలు చుక్కలను తాకుతున్నాయి. పప్పుదినుసులు సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. ఈ ఏడాది అధిక వర్షాలు చీడపీడలతో మరింత పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి దీన్ని సొమ్ముచేసుకునేందుకు కొందరు వ్యాపారులు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నోసార్లు నిత్యావసర వస్తువుల కొరతలు ఏర్పడినప్పుడు ఇతర ప్రాంతాల నుంచి

## ఒక్క మాట

సరుకులు తెప్పించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ధరలు అదుపుచేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. అంతెందుకు ఆమధ్య ఉల్లిగడ్డల ధరలు పెరిగినప్పుడు ప్రజల్లో పాలకుల పట్ల అసంతృప్తి వ్యక్తం అవుతున్న దశలో అప్పటితెలంగాణ ప్రభుత్వం చొరవచూపి ఉల్లిగడ్డలు ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి మార్కెట్లకు తెచ్చి కొంతవరకైనా అందించి ధరలను నియంత్రించగలిగింది. ప్రస్తుతం ఉల్లిగడ్డల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. అయినా అలాంటి ప్రయత్నాలేమీ జరగడంలేదు. ఇక బియ్యం పరిస్థితి అగమ్యగోచరంగాఉంది. వాస్తవంగా గత నాలుగైదేళ్లుగా ధాన్యం దిగుబడి ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. నిల్వచేసుకోవడానికి కూడా గోదాములేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి స్థితిలో బియ్యం ధరలు తగ్గాలి. కానీ అవి అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం గతంలో ఎప్పుడూ లేనివిధంగా కిలో 60 నుంచి 70 రూపాయలవరకూ అమ్ముతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి ధరలు నియంత్రించే విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లు కనిపిస్తున్నారు కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు మన పెద్దలు ఒక పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోయి ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు, సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ప్రజల ఆకలి తీర్చేందుకు ఒక పద్ధతిప్రకారం కొంతవరకైనా సరుకులు అందించేందుకు ఒకవ్యవస్థను ఏర్పాటుచేసారు. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. మన దేశానికి సంబంధించి 1881 ప్రాంతంలో తీవ్రక్షామం ఏర్పడి సరుకులు లభించకపోవడంతో అనేకమంది ఆకలి చావుల బారినపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలిచావుల నుంచి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆహార కొరతలకు మూలకారణం కరవులు. ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి? ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలా అందుబాటులో ఉంచాలి? తదితర అంశాలకు ఆ కమిటీ కొన్నిసూచనలుచేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలు నేరుగా చౌక దుకాణాల ద్వారా కొంతవరకూ సరుకులు అందివ్వడం, ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వపరంగా కొన్ని పనులు చేపట్టడం, సరుకులు కొందరి చేతిలో నిల్వ ఉండకుండా చూడటం వంటి సూచనలు చేసింది. అప్పట్లో బ్రిటిష్ పాలకులు ఆ సూచనలు అంతగా పట్టించుకోలేదు. కానీ ఆ తర్వాత 1943లో ఏర్పడిన తీవ్రక్షామంతో దేశవ్యాప్తంగా ఎంతోమంది చనిపోగా ఒక్క బెంగాల్‌లో 30 లక్షలమందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ పాలకులు బెంబేలెత్తారు. అప్పుడు గతంలో ఆ కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకుతీసారు. ఆనాటి నుంచి అంతోఇంతో అమలుచేస్తున్నారు. అందులో భాగంగానే 1965లో భారతఆహారసంస్థ (ఎఫ్‌సిఐ)ను ఏర్పాటుచేసారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలుచేసే ధాన్యంలో కొంతశాతం విధిగా ఎఫ్‌సిఐకిప్రభుత్వం ప్రకటించిన ధరకు లెవీగా ఇవ్వాల్సిందిగా నిబంధనలు విధించింది. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలు అదుపులో ఉంచేందుకు ఇంకొకపక్క పేద,బడుగు బలహీన వర్గాలకు సబ్సిడీకింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలక పాత్రవహిస్తోంది. అలాగే ధరలు అదుపుచేసేందుకు నల్లబజారుకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందుకోసం నిత్యావసర వస్తువుల చట్టాన్ని తీసుకువచ్చి ఆ తర్వాత రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజార్ల విధానం ప్రవేశపెట్టారు. కానీఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. అన్నదాతలకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కెట్‌లో వినియోగదారులు కొనలేక నానా యాతన పడుతున్నారు. ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి మార్కెట్‌ను నియంత్రిస్తున్నారు. కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఏదిఏమైనా సామాన్యుల జీవితాలను ఈ ధరలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంతపెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలీ చేసుకునేవారు, రెక్కాడితే కానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమిత ఆదాయ వర్గాలకే సమస్య. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

బి.మధుపాలి

ఈ మధ్యకాలంలో కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై అందరి హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. ఎందుకంటే ఈ రోజుల్లో ఏ పేపర్ తిరిగేసినా ఏదో ఒక మూలన మహిళలపై అభం,శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి. స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంకను మహిళలకు భద్రత అనేది గగన కుసుమంగా పరిణమించడం అత్యంత దిగ్భ్రాంతికరం. కేంద్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసమని ఎన్ని కఠిన, దిశ చట్టాలు వంటివి తీసుకువచ్చినా మహిళలపై జరుగుతున్న అత్యాచారాల పరంపర నిరంతరం కొనసాగుతుండడం ముఖ్యంగా ఆడపిల్లలు గల తల్లిదండ్రులలో అత్యంత తీవ్రస్థాయిలో భయాందోళన రేకెత్తించే విషయం అనే మాట సత్యదూరం కాదు. పోలీసు, న్యాయ వ్యవస్థ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అరాచకాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్టవేసేందుకు తమ శక్తి వంచన లేకుండా అవిరళ కృషి చేస్తున్నప్పటికీ, మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్న మానవ మృగాలను చాలా తీవ్రస్థాయిలో కఠినంగా శిక్షిస్తున్నప్పటికీ అవి బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిపోతుండటం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైన కేవలం ఒక్క కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు, పోలీసు శాఖ, న్యాయవ్యవస్థ వారే కాకుండా ప్రతి ఒక్క మానవతావాదులు, మానవ హక్కుల సంఘాల వారు, మహిళల భద్రతను కోరుకునే ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కవచంలా నిలబడి తీరాలి. అంతేకాకుండా గ్రామ, గ్రామాల్లో, నగరాలలోని వీధి వీధిన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై చాలా తీవ్రస్థాయిలో ఉద్యమించేలా మహిళ అభ్యున్నతి కోరే సంఘాలు ఏర్పడితే మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు, అరాచకాలకు కొంతలో కొంతైనా అడ్డుకట్ట వేయవచ్చు. ఏదిఏమైనా రానున్న రోజుల్లోనైనా కేంద్ర, రాష్ట్రాల వ్యాప్తంగా మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణ చేకూరి, నెలకొన్న అభద్రతాభావం తెరమరుగై, వారి జీవితాలు సుఖ, శాంతి, సంతోషాలతో వర్ధిల్లాలి. యావత్తు మహిళాలోకం ఐకమత్యమే మహాబలం అనే మన పెద్దల నీతి సామెతకు లోబడి అత్యంత ధైర్యసాహసాలతో ఆనాటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సాహస నారిమణి, వీరనారి ఝాన్సీలక్ష్మీబాయిలా ముందుకు దూసుకువెళ్లాలి. ఈ సమాజంలో తమపై జరుగుతున్న దారుణఆకృత్యాలను పూర్తిస్థాయిలో నియంత్రించేలా రక్షణ చేకూరేలా చేయమని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. తమహక్కులను కాపాడుకోవాలి. వాటి అమలుకు అత్యంత చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. మహిళలు తమ ఉనికిని గొప్పగా చాటుకోవాలి.

# ప్రజావాక్కు



### పాలకులకు కనువిప్పు కలిగేదెప్పుడు?

ప్రజలు ఎంతోనమ్మకంతో తమకేదో ఒరగబెడతారనే ఆశతో ప్రజాప్రతినిధులను చట్టసభలకు ఎన్నుకుంటుంటారు. వాళ్లు మాత్రం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి ఆశలపై నీళ్లు చల్లుతుంటారు. ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కండినిండా నిద్ర, కడుపునిండా తినలేని పరిస్థితులను కల్పిస్తుంటారు. అధికారంలో ఉన్ననాళ్లు నానా కష్టాలు పెట్టి చివరికి వారి తిరస్కారానికి గురై అధికారాన్నికోల్పోతుంటారు. తమ స్వయంకృతాపరాధంతో పాలకులు ప్రజలు తమకిచ్చిన అవకాశాన్ని పోగొట్టుకుంటుంటారు. అధికారానికి దూరం చేసుకుంటుంటారు. తరతరాలుగా ఇలా జరుగుతూనే ఉంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నాన్‌స్టాప్ బస్సులు నడపాలి

ఉదయం పూట నాన్‌స్టాప్ బస్సులు నడుపుటకు ఆర్టీసీవారు చర్యలు తీసుకోవాలి. ఉదయం ఉద్యోగులు వివిధ కార్యాలయాలకు వెళ్లేవారు చాలా మంది ఉంటారు. నాన్ స్టాప్ బస్సులునడపటంవల్ల చాలామంది ఉద్యోగులకు సమయం ఆదా అవుతుంది. ఇక ఇతర సామాన్య ప్రజలు కూడా ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు వినియోగించుకోగలుగుతారు. కొంత చార్జీ ఎక్కువైనప్పటికీ ఈ నాన్‌స్టాప్ బస్సుల సేవలు చాలా మంది వినియోగించుకోగలుగుతారు. దీనివల్ల ఆర్టీసీకి కూడా ఆదాయం పెరుగుతుంది. సాయంత్రం సమయంలో కూడా నాన్‌స్టాప్ బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### విస్తరిస్తున్న వ్యాధులు

ఇటీవల మండల కేంద్రాలకు దగ్గర ఉన్నగ్రామాల్లో డయేరియాసోకి మరణాలు సంభవించాయి. కేవలం దీనివల్లే అయితే పేషెంట్ బంధువుల అవగాహనలోపం లేక నిర్లక్ష్యం ఉండొచ్చు. సీజనల్ వ్యాధులకు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ప్రథమ చికిత్స, ఫీల్డ్ స్టాఫ్ జోక్యం ప్రధానం. పరిస్థితిని బట్టి దగ్గరి వైద్య చికిత్సకు తరలించాలి. చాలావరకు శృతిమించిన తర్వాత వెళ్లి వ్యాధుల స్థాయి దాటి ప్రాణాలుపోతున్నాయి. గ్రామంలో పారిశుధ్యలోపం, కొన్ని మందులు సరిగా దొరక్క, కొనలేని ఆర్థిక దుస్థితి కూడా ఉండొచ్చు. వీటిని నివారించేందుకు గ్రామాల్లో హెల్త్ వాలంటీర్లకు శిక్షణ ఇస్తే చాలా ఉపయోగం.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

### ప్రభుత్వం అప్రమత్తం అవ్వాలి!

రాష్ట్రానికి తుఫాను ముప్పు ప్రమాదం పొంచి ఉన్నదని వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా వర్షపు నీరుసవ్యంగా పారేలా డ్రెయిన్లలో పూడికలు తొలగించాలి. కుంటల కట్లను పటిష్ఠం చేయాలి. ఎక్కడైనా గతంలో పడిన గండ్లను పూడ్చుకుంటే యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చాలి. చెక్ డ్యాంలలో పూడికలు తొలగించి నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా తక్షణం పనులు ప్రారంభించాలి. ఇందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించాలి. వరద నీరు పంట పొలాలను ముంచెత్తకుండా సకల జాగ్రత్తలు తీసుకుంటే పంట నష్టం గణనీయంగా తగ్గించవచ్చు. చాలా ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమైనందున వ్యవసాయశాఖ రైతులకు తగు సూచనలు ఇవ్వాలి. ఇటీవలి బుడమేరు అనుభవాలతో ప్రభుత్వం తగుజాగ్రత్తలు ముందుగానే తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలి

భారత త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తలో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తంఅయింది. అయినా వెనక్కితగ్గని కేంద్రం ఎయిర్ ఫోర్స్, నేవీ, ఆర్మీవిభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. ఈ పథకంలో పాత విధానంలో ఉన్నదీర్ఘకాలిక పదవీకాలం, పెన్షన్‌వంటి ఇతర ప్రయోజనాలుండవు. సాయుధదళాలలో చేరాలని ఆకాంక్షిస్తున్న వ్యక్తులు కొత్తపథకం నిబంధనలతో నిరాశ చెందారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### చట్టాల్లో మార్పులు రావాలి

ఏచట్టం అయినా వ్యవస్థ ఉన్నతీకరణకు, వ్యవస్థను విశాల పరచడం కోసం ఉపయోగపడాలి. కానీ చట్టం మనిషి పట్ల కక్ష సాధింపు చర్యలకు లేదా ఆ మనిషి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను గుప్పిట పట్టుకోవడానికి ఉపయోగపడకూడదు. అటువంటి ఒక క్రూరమైనచట్టం ఉపా ఈచట్టం ఖరీదు ఒక మనిషి నిండు జీవితం అర్థాంతరం కావడమే. ఇక్కడ విషాదం అయితే ఈ చట్టంలో కేవలం అనుమానాల ఆధారంగా నెలల తరబడి జైళ్లలో పెట్టొచ్చు అనే నిబంధన న్యాయవ్యవస్థ తిరోగమనంలో ఉంది.

-భారత అవినాష్, జనగామ

# పవన్ కళ్యాణ్‌లో మార్పును ఎలా చూడాలి!



అన్నవరపు బ్రహ్మయ్య

పవన్ కళ్యాణ్ యుటర్న్ తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. జనసేన ప్రారంభించిన కొత్తలో చేగువేరాతనకు ఆదర్శమనే ధోరణిలో వ్యవహరించారు. జనసేనకుల టి షర్ట్‌లపైన, మోటారు వాహనాలపైన జనసేన పార్టీ ఎంబ్లమ్ కింద లేదా పైన చేగువేరా బొమ్మ ముద్రించడం అందరికీ తెలుసు. విలేకరుల సమావేశంలో కూడా తనకు చేగువేరా ఆదర్శమని ప్రకటించారు. కానీ బిజెపితో స్నేహం చేయడం ప్రారంభించిన నాటి నుండి ఆయన వ్యవహార ధోరణిలో పూర్తి మార్పు కనిపిస్తోంది. తిరుమల తిరుపతి లడ్డు వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ఆ మార్పు తారాస్థాయికి చేరుకుంది. తిరుపతిలో జరిగిన సభలో తాను 21 సంవత్సరాల వయస్సు నుంచే సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నట్లు ప్రకటించారు. సనాతన ధర్మాన్ని ఆచరించే వ్యక్తికి కమ్యూనిస్టు దేశమైనా క్యూబాలో ఫెడర్ కాస్ట్రోతో కలసి సంపూర్ణ విప్లవానికి కృషి చేసిన చేగువేరా ఏ విధంగా ఆదర్శమో అర్థం కావడంలేదు. లడ్డు వ్యవహారం తర్వాత జనసేన ప్రవర్తన చూస్తుంటే లడ్డు తయారీలో చౌకరకం నెయ్యి కలపడం వల్ల ఆందోళన కంటే మించి లక్ష్యం ఏదో ఉన్నట్టు కనిపిస్తోంది. సహజంగా ప్రాయశ్చిత్తం అనేది తప్పు చేసిన వారు తమ తప్పును సరిదిద్దుకోవడానికి చేస్తుంటారు. ఏదైన ప్రాయశ్చిత్తం చేసుకోవాలంటే ఆనాటి పాలకులు లేదా నాటి టిటిడి అధికారులు చేసుకోవాలి. తిరుమల లడ్డులో కల్తీనెయ్యి వాడకానికి పవన్ కళ్యాణ్ ఏమాత్రం కారణం కాదు, ఆయనకు అసలు సంబంధమేలేదు. కానీ ఆయన ఎందుకుప్రాయశ్చిత్తం చేసుకొన్నారో అర్థంకావడం లేదు. ఒకవేళ కల్తీనెయ్యితో చేసిన లడ్డు ప్రసాదంగా స్వీకరించినందుకు ప్రాయశ్చిత్తం చేసుకొన్నారనుకొంటే ఆయన కంటే ముందు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, అయోధ్యలో రామాలయం ప్రారంభం సందర్భంగా తిరుపతి లడ్డుప్రసాదం స్వీకరించిన లక్ష మంది భక్తులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ప్రాయశ్చిత్తం అనంతర తిరుపతిలో జరిగిన సభలో సనాతన ధర్మం అంశం ఒక్కసారిగా ముందుకువచ్చింది. సభలో ఆయన ఉన్నట్టుండి తమిళంలో ప్రసంగించడం, తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌ని పరోక్షంగా విమర్శించడం చూస్తుంటే పవన్ కళ్యాణ్ పూర్తిగా బిజెపి కనుసన్నలలో ఉన్నట్టు కనిపిస్తోంది. తమిళనాట పవన్ కళ్యాణ్‌పై పోలీసు కేసు నమోదు కావడం వంటి అంశాలతో సనాతన ధర్మం పేరిట ఆయన వార్తలలో వ్యక్తిగామారారు. ప్రస్తుతం జరిగిన, జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే దక్షిణాదిన ప్రధానంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో పట్టుకోసం బిజెపి మరోసారి ప్రయత్నం ప్రారంభించినట్టు అనిపిస్తోంది. గతంలో జయలలిత మరణం తర్వాత తమిళనాట పాగా వేయాలని ప్రయత్నించిన బిజెపి అభాసుపాలైంది. ఏ విధంగానైన దక్షిణాదికి చెందిన తమిళనాడులో పట్టుసాధించాలనే లక్ష్యంతోఉంది. అయితే బిజెపికి మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన 21స్థానాలకు గాను 21స్థానాలలో విజయంసాధించారు. ప్రజలలో సినిమా నటునిగా మంచి గుర్తింపు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి,కమ్మ, సామాజికవర్గాల తర్వాత ముఖ్యమంత్రి కావాలని ఎంతో



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కాలంగా ఎదురుచూస్తున్న కాపు సామాజికవర్గానికి చెందినవాడు కావడం వంటి అనేక అంశాల నేపథ్యంలో బిజెపి పవన్ కళ్యాణ్‌ను ఎంపిక చేసుకుందనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే సామాన్యప్రజలు పవన్‌కళ్యాణ్‌వైపు చూడటం ప్రారంభించారు. ఈ సనాతన ధర్మానికి జనసేనపార్టీకి సంబంధం ఏమిటో సామాన్యులకు అర్థంకావడం లేదు. సనాతనధర్మం అనే పదంలో చాలా అంశాలు ఇమిడిఉన్నాయి. పైకి కనిపిస్తున్న తేలికైన అంశంకాదు. సనాతన ధర్మంలో మానవాళికి అనుకూలమైన సానుకూల అంశాలతోపాటు ఇబ్బందికలిగించే అంశాలు ఎక్కువ. ప్రాయశ్చిత్వంలో భాగంగా విజయవాడలో అమ్మవారి మెట్టుకడుగుతున్నఫొటో పత్రికలలో పవన్ ఫొటో ప్రచురితమైన సందర్భంలో 'ఎంత ప్రాయశ్చితపడిన నీవు మెట్లవరకే పరిమితం' మెట్టుదాటి గర్భగుడిలో ప్రవేశం చలేదు అని సోషల్‌మీడియా ఒక వ్యాఖ్య వచ్చింది. సనాతన ధర్మాన్ని అనుసరిస్తే ప్రధానంగా చాతుర్వర్ణ వ్యవస్థనుఆమోదించాలి. అంటే పవన్ కళ్యాణ్ బ్రాహ్మణులు శిరస్సునుంచి క్షత్రియులు భుజాల నుంచి, వైశ్యులు ఉదర భాగం నుంచి, శూద్రులు పాదాలనుంచి ఉద్భవించా రన్న సిద్ధాంతిని అంగీకరిస్తున్నారని అర్థం అవుతోంది. సనాతన ధర్మం శూద్రవర్గాలకే కాకుండా మహిళలందరికీ విద్యను నిరాకరించింది. ఇటువంటి అశాస్త్రీయ అంశాలను సనాతనంపేరిట జనసేనఆమోదిస్తుందా? వర్ణం వేరు, కులంవేరు అనేపదాలు చెప్పడానికే కానీ ఆచరణలోలేవు. సనాతనధర్మంలో విడాకులకు తావు లేదు. ముక్కోటి దేవతాలలో పెళ్లిళ్లు, పిల్లలుఉన్న కథనాలు ఉన్నాయి. కానీ విడాకులకు చెందిన కథనాలు లేవు. ఇంకా చెప్పాలంటే ప్రస్తుతం మతంకంటే కులం డామినేట్‌చేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ చక్కటి పేరు సంపాదించారు. తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలతోపాటుగా అనేక అంశాలపై కలెక్టర్ల సమావేశం నిర్వహించడం, పర్యావరణానికి సంబంధించి ముందుచూపు అనేక సూచనలు చేయడంద్వారా రాష్ట్ర పరిపాలనలో ఉపముఖ్యమంత్రిగా పట్టుసాధిస్తున్న తరుణంలో పవన్ కళ్యాణ్ ప్రజల దారి నుంచి సనాతన ధర్మం పేరిట దారిమళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కొండా వెంకటరంగారెడ్డి తొలి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. 1972 లో కాసుబ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు జె.వి నర్సింగరావు, 1982లో భవనం వెంకట్రామిరెడ్డి కేబినెట్‌లో సి.జగన్నాథరావు, 1992లో కోట్లవిజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడుకోనేరు రంగారావు, 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయినసందర్భంలో దామోదర రాజ నరసింహలు ఉప ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఇప్పటివరకు ఏ ఉపముఖ్యమంత్రికి లభించని గౌరవ మర్యాదలు నేడు పవన్‌కళ్యాణ్‌కు లభిస్తున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఇంచుమించు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సమానంగా మర్యాదలు పొందుతున్నారు. తన సోదరుడు చిరంజీవిప్రారంభించిన ప్రజారాజ్యంపార్టీకి, ఆ తర్వాత తాను ప్రారంభించిన జనసేన పార్టీకి వారి ప్రమేయం లేకుండా ఒక సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే ముద్రపడింది. అయితే కారణాలు ఏమైనా గత అసెంబ్లీఎన్నికల్లో ఆ కులముద్ర నుంచి కొంత మేరకు బయటపడినట్లుగా ఆయనలభించిన ఓట్లశాతంచెబుతోంది. ఈస్థితిలో ప్రజలలో మరింత చొచ్చుకుపోయి ప్రజలకు చేరువకావడానికి బదులుగా సనాతనపేరిట తనవిస్తృత పరిధిని తనకు తానే కుదించుకున్నట్టు కనిపిస్తోంది.

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బందీలందరినీ విడుదల చేస్తే యుద్ధం రేపే ముగిస్తాం

**ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు**



**టెల్ అవీవ్, అక్టోబరు 18:** హమాస్ కొత్తచీఫ్ యాహ్యాసిన్వర్ హతం అయిన సమాచారం తెలిసిన వెంటనే ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బందీలుగా ఉన్నతమ పౌరులను విడిచిపెడితే యుద్ధం రేపటితోనే ముగుస్తుందని వ్యాఖ్యలుచేసారు. గాజాలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన బెంజమిన్ హమాస్ తమ పౌరులను బందీలుగా ఉంచిన ఇజ్రాయెల్ వాసులను విడిచిపెడితే రేపటినుంచే యుద్ధం ముగుస్తుందని వెల్లడించారు. యాహ్యా సిన్వర చనిపోయారు. రఫాలో మా సాహస సైనికులు ఆతడిని మట్టుబెట్టారు. అయితే గాజా యుద్ధానికి ఇదేమీ ముగింపు కాదు. ముగింపునకు ఒక శుభసూచకం మాత్రమేనని నెతన్యాహు అన్నారు. గాజా ప్రజలకు తాను ఒక్కటే చెపుతున్నానని, హమాస్ తన ఆయుధాలు వీడి, తమ బందీలో ఉన్న మా దేశపౌరులను విడిచిపెడితే యుద్ధం పరిసమాప్తం అవుతుందని అన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన తమ శక్తులతో ఉన్న సైనికులు సిన్వర్‌తోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారని అన్నారు. గాజాలో ప్రస్తుతం తమదేశానికి చెందిన 101 మందిని బందీలుగా పట్టుకుందని, వీరిలో 23మంది వివిధ దేశాలకు చెందినవారు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. గాజాలో ఉన్న మాప్రాంత బందీలు 23 దేశాలకు చెందినవారని, ఇజ్రాయెల్ పౌరసత్వం ఉన్నవారని, అయితే ఇతర దేశాలకు చెందినవారన్నారు. వారందరికీ విముక్తికల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని చెపుతూ ఇజ్రాయెల్ ఇపుడు వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తుందని తెలిపారు. ఇజ్రాయెల్‌ను బందీలుగా ఉంచుకున్నవారు మాటవినకపోతే బందీలకు న్యాయంజరుగుతుందని, ఇటు ఉగ్రవాదులకు కూడా సరైన జవాబు లభిస్తుందన్నారు. మా దేశస్తులకు ఎవరు హాని కలిగించినా ఇజ్రాయెల్ వారిని వెంటాడి వేటాడుతుందని హెచ్చరించారు. ఈదేశ ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అంశం ఏమిటంటే ఇపుడు మీ కళ్లముందే ఇరాన్ పెంచిపోషించిన ఉగ్రవాదం నేలకొరుగుతున్నదని ఆయన స్పష్టం చేసారు. నస్రల్లా వెళ్లిపోయాడని, ఆతడి డిప్యూటీ మొహసేన్ కూడా వెళ్లాడని, హనియే కూడా అదే పరిస్థితిని, డెయిఫ్‌కు అదే గతి పట్టిందని, ఇపుడు సిన్వర్ కూడా వెళ్లిపోయాడని గుర్తుచేసారు. ఇరాన్ ప్రాంతంలో తమ సొంత ప్రజలపైనే ఆధిపత్యం ఉగ్రవాదం బనాయిస్తోందని, ఇరాక్, సిరియా, లెబనాన్, యెమెన్ దేశాల్లో కూడాఉగ్రవాదం చివరికి పతనమవుతుందని తెలిపారు. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన హమాస్ గాజా స్ట్రిప్‌వైపునుంచి దూసుకువచ్చి సుమారు 2500 మంది ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను ఊచకోత కోసారు.

1200 మందిని హతమార్చి 250 మంది 30 దేశాలకు చెందినవారిని బం దీలుగా పట్టుకున్నారు. అయితే తదనంతరం చేపట్టిన ఇజ్రాయెల్ మారణకాండలో దాదాపు 40వేలమందికి పైగా పాలస్తీనా, గాజాస్ట్రిప్ పౌరు లు మరణించారు. లక్షలాది మందిపౌరులు ఇతర దేశాలకు పరారయ్యారు. ఐక్యరాజ్యసమితి ఇతర పెద్దదేశాలు కాల్పులు విరమణ పాటించాలని చేసిన విజ్ఞప్తులను కూడాఇజ్రాయెల్ ఖాతరు చేయలేదు.



## యాహ్యా సిన్వర్ సోదరుడి కోసం ఇజ్రాయెల్ వేట

**జెరూసలేం, అక్టోబరు 18:** పశ్చిమాసియా నిప్పుల కొలిమిలా మారింది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఐడిఎఫ్ మట్టుపెట్టడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ తరుణంలో ఇప్పుడు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) దృష్టి అతడి సోదరుడిపై పడింది. సిన్వర్ సోదరుడు మహమ్మద్, ఇతర హమాస్ సైనిక కమాండర్ల జాడ కోసం గాలిస్తున్నామని ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాము జరుపుతోన్న పోరాటం తీవ్రతరం అవుతుందని హెజ్‌బొల్లా గ్రూప్ ప్రకటించింది. ఇరాన్ కూడ ఇదే విధంగా స్పందించింది. తమ ప్రతిఘటన బలోపేతం అవుతుందని ఐక్యరాజ్య సమితికి ఇరాన్ మిషన్ తెలిపింది. ఆక్రమణ, శత్రుత్వ ధోరణి ఉన్నంతకాలం ప్రతిఘటన కొనసాగుతుందని, అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొంది. ఇదిలా ఉంటే.. హమాస్ అధినేత మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగుస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా తమ పౌరులను వదలిన హమాస్ తీవ్రవాదులకు వారు బయటకు వచ్చి జీవించేలా అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమారుస్తామని హెచ్చరించారు. 'బందీల కుటుంబాలకు నేను చెప్పేది ఒక్కటే. యుద్ధంలో ఇది ముఖ్యమైన ఘట్టం. మీవారు మీ ఇంటికి చేరుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది' అని వెల్లడించారు.



## కూటమిలో మళ్లీ అగ్గి రాజేసిన సంజయ్‌రౌత్

**ముంబయి, అక్టోబరు 18:** మహారాష్ట్రకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత రాజకీయ పార్టీల్లో సందడి పెరిగింది. అటు అధికారంలోని మహాయుతి, ప్రతిపక్షంలోని మహావికాస్ అగాది (ఎంవిఎ) కూటముల్లో నాయకులు ఎవరికి వారు సీట్లకోసం తమతమ పైరవీలు ప్రారంభించారు. ఈసందర్భంగా శివసేన థాకరే ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. కూటమిలో ముఖ్య నాయకులు అయిన శరద్‌పవార్‌తో భేటీ అనంతరం మాట్లాడుతూ తామేమీ సీట్ల పంపకాలపై చర్చలు జరపలేదని, కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్‌తో సీట్లపంపకాలకు సంబంధించి ఎలాంటి చర్చలు కూడా జరపలేదని స్పష్టంచేసారు. అయితే మూడు పార్టీల అధినేతల భేటీలో మొత్తం 288 అసెంబ్లీ సీట్లకు సంబంధించి 260 స్థానాల్లో ఏకాభిప్రాయం కుదిరిందని థాకరే చెప్పారు. అయితే థాకరే వర్గం శివసేన నాయకుడు ఎంపిసంజయ్‌రౌత్ మాట్లాడుతూ మిత్రపక్షాలు కేవం 200 సీట్లవరకే అంగీకరించాయని చెపుతూ కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్‌పై చురకలు వేసారు. మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని ఛలోక్తులు విసిరారు. సంజయ్‌రౌత్ వ్యాఖ్యలతో ఇపుడు కూటమిలో మళ్లీ అగ్గిరాజేసినట్లయింది. ఇప్పటికే శివసేన పార్టీ పత్రిక సామ్నాలో తనదైనశైలి సంపాదకీయాలు, వ్యాసాలతో రాజకీయ పక్షాలను చీల్చి చెండాడటం రౌత్‌కు అలవాటే. ఇపుడు సీట్ల సర్దుబాటుపరంగా జరిగిన కీలక సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అధినేతలు చెపుతుంటూ సంజయ్‌రౌత్ వ్యాఖ్యలు విభిన్నంగా ఉండటంతో ఎంవిఎ కూటమి నేతలమధ్య మళ్లీ అగ్గిరాజేసినట్లయింది.


## మహారాష్ట్ర ఎన్నికల వేళ చిక్కుల్లో సిఎం కుమారుడు



**ముంబయి, అక్టోబరు 18:** అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతోన్న తరుణంలో మహారాష్ట్రలో రాజకీయాలు వాడివేడిగా మారాయి. ఈ తరుణంలో సిఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేదాజ్ఞలున్నా ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయన్ను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు. శ్రీకాంత్ షిండే మహారాష్ట్ర థానె జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఈ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలు చేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉండటంతో ఇది కాస్త విమర్శలకు దారితీసింది. సామాన్యులు గంటలకొద్దీ క్యూలో నిలబడి వేచి చూస్తుంటే నిషేధం ఉన్నా వివిపిలను మాత్రం అనుమతిస్తున్నారు. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధం అని కాంగ్రెస్ స్పందించింది. ఉజ్జయిని జిల్లా కలెక్టర్, ఆలయ కమిటీ చైర్మన్ నీరజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ మేం ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. దీనిపై వెంటనే చర్యలకు ఆదేశించాను అని వెల్లడించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల వేళ ఈ విమర్శలేవీ పనిచేయవని, హర్యానాలో ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఎలాంటి ఫలితాన్ని ఇచ్చారో అంతా చూశామని శ్రీకాంత్ షిండే వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 288 స్థానాలున్న అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రంపై ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపి ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలు, బిజెపి, శివసేన, ఎన్సీపి, శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికలు అగ్ని పరీక్షే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ముడా కార్యాలయంలో ఇడి సోదాలు

### సిఎం బావమరిది ఇల్లు కూడా సోదా




**మైసూరు, అక్టోబరు 18:** మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముడా స్కాంలో అభియోగాలు ఎదుర్కొంటున్న కర్ణాటకసీఎం సిద్ధరామయ్యతోపాటు ఆ కేసులో సంబంధం ఉన్న మరి కొందరిపై ఈడీ నజర్ పెరిగింది. తాజాగా ముడా కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతిలు మరికొందరు కుటుంబసభ్యులు ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈడీ అధికారులు ముడా కమిషనర్ రఘునందన్‌ను కలిసి ప్రశ్నించినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక భూసేకరణ కార్యాలయంలో కూడా సోదాలు, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ కొన్ని డాక్యుమెంట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసులో ఈడీ అధికారులు సిబ్బందికి కేంద్ర పారామిలిటరీ దళాలు రక్షణగా వచ్చాయి. మైసూరులోని మరికొన్ని ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులుచేసినట్లు సమాచారం. సిద్ధరామయ్య సతీమణి బిఎన్ పార్వతి ముడా పరిధిలోని 14 ప్లాట్లను చేజిక్కించుకున్నారని, అందుకు బదులుగా 3.16 ఎకరాల భూమిని ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. కేవలం మౌలికవసరుల ప్రాజెక్టులకోసం ఈ బదలాయింపులు చేసినట్లు సమాచారం. అయితే అవినీతి నిరోధక శాఖ అంచనాలప్రకారం ఈ మార్పిడి ఖరీదు మొత్తం 45 కోట్లుగా ఉన్నట్లు అంచనా. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఈకేసుకు సంబంధించి సిద్ధరామయ్యనుప్రాసిక్యూట్‌చేసేందుకు అనుమతులు ఇచ్చారు. అయితే అందుకు బదులుగా సిద్ధరామయ్య తన ప్రాసిక్యూషన్‌ను హైకోర్టులో సవాల్‌చేసారు. అయితే ఈ సవాల్‌కు ఆయన ఊరటరాలేదు. దిగువ కోర్టులో ఆయ నపై అభియోగాలను ఈడీ నమోదు చేసింది. సిద్ధరామయ్య సతీమణి 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేసినా ముడా అధికారులు మాత్రం ఇపుడు సర్దుబాట్లు చేయలేమని లేదా ఈ లావాదేవీని రద్దుచేయడం వీలుకాదని, ఆమెపై విచారణ జరుగుతున్నందున ఇక వీలుపడదని తేల్చిచెప్పారు. ఆమెతోపాటు భర్త సీఎం సిద్ధరామయ్య, ఆమె సోదరుడిపైనా ఈడీ అధికారులు కేసులు నమోదు చేసారు. బిజెపినుంచి సిద్దూ రాజీమానా చేయాల్సిం దేనన్న డిమాండ్లు పెరుగుతున్నప్పటికీ సీఎం వెనకడుగు వేయలేదు. తాను పోరాడటానికే సిద్ధమని, వెనకడుగు వేసేప్రశ్నేలేదని తేల్చి చెప్పారు. ఇపుడు తాజాగా సిద్ధరామయ్య బావమరిది ఇళ్లు, కార్యాలయాలను కూడా తనిఖీలు చేయడంతో ఈ కేసుకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

## ప్రాణాలతో ఉండాలంటే రూ. 5 కోట్లు ఇవ్వు

### బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బెదరింపులు



**ముంబయి, అక్టోబరు 18:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ నంబర్‌కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్దికీ కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలంరేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఇదిలా ఉండగా సల్మాన్‌ఖాన్ స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్దిఖీ గత వారం దారుణహత్యకు గురైన సంగతి తెలిసిందే. ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా ముగ్గురు దుండగులు సిద్దిఖీపై మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ హత్య తామే చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.

## ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మెరుగైన భారత్ వృద్ధి రేటు

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా



**న్యూయార్క్, అక్టోబరు 18:** ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ పాత్ర గురించి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కీలకమైన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారతదేశ వృద్ధి రేటు పెరగటంలో దేశీయ మార్కెట్లు కీలకమైన పాత్ర పోషించాయని, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ వార్షిక సమావేశానికి సంబంధించిన కార్యక్రమంలో అజయ్ బంగా ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశ ప్రజల జీవన నాణ్యత, స్వచ్ఛమైన గాలి, నీటి లభ్యత గురించి భారత్ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఆ అంశాల గురించి భారత్ మరెన్నో ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థికవృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఉందని, దేశాల సుస్థిర అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు తోడ్పాటునందిస్తుందన్నారు.

## వీడ్కోలు సభలో అవినీతి విమర్శలు

### మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జిల్లా అదనపు మేజిస్ట్రేట్



**తిరువనంతపురం, అక్టోబరు 18:** అదనపు జిల్లా కలెక్టర్‌ను ఆత్మహత్యకు పురిగొలిపే విధంగా వ్యాఖ్యలుచేసినందుకుగాను సీపిఎం నాయకురాలిపై కేరళలోకేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఆమెను పార్టీనుంచి కూడా తొలగించారు. వామపక్ష పార్టీ అధికారంలో ఉన్న కేరళలో కన్నూర్ అదనపు జిల్లామేజిస్ట్రేట్ నవీన్ బాబు మరికొన్ని నెలల్లో పదవీవిరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సొంతజిల్లా పతనంతిట్టకు ఆయన బదలీ అయ్యారు. అక్టోబరు 14వ తేదీ వీడ్కోలు కార్యక్రమం ఏర్పా టయింది. ఎలాంటి ఆహ్వానం లేకపోయినా కన్నూర్ జిల్లా పంచాయతీ అధ్యక్షురాలయిన పిపి దివ్య, ఎడిఎం నవీన్‌బాబు వీడ్కోలు కార్యక్రమానికి హాజరైంది. ఈ సందర్భంగా ఆయపై అవినీతి ఆరోపణలుచేసింది. చెంగలైలో పెట్రోలు బంకుకు అనుమతి ఇవ్వకుండా చాలా నెలలు ఆయన జాప్యం చేసినట్లు విమర్శించింది. ఈ ఆరోపణలపై నవీన్‌బాబు మనస్తాపం చెంది ఆయన క్వార్టర్‌లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. నవీన్‌బాబును ఆత్మహత్యకు పురిగొలిపారని దివ్యపై ఆరోపణలు వచ్చాయి. ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని కేరళలోని ప్రతిపక్షాలు కాంగ్రెస్, బిజెపిలు డిమాండ్‌చేసాయి. ఈ నెల 17న దివ్యపై పోలీసులు కేసు నమోదుచేసారు. ఈ క్రమంలోనే సిపిఎం చర్యలు చేపట్టింది. పార్టీ పదవి నుంచి దివ్యను తొలగించినట్లు గురువారం ప్రకటించింది.

కన్నూర్ ఝిల్లా పంచాయతీ అధ్యక్షురాలి బాధ్యతలను న్యాయవాది కెకె రత్నకుమారికి అప్పగించింది. ఎడిఎం నవీన్ మరణంపట్ల దివ్యకూడా సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబసభ్యులకు సాను భూతిని తెలిపింది కేవలం మంచి ఉద్దేశ్యంతోనే అవినీతిపై వ్యాఖ్యలు చేసినట్లు తెలిపింది. పోలీస్ దర్యాప్తునకు సహకరిస్తానని, న్యాయపరమైన మార్గాల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని తెలిపింది, పోలీస్ దర్యాప్తు నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సిన అవసరం వచ్చిందని అందుకే ఆ పదవికి రాజీనామా చేసినట్లు దివ్య వెల్లడించింది.

## ప్రముఖ బెంగాలీ నటుడు దేవరాజ్‌రాయ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రముఖ వృద్ధతరం నటుల్లో ఒకరయిన బెంగాలి నటుడు వార్తా చదువరి దేబ్‌రాజ్‌రాయ్ కన్నుమూసారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే అన్ని అవయవాలు చికిత్సకు అనుకూలించకపోవడంతో బహుళ అవయవాల వైఫల్యంతో చనిపోయినట్లు ఆసుపత్రి ప్రకటించింది. ఆయన వయసు 69 యేళ్లు.



రెండు నెలల క్రితమే దేవ్ రాజ్‌కు సెరిబ్రల్ అటాక్ వచ్చింది. అలాగే మూత్రపిం డాల సంబంధిత సమస్యలతో కూడా బాధ పడుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆయన భార్య అనూరాధారాయ్ కూడా ప్రముఖ బెంగాలీ నటి ఆమె కూడా వార్తా చదువరి (న్యూస్‌రీడర్)గానే కొనసాగారు. 1970ప్రాంతంలో ప్రముఖ చలనచిత్ర దర్శకనిర్మాత సత్యజిత్ రాయ్ తీసిన ప్రతిద్వంది నుంచి ఆయన ప్రము ఖనటుడిగా మారిపో యారు. అలాగే ఆ మరు సటి ఏడాదే మృణాల్‌సేన్ తీసిన కలకత్తా 71లో కూడా నటించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెంగాల్ చిత్రపరిశ్రమ ఒకఅపురూప నటుడిని కోల్పోయిందని సంతాపం ప్రకటించారు.

## బెంగళూరు పోస్టాఫీస్‌లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం



**బెంగళూరు, అక్టోబరు 18:** బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూరులోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ కస్టమ్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 606 డ్రగ్స్ పార్సిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా, బెలియం, యుకె, థాయ్‌లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి అక్రమంగా రవాణా చేస్తు న్నట్లుగా గుర్తించామన్నారు. స్వాధీనం చేసు కున్న డ్రగ్స్‌లో హైడ్రో గంజాయి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ క్రిస్టల్ తదితర మత్తు పదార్థాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిని బెంగళూరులో అధిక ధరలకు విక్రయించేందుకు నిందితులు ఇండియన్ పోస్టల్ సర్వీస్ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

## మూత్రంపోసి చపాతీలు చేస్తున్న వంటమనిషి

### యజమానుల ఫిర్యాదుతో అరెస్టు చేసిన పోలీసులు



**ఘజియాబాద్, అక్టోబరు 18:** ఇంట్లో వంట మనిషిగా చేరిన మహిళ తన ఇంటి యజమానులు తనను వేధిస్తున్నారన్న కక్షతో ప్రతినిత్యం తయారుచేసే చపాతిల పిండిలో తన మూత్రాన్ని కలిపి ముద్దచేసి ఆపై చపాతీలను చేసి ఇస్తున్నట్లు తేలింది. షాకింగ్ వివరాలు తెలుసుకున్న ఆ ఇంటిసభ్యులు మొత్తం ఇపుడు ఆసుపత్రి పాలయ్యారు. 32 ఏళ్ల రీనా స్థానిక రెసిడెన్షియల్ సొసైటీలోని ఒక వ్యాపారవేత్త ఇంట్లో ఎనిమిదేళ్లుగా వంటమనిషిగా చేస్తోంది. అయితే ఇన్నేళ్ళుగా ఆమెచేస్తున్న ఈ అసహ్యకరమైన పనిని ఆ కుటుంబం గుర్తించలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన నితిన్ గుప్తా బార్య రూపమ్ గుప్తాకు అనుమానం వచ్చింది. కుటుంబసభ్యులు అందరూ ఒకేలా కాలేయ సమస్యలతో బాధపడుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. వారి అనుమానం పనిమనిషిపై పడింది. దీంతో ఇంట్లో ఏంజరుగుతుందో తెలుసుకునేందుకు కిచెన్‌లో రహస్యంగా కెమేరాలనేర్పాటుచేసారు. ఆ తర్వాత ఫుటేజి పరిశీలించగా వారి కళ్లు బైర్లు కమ్మాయి. అందరూ ఆశ్చర్యపోయారు. రోటీలు తయారుచేసేందుకు పిండిలో మూత్రం కలపడం చూపి షాకయ్యారు. దీనితో ఈ విడియోను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. తొలుత ఈ ఆరోపణలను నిందితురాలు రీనా ఖండించింది. విడియో చూపించాక నేరాన్ని అంగీకరించింది. అరెస్టుచేసిన తర్వాత ఆమెను ప్రశ్నించగా షాకింగ్ విషయాలను వెల్లడించింది. చిన్నచిన్న విషయాలకు కూడా తనను తిడుతున్నారని, ప్రతీకారం తీర్చుకోడానికే తానీపని చేసినట్లు ఆమె పోలీసులకు వెల్లడించడంతో ఇంటి యజమానులు మొత్తం ఇపుడు ఆసుపత్రిపాలయ్యారు. పదేపదే కాలేయ సమస్యలతో సతమతం అవుతున్నా తగ్గడంలేదు. దీనితో వైద్యులు కూడా ఇంట్లో సిసికెమేరాలు పెట్టాలని సూచించారు. చపాతీల పిండిని తీసుకుని ఆ తర్వాత వంటపాత్రల్లో మూత్రంపోసి ఆ కలుషిత ద్రావకంతోనే చపాతీలు తయారు చేస్తున్నట్లు తేలింది.

## జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు

**రాంచి, అక్టోబరు 18:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాలు సీట్ల సర్దుబాటుపై ఏకాభిప్రాయం కుదిరింది. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో అస్సాం సీఎం, జార్ఖండ్ ఇన్‌ఛార్జి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ ఎజెఎస్‌యు పదిస్థానాల్లోను, జెడియు రెండుస్థానాలు, ఎల్జేపీ ఒకస్థానంలో పోటీచేస్తాయని మిగిలిన 68 స్థానాల్లో బిజెపి పోటీచేస్తుందని వెల్లడించారు. చివరినిమిషంలో కొన్ని మార్పులు కూడా చేయవచ్చని, ఒకటిరెండు స్థానాలు మినహా ఎలాంటి మార్పులు లేకపోవచ్చని తెలిపారు. నామినేషన్ల దాఖలు చివరితేదీనాటికి ఏదైనా మార్పులుంటే మళ్లీ ప్రకటిస్తామన్నారు. అంతకుముందు కేంద్ర మంత్రి జార్ఖండ్ ఇన్‌ఛార్జి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ బిజెపి, అజ్‌సు, జెడియు, రామ్‌విలాస్ ఎల్జేపీలు ఎన్డీయే బ్యానర్‌కిందనే పోటీచేస్తాయని, ప్రచారం కూడా సమిష్టిగానే నిర్వహిస్తాయన్నారు. జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు మాజీ సీఎం బాబూలాల్ మరాండి, ఎజెఎస్‌యు చీఫ్ సుదేశ్‌మ హాతోలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండుదశల్లో



జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 13, 20 తేదీల్లో ఈఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు మాత్రం నవంబరు 23వ తేదీ నిర్వహిస్తారు. శుక్రవారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈనెల 25వ తేదీవరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకూ నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. జనరల్ అభ్యర్థులకు పదివేలు, ఎస్సీఎస్టీ అభ్యర్థులకు ఐదువేల రూపాయలు వంతున ధరావత్తు నిర్ణయించారు. ప్రతి అభ్యర్థి గరిష్టంగా 40 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 2.60 కోట్లమంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 11.84 లక్షలమంది కొత్త ఓటర్లు కూడా నమోదయ్యారు. వికలాంగులు 1.13 లక్షల మంది కాగా థర్డ్ జండర్ వ్యక్తులు సీనియర్లు 85 ఏళ్లకుపైబడినవారుకూడా ఉన్నారు. 2.23 కోట్లనుంచి ఈసారి ఓటర్లు గణనీయంగా పెరిగి 2.60 కోట్లకు చేరారు.



మూసీ పునరావాస మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క తదితరులు

## మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ 3.44 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ

### ఉచిత విద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశం, డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీ: మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 18, ప్రభాతవార్త :** మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని, మంత్రి సీతక్క పేర్కొన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరీవాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి సీతక్క అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు వచ్చే బాధను గుర్తుచేస్తూ ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికినీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న కాలంలో మూసీ నీటిని తాగునీరులా, స్నానాలు చేసేందుకు వాడుకునేలా, రైతులు ఉపయోగించుకునేలా తీసుకు రావడానికి కృషి చేస్తున్నారన్నారు. బాధిత మహిళకు రూ 2లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, అందులో రూ 1.40లు సబ్సిడీగా ఉంటాయని మిగిలిన రూ 60వేల రూపాయలు మూడుసంవత్సరాలలో చెల్లించే విధంగా వారికి అవకాశం కల్పించామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు మహిళలకు కల్పిస్తున్నామన్నారు.

పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రవేశం, అలాగే రెండుపడక గదుల నిర్మాణం ఉచితంగా అందించామన్నారు. మూసీ రివర్ పరిరక్షణలో జీహెచ్‌ఎంసీ అర్బన్ డెవలంపమెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేసారని మంత్రి సీతక్క ప్రశంసించారు.

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ మలక్ పేట నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినపుడు పునారావాస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె డబుల్ బెడ్రూం కాలనీలో 130కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో సేర్ప్‌సీఈఓ దివ్యదేవరాజ్, మూసీ జేడీఎం గౌతమి, శ్రీనివాసరెడ్డి, మూసీ ఈ డీ ఎస్ సీ కార్పోరేషన్ ఎండి మల్లయ్యభట్టు, డీఈఓ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 627

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 18, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అందజేసే వారి సంఖ్య వారం వారం పెరుగుతుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వస్తున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో ఇక్కడ నిర్వహిస్తున్న ప్రజావాణీకి ప్రజలు పోటెత్తుతున్నారు. తాజాగా శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి దరఖాస్తులు సమర్పించారు. శుక్రవారం రోజు మొత్తం 627 దరఖాస్తులు అందాయి.

వీటిలో హౌసింగ్ కోసం 185దరఖాస్తులు, సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి 108దరఖాస్తులు, రెవెన్యూశాఖకు సంబంధించి 60దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, ప్రవాసీ ఎన్ ఆర్ ఐ విభాగానికి సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 213దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలు ప్రజావాణీకి వచ్చిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

## మూసీ పునరుజ్జీనం అడ్డుకోవాలని బిఆర్‌ఎస్ నేతల రాద్దాంతం : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ పునరుజ్జీవం అడ్డుకోవాలని బిఆర్‌ఎస్ నేతలు రాద్దాంతం చేస్తు నిర్వాసితులను రెచ్చగొడుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ మూసి బాధితుల వద్దకు పోదాం అంటూ సిఎం రేవంత్‌రెడ్డి కి మాజీ మంత్రి హరీష్‌రావుకు సవాల్ చేయడం పట్ల జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ వద్దకు వెళ్ళితే హరీష్‌రావును జనమే అడ్డుకున్న సంగతి మరువరాదని ఆయన గుర్తుచేశారు. మేం నిర్వాసితులకు అండగా ఎప్పుడు ఉంటామని కానీ కెసిఆర్ మల్లన్నసాగర్ నిర్వాసితుల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిందని ఆయన చెప్పారు. హుస్సేన్‌సాగర్ కొబ్బరినీళ్ళవలే చేస్తా అని ఏంచేశారని జీవన్‌రెడ్డి హరీష్‌రావును ప్రశ్నించారు. మూసి ప్రక్షాళనకు సలహాలు ఇవ్వండి అని కోరారు. మూసీతోపాటు హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు. తెలంగాణ వనరులను బిఆర్‌ఎస్ కొల్లగొట్టింది. గ్రూప్ వన్ వాయిదా వేయాలని మూసీ ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్‌కు పేరొస్తుందని బిఆర్‌ఎస్ బిజెపి అడ్డుపడుతున్నాయని ఆరోపించారు.

## మూసీపై మూర్ఖంగా ప్రవర్తిస్తున్న బిఆర్‌ఎస్ నేతలు

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నాయకులు మూసీ నది సుందరీకరణ పై మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటించారు. ప్రజలు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధి చెప్పిన కూడా వారికి గుణపాఠం రాలేదు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మూసీ నది పునర్జీవనం ఎంతో పవిత్రమైనది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మూసి నది పునర్జీవన కార్యక్రమంలో సజావుగా సాగడానికి సహకరించాలని సిఎం ప్రతిపక్ష నాయకులను కోరారు. సహకరించకపోగా విమర్శించడం వారి అవివేకం అని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ పదేళ్ళ పాలనలో మూసీ కలుషితమైందని దానిని ప్రక్షాళన కోసం వారి పాలన రోజుల్లోనే కృషిచేస్తే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదని ఆయన అన్నారు. మా ప్రభుత్వం రెండులక్షల రుణమాఫీ రైతులకు చేసింది. నాలుగులక్షలు ఇళ్ళు ఇస్తాం, ఉద్యోగాల నియాకాలు ఫ్రీ బస్సు ఇవన్నీ మేమే చేస్తాము అని ఆయన అన్నారు. మీరు అధికారంలో ఉండి ప్రజాసంక్షేమం మరిచారు మేం చేస్తుంటే సహకరించకుండా అడ్డుకుంటున్నారు. ప్రజలు వీటిని గమనిస్తున్నారని సరైన సమయంలో మీకు సమాధానం ఇస్తారని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ ఐటి ఎగుమతులకు మిడ్‌మార్కెట్ జిసిసిలు కీలకం

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ ఐటి ఎగుమతులు, ఆర్థిక వృద్ధిని నడపడానికి మిడ్ మార్కెట్ గ్లోబల్ కెపబిలిటి సెంటర్లు(జిసిసిలు) కీలకమైనవి ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన టి హబ్ హోస్ట్ చేసిన జిసిసి ఇన్నోవేషన్ సమ్మిట్ -2024లో మాట్లాడారు. తెలంగాణ ఐటి ఎగుమతులలో జిసిసిలు కీలకం అన్నారు. ఈ సమ్మిట్‌లో బిఎఫ్‌ఎస్ఐ, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్, ఆటోమొబైల్, ఏరోస్పేస్, టెక్నాలజీ వంటి పరిశ్రమల నుంచి 200 మందికి పైగా నాయకులతో సహా 400 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏఐ, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో హైదరాబాద్‌కు ఉన్న అసాధారణ ప్రతిభతో పాటు సహాయక విధానాలు, బలమైన మౌలిక సదుపాయాలతో, తామే ఈ కీలక ప్లేయర్స్‌ను ఆకర్షించడానికి ప్రాధాన్యతనిచ్చామన్నారు. మా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ టి హబ్‌లో కీలకమైందన్నారు. స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, కార్పోరేషన్‌లను ఏకం చేసి అసాధారణమైన విలువను అందించడంతో పాటు స్టార్టప్‌లను యూనికార్న్ స్థితికి చేరుకునేలా చేస్తుంది. అందరం కలిసి గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం.

ఈ పరివర్తన ప్రయాణంలో మాతో సహ కరించాల్సిందిగా పారిశ్రామివేత్తలు, జిసిసి నాయకులు, భాగస్వాములందరినీ ఆహ్వానిస్తున్నా మన్నారు. డైనమిక్, సహకారం వాతావరణాన్ని సృష్టించే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా టి హబ్, ఐఈఈఈ, టోరంటో బిజినెస్ డెవలప్‌మెంట్ సెంటర్ కెనడా, మెడ్ ట్రానిక్‌తో సహా కీలమైన ఎనిమిది వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలను ప్రకటించిం దన్నారు. ఈ భాగస్వామ్యాలు, జిసిసి సెక్టార్‌లో ఆవిష్కరణలు, శ్రేష్టతను వేగవంతం చేయడం, గ్లోబల్ కార్పోరేషన్‌లు, అత్యాధునిక సాంకేతికతను కేంద్రంగా తెలంగాణ స్థానాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. టి హబ్ సిఈఓ సుజిత్ జాగిర్దార్ మాట్లాడుతూ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌లకు తెలంగాణ కీలక కేంద్రంగా మారబోతుందన్నారు. గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్ పెరుగుతున్న ఆకర్షణను సమ్మిట్ ప్రదర్శించింది. జిసిసి వృద్ధిని పెంపొందించే, ఈ కేంద్రాల కోసం భారతదేశాన్ని అగ్ర గమ్యస్థానంగా ఉంచే ఈవెంట్‌ను హోస్ట్ చేసినందుకు తాము గర్విస్తున్నామన్నారు.

# మూసీ పునరుజ్జీవం పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

### నీ సవాల్‌కు నేను రెడీ : సిఎంనుద్దేశించి హరీశ్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణ సమయంలో అక్కడి ప్రజలను బలవంతంగా తరలించారని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మూసీ నుంచి మల్లన్న సాగర్, రంగనాయకసాగర్‌కు వెళ్దామని శుక్రవారం సవాల్ విసిరారు. స్వయంగా తానే కారు డ్రైవింగ్ చేస్తా, తన పక్కన కూర్చో, ఇద్దరం కలిసి వెళ్దామని చెప్పారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్ధమే ఆశ్చర్యపడేలా సిఎం రేవంత్ సచివాలయంలో గురువారం ప్రెస్‌మీట్ నిర్వహించారని, ఎలాంటి ఆలోచన లేకుండా సిఎం మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం 9 గంటలకు తాను సిద్ధంగా ఉంటానని హరీశ్‌రావు చెప్పారు. ముందు మూసీ బాధితుల దగ్గరకు వెళ్దామని, ఆ తర్వాత మల్లన్న సాగర్‌కు వెళ్దామన్నారు. ప్రజలు ఏమనుకుంటున్నారో చూద్దామన్నారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్నసాగర్ ప్రజలకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. సిఎం స్థాయిని దిగజార్చారని చెప్పారు. కెసిఆర్ హయాంలోనే మూసీలోకి నీళ్ల తెచ్చేందుకు డిపిఆర్ కూడా సిద్ధమైందని హరీశ్‌రావు అన్నారు. మూసీలోకి వ్యర్థాలను తరలించే పరిశ్రమలను ఫార్మా సిటీకి తరలించాలనుకున్నామని పేర్కొన్నారు. మూసీలోకి వస్తున్న వ్యర్థాలను ఆపాల్సిన అవసరం ఉందని చెప్పారు. మూసీ పునరురుజ్జీవం అంటే నదీ జలాల శుభ్రంతో ప్రక్రియ ప్రారంభించాలని చెప్పారు. మూసీ పునరుజ్జీవం అని చెబుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. పేదల ఇళ్లు కూలగొట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రివర్ ఫ్రంట్ ఏంటీ, దాని వెనుక ఉన్న స్టంట్ ఏంటని ప్రశ్నించారు. మూసీ సుందరీకరణలో భాగంగానే మేం 31 ఎస్టీపీలు నిర్మించాం, పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలవకుండా చర్యలు చేపట్టాలన్నారు. అసలు పని వదిలిపెట్టి ఇళ్లు కూలగొట్టడంపై దృష్టి పెట్టారని, శని, ఆదివారాలు చూసి పేదల ఇళ్లపై దాడి చేయడం దుర్మార్గమన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో, ఫార్మాసిటీకి మేం సేకరించిన భూమితో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని దుయ్యబట్టారు. మూసీపై సిఎం రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఇక తనకు ఎమ్మెల్యే పదవి లేనప్పుడు మంత్రి పదవి ఇచ్చారని రేవంత్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, ఆ టైమ్‌లో నువ్వు యేడున్నవ్, బిఆర్‌ఎస్ పార్టీలో నా శిష్యుని కింద ఉన్నవ్, నేను మంత్రి అయిన నాడు నా కారు ముందు నాతో పాటు డ్యాన్స్ చేసినోడివి నువ్వు, నేను మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు గన్‌పార్క్ వద్ద నా వెనుక నిలబడి నువ్వు చిన్నగ ఉంటవ్ కాబట్టి నిక్కి నిక్కి టీవీలో కనబడేందుకు చూసినోడివి నువ్వు, మా బిఆర్‌ఎస్ పొత్తుతోనే నువ్వు మొదటిసారి ఎమ్మెల్యే అయినవ్, నీకు కృతజ్ఞత ఉన్నదా... బిఆర్‌ఎస్ పార్టీ మీద? అసలు కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతికత నీకు ఎక్కడిది? సోనియా గాంధీ బలిదేవత.. వెయ్యి మందిని చంపింది అన్న నువ్వు ఇవాళ కాంగ్రెస్ గురించి మాట్లాడవడితివి అని రేవంత్‌పై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ వర్సిటీని సందర్శించిన కర్ణాటక మంత్రి




వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తున్న కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి

### విశ్వవిద్యాలయంలో చేపడుతున్న కార్యక్రమాల వివరణ

**హైదరాబాద్ (అత్తాపూర్) అక్టోబరు 18, ప్రభాతవార్త :** నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. పరిపాలన భవనం వద్ద ఆయనకు రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో చలువరాయస్వామి ముఖాముఖి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రికి వివరించారు. వివిధ విభాగాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలను, అందిన పురస్కారాలను గురించి వ్యవసాయ శాఖ మంత్రికి వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకోవడం పట్ల కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయస్వామి ఆసక్తిని వ్యక్తపరిచారు.

అనంతరం రాజేంద్ర నగర్‌లోని వ్యవసాయ పరిశోధన కేంద్రం లో ఏర్పాటు చేసిన డ్రోన్ అకాడమీని వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. డ్రోన్ అకాడమీ ద్వారా చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలు, అందిస్తున్న సేవలు గురించి ఆయన శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిపాలనా భవనంలోని అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను కూడా వ్యవసాయ శాఖ మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి ఓఎస్‌డి ప్రొఫెసర్ పాటిల్‌తోపాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారలు పాల్గొన్నారు.




## మూసీ వ్యతిరేకులను రోడ్లపై తిరుగనివ్వం

### దొరబాటలో మతిభ్రమించి మాట్లాడుతున్న 'ఈటల'

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ వ్యతిరేకించే నాయకుల లాగులు ఉడబీకుతాం రోడ్లమీద తిరుగనివ్వం అంటూ భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈటల రాజేందర్ మూసీ నీళ్ళతో స్నానం చేయాలని సవాల్ విసిరారు. వాసన రావడంలేదని మీరు స్నానం చేసి అంటే మూసి ప్రక్షాళన అవసరంలేదని అప్పుడు అందామని ఆయనకు హితవు చెప్పారు. ఈటెల రాజేందర్ బిజెపిలోకి పోయి కలుషితమైందని పాతబాస్‌లు కెసిఆర్, కెటిఆర్‌లను ఆయన అనుసరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తానని గతంలో కెసిఆర్ హౌలా మాటలు మాట్లాడినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హౌలా మాటాలు మాట్లాడటంలేదని లక్షకోట్లు అనే పదం పట్టుకొని సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిఎం రేవంత్‌రెడ్డి మూసీకి పునర్జీవనం తీసుకొనిరావాలని భావిస్తున్నాడని ఇప్పుడు పదేండ్ల బిఆర్‌ఎస్‌పాలనకు పదినెలల రేవంత్‌రెడ్డి పాలనకు మధ్య యుద్ధం జరుగుతోందని ఆయన అన్నారు. పేదలు మురికి కూపంలోనే బతకాలని బిఆర్‌ఎస్ బిజెపి నేతలు భావిస్తున్నారని విమర్శించారు.

# హైదరాబాద్ మెట్రో- మనయాత్రి మధ్య ఒప్పందం

### రోజుకు 5 లక్షల మంది ప్రయాణికులు మెట్రోలో ప్రయాణం

### ఎల్అండ్‌టి మెట్రో ఎండి కెవిబి రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రయాణికుల చివరి గమ్యస్థానం వరకు కనెక్టివిటీ కోసం హైదరాబాద్ మెట్రో మనయాత్రితో ఎంఒయు చేసుకుంది. ప్రయాణికులకు ఇళ్ల నుంచి మెట్రో వరకు, మెట్రో నుంచి ఇళ్లకు రవాణా సదుపాయాన్ని మనయాత్రి చేపట్టనుంది. ఈమేరకు శుక్రవారం గచ్చిబౌలిలోని టిహబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మనయాత్రి, హైదరాబాద్ మెట్రో అధికారులు భాగస్వామ్య ఒప్పందాల మీద సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్అండ్‌టి మెట్రో రైల్ ఎండి, సిఈఓ కెవిబి రెడ్డి మాట్లాడుతూ మరో నెలలో హైదరాబాద్ మెట్రో రైల్ 7వ వార్షికోత్సవం జరుపుకోబోతుందని అన్నారు.

ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోను రోజుకు 5లక్షల మంది ప్రయాణికులు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. 2027 నాటికి ఈ సంఖ్య 7లక్షలకు దాటుతుందని అంచనా వేస్తున్నామని అన్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఇప్పటికే పలు సంస్థలతో హైదరాబాద్ మెట్రో రైల్ ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా మనయాత్రి సంస్థతో హైదరాబాద్ మె ట్రో ఎంఒయు చేసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే గత మూడు నెలలుగా ఈ విషయమై సమీక్షలు, ట్రయల్ రన్ నిర్వహించామని అన్నారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పేరుతో ప్రయాణికులకు చివరి గమ్యస్థానం వరకు చేర్చే ప్రయత్నంలో భాగంగా ఈ భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మెట్రో ప్రయాణికులకు ఇళ్ల నుంచి మెట్రో వరకు, మెట్రో నుంచి ఇళ్లకు వెళ్లడం ఇబ్బందిగా మారిందన్నారు. మనయాత్రి ఆన్‌లైన్ సర్వీసుల బుకింగ్‌తో ప్రయాణికులు సులభంగా ఇళ్ల నుంచి మెట్రోకు చేరుకోవచ్చని తెలిపారు. మనయాత్రి సంస్థ ఎటువంటి లాభాపేక్ష లేకుండా, సర్వీసు చార్జి వసూలు చేయకుండా ఈ కార్యక్రమంలో మొత్తం చార్జీని డ్రైవర్లకే చెల్లించే విధంగా ఏర్పాట్లు చేసిందన్నారు. బెంగళూరు, కొచ్చిలలో అక్కడి మెట్రోలతో మనయాత్రి అనుసంధానమై విజయవంతంగా పనిచేస్తుందని తెలిపారు. నామమాత్రపు చార్జీతో ప్రయాణికులు ఇళ్ల నుంచి మెట్రోకు, మెట్రో స్టేషన్ నుంచి ఇళ్లకు వెళ్లే అవకాశం మనయాత్రితో ఉందన్నారు. ప్రయాణికులు పెరుగుతున్న కారణంగా హైదరాబాద్ మెట్రోలో ఉన్న 3బోగీలను 5బోగీలుగా పెంచాలనే ప్రతిపాదన ఉందన్నారు.

హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు అందిస్తున్న పలు ఆఫర్లు అక్టోబరు 1వ తేదీన ముగియగా, వాటిని మార్చి వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనయాత్రి సిఈఓ మంగళం సెల్వన్, ఎల్అండ్‌టి హైదరాబాద్ మెట్రో చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మురళీ వరదరాజన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుదీర్, వైస్ ప్రసిడెంట్ రవిశంకర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రిషీ వర్ధన్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ అనురీ శర్మ, హెచ్‌ఆర్ హెడ్ అనుప్తో మండల్‌లతో పాటు మనయాత్రి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఒప్పందం చేసుకుంటున్న హైదరాబాద్ మెట్రో, మనయాత్రి అధికారులు

## ఒయు విశ్రాంత ప్రొ. సత్యనారాయణ అకాలమరణం



ప్రొ.సత్యనారాయణ (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఒయు ఫిజికల్ ఎద్యు కేషన్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ప్రొ.వడ్డేపల్లి సత్యనారాయణ(60) గుండెపోటుతో మరణించారు. గత జూలై పదవీవిరమణ చేసిన ఆయన సబ్జెక్టు నిపుణుడిగా గజ్వేల్ సమీపంలో ఒక ప్రైవేటు యూనివర్సిటీలో ఫిజికల్ ఎద్యుకేషన్ ప్రొఫెసర్ నియామకాల ఇంటర్వ్యూలో శుక్రవారం పాల్గొన్నారు. మధ్నాహ్నం 12 గంటల సమయంలో ఆయనకు ఆకస్మాత్తుగా గుండె పోటు వచ్చింది. దీంతో ఆయన అక్కడే కుప్పకూలిపోయాడు. సమీపంలోని ఓ ఆసు పత్రికి తీసుకెళ్లగా ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒయులో ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1997లో చేరారు. ఆయన గతంలో ఒయులో ఫిజికల్ ఎద్యుకేషన్ విభాగం హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్ తదితర బాధ్యతలను నిర్వర్థించారు. ఆయన మృతి పట్ల ఒయు రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, పాలమూరు యూనివర్సిటీ మాజీ ప్రొ. లక్ష్మీకాంత్ రాథోడ్ ఒయు ఫిజికల్ ఎద్యూకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్

### 21 నుంచి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 21 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్‌ను నేటి(శుక్రవారం.. అక్టోబర్19) నుంచి ప్రారంభం కానుంది. బీఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎప్‌సెట్(బైపీసీ)-2024 కౌన్సెలింగ్ ద్వారా చేపట్టనున్నారు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 ఉన్న సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు.

శనివారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి.. ఈ నెల 22 వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 21 నుంచి 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి. ఈ నెల 22 నుంచి 25 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 28న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు.

ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉండగా.. రెండు కాలేజీల్లో 51 బయో మెటికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో దారుణం

### కనుమరుగైన మానవత్వం.. మరుగుదొడ్డిలో శిశువు మృతదేహం



హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** శాస్త్ర, సాంకేతిక నైపుణ్యం పెరుగుతున్న నేటి తరుణంలో మానవత్వం మచ్చుకైన కానరావడం లేదు.. సృష్టికి మూలం అమ్మ.. ఆ అమ్మతనానికే మాయని మచ్చ తెచ్చేలా ఓ మహిళ తన కడుపులో పెరుగుతున్న బిడ్డను అబార్షన్ చేయించుకుని, ఆ మృతదేహాన్ని లాట్రిన్‌లో పడవేసి, సభ్య సమాజం తలదించుకునేలా చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఓ గుర్తు తెలియన మహిళ ఆసుపత్రి ఎమర్జెన్సీ విభాగం పక్కన ఉండే మరుగుదోడ్ల వద్ద అప్పుడే అబార్షన్ చేసిన మృత ఆడశిశువును లాట్రిన్‌లో వదిలివేసిన సంఘటన కలకలం సృష్టించింది. గురువారం రాత్రి మహిళ లాట్రిన్ లోపలికి వెళ్లి అక్కడే అబార్షన్ చేసి తీసివేసిన శిశువును వదిలివేసి వెళ్లినట్లు ఆ బాత్రూమ్‌లోకి వెళ్లిన మహిళల కంటపడడంతో విషయం బయటకు పొక్కింది. 24గంటలు రోగులతో కిటకిటలాడే ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ ఉన్న ఆ మహిళ ఎమర్జెన్సీ వార్డు పక్కన ఉన్న బాత్రూమ్‌లోకి ఎలా వెళ్లింది..? గర్భం దరించిన మహిళనే అబార్షన్ చేసిన శిశువును వదిలివేసిందా..? లేక ఆమె సహాయకురాలు ఎవరైన వదిలివేసి వెళ్లిపోయారా..? అన్న విష యం తెలియాల్సి ఉంది. కాగా, బాత్రూమ్‌లో మృతదేహాన్ని చేసిన మహిళలు డ్యూటీ వైద్యుడి దృష్టికి తీసుకెళ్లడంతో వారు పోలీసులకు ఉన్నత వైద్యాధికారులకు సమాచారాన్ని అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, ఆసుపత్రిలో జరిగిన తీరును పరిశీలించి, సీసీ ఫుటేజ్‌లను స్వాధీనం చేసుకుని, తమదైన కోణంలో ఆరా తీస్తున్నట్లు సిఐ తిరు మల్‌గౌడ్ తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొద్ది రోజుల క్రితమే గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ చేయడంలో జాప్యం చేయడంతోపాటు వచ్చిన రోగులకు సైతం సరైన వైద్యం అందించడం లేదనే ఆపోహాలు అందరి మదిలో కదులుతున్నాయి. దాని నుండి బయటపడక ముందే మరో సంఘటన ప్రభుత్వ ఆసుపత్రిలో జరగడం పట్ల స్థానికంగా చర్చానీయంశం అవుతుంది.

# తమిళనాడులో గవర్నర్ వర్సెస్ సిఎం

### రాజుకున్న 'ద్రవిడ' వివాదం

### గవర్నర్‌ను రీకాల్ చేయాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ



**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడులో మరోసారి ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య వివాదం రాజుకుంటున్నది. గవర్నర్ ఆర్ఎన్ రవిని వెంటనే రీకాల్‌చేయాలని తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ డిమాండ్‌చేసారు. గవర్నర్ రవి ఉద్దేశ్యపూర్వకంగానే ద్రవిడ అనే పదం పలకకుండా దాటవేసారని ఆరోపిం చారు. జాతి ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలని కేంద్రానికి లేఖరాసారు. చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లి కార్యక్రమం జరిగితే ఈ కార్యక్రమంలో హిందీ మాసం కూడా నిర్వహించారు. హిందీని, హిందీ భాషేతర రాష్ట్రాల ఈవెంట్‌ను కలిపి నిర్వహించడాన్ని సీఎం స్టాలిన్ తొలుత తప్పుపట్టారు. ఈవెంట్ సందర్భంగా రాష్ట్రగేయాన్ని ఆలపిస్తూ ద్రవిడ అనే పదాన్ని గాయకులు దాటవేయడంపై వివాదం రాజుకుంది. ఇందుకు సంబంధించి తమిళ దూరదర్శన్ క్షమాపణ కూడా చెప్పింది. గాయకుల పొరపాటని సర్దుబాటుయత్నం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనన గవర్నర్‌కూడా ద్రవిడ అనే పదాన్ని ఉచ్చరించకపోవడంపై స్టాలిన్ అభ్యంతరం వ్యక్తంచేసారు. దేశ ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన ఆయన గవర్నర్‌పదవికి ఏమాత్రం అర్హులు కాదంటూ ఆరోపించారు. రాష్ట్ర గేయంలెఒ ఆ పదాన్ని ఉచ్చరించకపోవడం చట్టరీత్యానేరమన్నారు. ఒకవేళ జాతీయ గీతంలో ద్రవిడ అనే పదం వస్తే ఇలాగే వదిలిపెడతారా అని ఆయన అన్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే తమిళనాడు, మారాష్ట్రప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని, వెంటనే ఆయన్ను రీకాల్‌చేయాలని కేంద్రానికి సీఎం లేఖరాసారు. ఇదే వివాదంపైగవర్నర్ కార్యాలయం స్పందిస్తూ గవర్నర్ తప్పేమీలేదని వెల్లడించింది. ఆయన పాల్గొన్న ఈవెంట్‌లో గేయాన్ని ఆలపించిన బృందం పొరపాటని వివరించింది. ఇదే విషయమై నిర్వాహకుల దృష్టికి తీసుకువచ్చామని, సంబంధిత అధికారులతో కూడా చర్చలుజరిపినట్లు గవర్నర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు.

# కొడంగల్ అభివృద్ధి కోసం రూ.43 కోట్లు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** కొడంగల్ అభివృద్ధి కోసం కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కడా)కి రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రూ.43.75 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కొడంగల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి కోసం వికారాబాద్,నారాయణపేట జిల్లా కలెక్టర్లు,కడ స్పెషల్ అఫీసర్ల సారథ్యంలో ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు.ఇందులో భాగంగా కడ అభివృద్ధి కోసం మొదటగా రూ.120 కోట్ల అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి పంపారు. ఇప్పటికే రూ.15 కోట్లు మంజూరు కాగా వివిధ పనులు చేపట్టారు. రెండో విదతగా రూ.43.75కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.

# ప్రజాసమస్యలపై పోరాటం చేస్తాం

### బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

### రాష్ట్ర బిజెపి నేతలతో తెలంగాణ ఇన్‌చార్జి సునిల్‌బన్సాల్ భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేలా వివిధ కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అంతకంటే ముందు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునిల్ బనాసల్, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, శాసనమండలి సభ్యులు, సీనియర్ నేతలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదుకు సంబంధించి అంశంపై చర్చించారు. సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, మరింత గడువును పెంచాలని నేతలు కోరారు. సభ్యత్వ నమోదు మరింత ఉత్సాహంగా, పెద్ద ఎత్తున కొనసాగేలా ప్రత్యేక ఎజెండా ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై కూడా చర్చించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బిజెపి వ్యూహాత్మకంగా ముందుకెళ్లాల చర్చించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా కార్యాచరణను ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు త్వరలోనే అభ్యర్థిని పార్టీ నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్రంలో హైడ్రా విషయంలో, మూసి ప్రక్షాళన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చేస్తున్న విధ్వంసాన్ని వ్యతిరేకిస్తూ అక్టోబరు 23,24 తేదీలలో వివిధ ప్రాంతాలలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు పర్యటించి పరిశీలించి 25వ తేదిన బిజెపి ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.

# ఎన్ఇపిని అమలుచేస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ చెప్పడం దుర్మార్గం

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్ర ఖండన

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం-2020ని అమలు చేస్తామని కొత్తగా నియమితులైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పడం దుర్మార్గమని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలిపింది. ఎన్ఈపీని అమలు చేస్తేనే యూజీసీ నిదులు వస్తాయని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు చెప్పారు. దేశంలో ప్రైవేటు విద్యా విధానాన్ని ప్రోత్సహించి, విద్యను వ్యాపారమయం చేయడం నూతన విద్యా విధానం లక్ష్యమని మండిపడ్డారు. పేదలకు ఉన్నత విద్య అందకుండాపోయే పరిస్థితి, పాఠశాలల మూసివేత, యూనివర్సిటీల పాత్రను తగ్గించడం, కార్పొరేటీకరణ, కాషాయీకరణను ప్రోత్సహిస్తున్న ఎన్ఈపీని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సామాజిక న్యాయానికి పారేసి ఉన్నత విద్యా అవకాశాలను వెనుకబడిన తరగతుల వారికి లేకుండా చేసే అసమానతలు సృష్టించే విద్యావిధానంను రాష్ట్రంలో అమలు చేయకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రాష్ట్రంలో ఉన్నత విద్యను బలోపేదం చేయాలని, యూనివర్సిటీల అభివృద్ధిపై కేంద్రీకరణను పెంచాలని వారు డిమాండ్ చేశారు.

# పంట నష్ట పరిహారంలో భారీ కోత

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇచ్చే విషయంలో వ్యవసాయ శాఖ భారీగా కోత పెట్టింది. దెబ్బతినన పంటల విస్తీర్ణం అంచనాలను పెద్ద ఎత్తున కుదించిందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. అగస్టు 31 నుండి సెప్టెంబరు 6వ తేదీ వరకూ తెలంగాణలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 4.25 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ తొలుత ప్రాధమిక అంచనా వేసింది. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పరిహారం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన నేపథ్యంలో వ్యవసాయ శాఖపంట నష్టంపై మరోసారి సర్వే నిర్వహించింది.

# ఇక వైద్య కేంద్రంగా హైదరాబాద్

### ఇఎన్‌టి శస్త్రచికిత్స నిపుణుల సామర్థ్యానికి గుర్తింపు : గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

### ఘనంగా ప్రారంభమైన సౌత్‌జోన్ ఇఎన్‌టి సర్జన్ల కాన్ఫరెన్స్

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇక వైద్య కేంద్రంగా మారుతుందని, ఈఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణుల సామర్థ్యానికి గుర్తింపు లభిస్తుందని, వైద్యుల సదస్సుల అత్యున్నత విజ్ఞాన వేదికగా మారిందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తూంకుంట అలంకృత రిసార్టులో సౌత్‌జోన్ ఈఎన్‌టి సర్జన్స్ మూడు రోజుల పాటు జరిగే కాన్ఫరెన్స్-2024ను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ విచ్చేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తెలంగాణలో 9వది, సౌత్‌జోన్‌లో 19వది ప్రకృతి, సంస్కృతి సైన్స్ అండ్ టెక్నాలజీ కలిసి బేసిక్స్ అండ్ బియాండ్ అనే అతివృత్తంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ ది అసోసియేషన్ ఆఫ్ ఓటలారింగాలజిస్ట్ ఆఫ్ ఇండియా సౌత్‌జోన్ (ఎఒఐఎస్ జెడ్) ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ సందర్భంగ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ ఈఎన్‌టిలో అధునాతన పురోగతులపై చర్చించేందుకు సదస్సును నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఈ సదస్సు సహకారం, భాగస్వామ్య అభ్యాస స్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. చెవి, ముక్కు, గొంతు స్పెషాలిటీల సంరక్షణ అభివృద్ధికి అంకితమైన నిపుణుల నిబద్ధతకు సంతోషిస్తున్నారు. ఈఎన్‌టి విపరీతమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఈఎన్‌టి శస్త్ర చికిత్స నిపుణుల నైపుణ్యం అసాధరణమైనదని తెలిపారు. న్యూరోసర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, తల,మెడ శస్త్ర చికిత్స సూపర్ స్పెషాలిటీలో పనిచేయటానికి అనుమతి ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఈ అభివృద్ధి కేవలం వైద్య పురోగతికి కాకుండ ఈ రంగంలోని నిపుణులు వృత్తిలో చూపే నిబద్ధతకు నైపుణ్యానికి నిదర్శనంగ నిలుస్తుందన్నారు. భారతదేశం నుంచి కాకుండ విదేశాల నుంచి కూడ రోగులను ఆకర్షిస్తుందన్నారు. ప్రత్యేకంగ ఈశాన్య రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తును రోగులు వస్తున్నారన్నారు. ఈ సదస్సుకు దక్షిణాది రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాల నుంచి అధ్యాపకులు రావటం ఆలోచనల మార్పిడికి ఒక వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. చెవి ద్వారా శబ్దం, ముక్కు ద్వారా సుగంధ మార్గం, గొంతు ద్వారా మాట వ్యక్తం అవుతుందని ఒక సంస్కృత శ్లోకాన్ని వ్యక్తం చేశారు. ఈ మూడు జీవితానికి సారంశంగా నిలుస్తుందన్నారు. సునితమైన భాగాలతో ఈఎన్‌టి నిపుణులు శస్త్ర వైద్యులు మాత్రమే కాదని, మన ఇంద్రియాల జీవన నాణ్యతను కాపాడే వారు అని అన్నారు. వారానికి ఒక రోజు మీ సేవలు ఉచితంగ అందించటం ద్వారా ఉన్నతమైన వృత్తిని ప్రదర్శించాలని గవర్నర్ కోరారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరమైన వారికి అందుబాటులో ఉండేలా ధరలను ఘననీయంగా తగ్గించాలని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఓటలారింగాజిస్ట్ ఆఫ్ ఇండియా టిజి సౌత్ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ డిఎస్ దీన్‌దయాళ్ మాట్లాడుతూ ఈ ఈవెంట్ సాంకేతికత ఈఎన్‌టి సేవలను ఎలా మారుస్తుందో అన్వేషించే కీలకమైన పరిస్థితితులను సూచిస్తుందన్నారు. ఈ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈఎన్‌టి నిపుణుల మధ్య సహకారం, జ్ఞానం పెంపొందించటానికి ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. తాజా పరిశోధనలు, సాంకేతికలపై చర్చలు జరుగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్.వెంకట్రామ్‌రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ ద్వారకానాథ్‌రెడ్డి, విసి కరుణాకర్‌రెడ్డి, రమేశ్, రణబీర్‌సింగ్, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండలం తూంకుంటలోని అలంకృత రిసార్టులో సౌత్‌జోన్ ఇఎన్‌టి సర్జన్స్ కాన్ఫరెన్స్ ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, చైర్మన్ డాక్టర్ డిఎస్ దీన్‌దయాల్ తదితరులు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత

### మంత్రి పొంగులేటితో కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ కులదీప్ నారాయణ్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని దీన్ని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణంలో రాష్ట్రానికి వీలైనంత వరకు సహాయాన్ని అందించాలని రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ,పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ,కులదీప్ నారాయణ్ శుక్రవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా స మావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన 10 సంవత్సరాలలో పేదల ఇళ్ల నిర్మాణాలను గత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎంతో మంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని వారందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి అవసరం మేరకు రాష్ట్రానికి ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రసాద్, ప్రత్యేక కార్యదర్శి విపి గౌతమ్ పాల్గొన్నారు.



### మార్గదర్శకాలను విడుదల చేసిన సర్కార్

# బోనస్ సన్నాల కింద 33 రకాల గుర్తింపు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఆ ఈ సీజన్ నుండి 500 రూపాయల మేర బోనస్ ఇవ్వనున్న నేపథ్యంలో అదుకు అర్హత కలిగిన సన్న రకం ధాన్యాలను ప్రభుత్వం నిర్ధారించింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. బోనస్‌కు 33 రకాలను అర్హతగా తేల్చింది. వీటితో పాటు, ధాన్యం పొడవు, వెడల్పులు కొలచిన తదుపరే బోనస్‌ను వర్తింప చేయనుంది.

బోనస్‌కు వర్తింప చేసేందుకు గుర్తించిన 33 సన్న రకాల్లో కేపీఎస్ 2974, జేజీఎల్27356, బిపిటి 5204, జేజీఎల్ 28545, డబ్ల్యూజీఎల్ 32100, డబ్ల్యుజీఎల్ 14, జేజీఎల్ 384, జేజీఎల్ 11470, ఆర్ఎన్ఆర్ 15048, జేజీఎల్ 3828, ఆర్ఎన్ఆర్ 2458, డబ్ల్యుజీఎల్ 962, వరంగల్ వరి 1119 కేఎన్ఎం 1638, ఎంటియు 1271, కేఎన్ఎం 733, ఆర్ఎన్ఆర్ 21278, జేజీఎల్ 3855, జేజీఎల్ 11118, జేజీఎల్ 3844, 1798, డబ్ల్యుజీఎల్ 347, ఎంటియూ 1262, 1224, జేజీఎల్ 33124, కెపిఎస్ 6251, హెచ్ఎంటి సోనా, ఆన్ఆర్ఆర్ 31479, ఎన్ఎల్ఆర్ 34449, ఆర్ఎన్ఆర్ 2465, జేజీఎల్ 17004, ఆర్ఎన్ఆర్ 2354 ఉన్నాయి. ఇకప్రతీ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం గింజ పొడవు, వెడల్పు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. పొడవు 6 మిల్లీ మీటర్ల కంటే తక్కువ, వెడల్ప 2 మిల్లీ మీటర్ల కంటే ఎక్కువ కాకుండా ఉండాలి. ఈ కొలతలను తెలుసుకునేందుకు మైక్రో మీటర్లను ఏర్పాటు చేస్తారు.

# కల్లుగీత వృత్తి ఆధారిత కుటుంబాలను ఆదుకోవాలి

### నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ



'కల్లు గీత కార్మిక సంఘం 57 వార్షికోత్సవాలు-తెలంగాణలో పదేళ్ల ప్రయాణం' సంచికను ఆవిష్కరిస్తున్న బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐదులక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వీరి జీవనోపాధి మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం 57 వార్షికోత్సవాలు-తెలంగాణలో పదేళ్ల ప్రయాణం', 'కల్లుగీత వృత్తి-ఉపాధి అవకాశాలు' అంశంపై రాష్ట్ర సెమినార్ జరిగింది. ఈ సంద ర్భంగా వెంకటరమణ మాట్లాడారు. అంతకుముందు సంఘం తెలంగాణలో పదేళ్ళ ప్రయాణం ఆల్బమ్‌ను ఆవిష్కరించారు. సంఘం జెండాను మాజీ అధ్యక్షుడు మాటూరి బాలరాజ్‌గౌడ్ ఆవిష్కరించగా గౌరవ సలహాదారు భూపతి వెంకటేశ్వరు స్వాగతం పలికారు. ముఖ్యంగా చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించడంతోపాటు నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్స్, ద్విచక్రవాహనాలు ఇవ్వాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. బీసీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. తన దృష్టికి వచ్చిన 22 అంశాలను అమలు చేసే విధంగా కృషి చేస్తానన్నారు. టాడీ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకతీతంగా సంఘాల ఐక్యమై సమస్యలపై పనిచేస్తామన్నారు. బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి మాట్లాడుతూ సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కలిగే విధంగా చూస్తామన్నారు. సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయకుమార్‌గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు చింతల మల్లేశం గౌడ్, సమన్వయకమిటీ కన్వీనర్ అయలి వెంకన్నగౌడ్, ఐక్యసాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగా సదానందం గౌడ్, సర్వాయిపాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు జిక్కి వీరస్వామిగౌడ్, అఖిలభారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములయ్యగౌడ్, ఆంజనేయులు గౌడ్, సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దైన్యం!

>> యించిన బస్తాలు కూడా ప్రభుత్వం నిల్వ చేసి అందించే ఆలోచన చేస్తోంది. మిల్లుకా, ప్రభుత్వ గిడ్డంగికా అనే స్పష్టత లేక కొనుగోలు కేంద్రాల్లో వాటిని నిల్వ చేయడం ఎందుకనే ఆలోచన కారణంగా ధాన్యం సేకరణ చేయడానికి మరో అంతరాయంగా మారింది. ప్రభుత్వం జివో ఎంఎస్ నెంబర్ 27 ద్వారా 2024 జులై 4న 33 రకాల ధాన్యంను సన్నాలుగా గుర్తించింది. వాటికి క్వింటాల్‌కు ఐదు వందల రూపాయలు బోనస్‌గా ఇవ్వడానికి ప్రమాణాలు ఉన్నాయి. బియ్యం గింజ కెర్నల్ లెంథ్ 6ఎంఎం,కెర్నెల్ ఎల్/బి నిష్పత్తి 2.5కంటె ఎక్కువ కెర్నల్ వెడల్పు 2ఎంఎం కంటే ఎక్కువ కాకుండా ఉండాలి అపుడే వాటికి సన్నాలుగా గుర్తింపు లభిస్తుంది. ఈ కొలతలు నిర్ధారించడానికి "హస్కరిమూవర్"(ఊకతీసేపరికరం), దయల్ వెర్నియర్ కాలిపర్ వంటి పరికరాలు ఇంకా కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో లేవు. సన్నాలు నిర్ధారించే పరికరాల కొనుగోలు టెండర్లు పిలిచారు. రాష్ట్రంలో 36.80లక్షల ఎకరాలలో సన్నాలు సాగు చేశారు.. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ నిజామాబాద్ జిల్లాలో గురువారం మధ్యాహ్నం లాగిన్ చేసే అవకాశం ఇచ్చారు. కొనుగోలు వివరాలు నమోదు చేసే సాఫ్ట్‌వేర్ పోర్టల్ శుక్రవారం కూడా రాష్ట్రంలోని అనేక కొనుగోలు కేంద్రాలకు అందుబాటులోకి రాలేదు. కొనుగోలు చేసిన ధాన్యంతోపాటు ఇందులో ధాన్యం పంపే మిల్లు వివరాలుకూడా నమోదు చేస్తారు. ఇందుకు మిల్లర్లతో ఒప్పొందాలు ధాన్యం విలువకు బ్యాంకు పూచీకత్తుల అంశం, ప్రభుత్వం కింటాల్‌కు 67 కిలోలు బియ్యం తీసుకొంటున్నది ఆ అంశంపై మిల్లర్లకు సమ్మతి లేదు.దోమ కాటు వల్ల గింజ నల్లగా ఉంటే 5కిలోలు ఎఫ్‌సిఐ కట్ చేస్తుందని మిల్లర్లు ఆరోపిస్తున్నారు.

సిఎంఆర్‌లో సన్నాలకు తక్కువ బియ్యం వస్తుందని మిల్లర్లు అంటున్నారు. క్వింటాల్‌కు 58కిలోలు మాత్రమే బియ్యం వస్తుందని వారి వాదన. సన్నాల ధాన్యం కొసల ముక్కులు విరుగుతూ ఉంటాయి నూక 6 శాతం అని ప్రభుత్వం నిర్ధారించింది అది కూడా వారు విభేదిస్తున్నారు. ప్రస్తుతం 6 ఎంఎం గింజ పరిమాణంతో ఉండే యంత్రాలు రైసు మిల్లర్ల వద్ద ఉంది 5.5ఎంఎం బియ్యం గింజ పరిమాణం మర ఆడించాలంటే నూక పెరుగుతుందని మిల్లర్లు అంటున్నారు. సటాక్,బుల్లర్ రైస్ మిల్లులు ఇప్పుడు సన్నాల కోసం కొత్తగా యంత్రాలు కొనాల్సి ఉంటుందని అయినా మన వద్ద సన్నాలు బ్రోకెన్ ఎక్కువగా ఉంటుందని కోట్లు వెచ్చించి ఆధునిక యంత్రాలు తెచ్చిన లాభంలేదని రైస్‌మిల్లర్‌లు అంటున్నారు.

కస్టమ్ మిల్లింగ్ చార్జీలు చత్తీస్‌గఢ్‌లో క్వింటాల్‌కు రూ.170, పంజాబ్‌లో రూ. 140 చెల్లిస్తున్నారని ఇక్కడ పది రూపాయలు సరిపోవని మిల్లర్లు వాదిస్తున్నారు దీనితో స్పష్టత రాలేదు. గత పక్షం రోజులుగా వరి కోతలు మొదలైనాయి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వివిధ రకాల అడ్డంకులు ఉండటతో వ్యాపారులకు రైతులు పచ్చిధాన్యం విక్రయిస్తున్నారు. బంగాళఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనం వాయిగుండాలు అక్టోబర్ నెలలో కూడా పెద్ద పెద్ద వర్షాలు పడుతుండటంతో వ్యాపారులకు ధాన్యం విక్రయిస్తున్నారు. తేమ శాతం 23నుంచి 33 వరకు ఉన్నా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం మద్దతు ధర పెంచినా, తెలంగాణ ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించినా రైతులను పంటను వ్యాపారులకు విక్రయించకుండా ఆపలేకపోతున్నారు.



# మియాపూర్‌లో చిరుత కలకలం

### స్థానికుల సమాచారంతో గాలింపు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్(శేరిలింగంపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలోని చిరుత సంచారం కలకలం రేపింది. జనారణ్యంలో,కాంక్రిట్ జంగిల్‌గా మారిన ప్రాంతంలోనికి చిరుత రావడంతో స్థానికులను ఒక్కసారిగా భయాందోళనలకు గురిచేసింది.కొందరు వ్యక్తులు మియాపూర్ మెట్రోస్టేషన్ వెనుకవైపు నిర్జన ప్రదేశంలో చిరుత సంచరిసు ్తండగా వీడియోలో చిత్రీకరించి సోషల్ మీడియాలో వాటిని పోస్ట్‌చేయటంతో ఈ సంఘటన వైరల్‌గా మారింది. స్థానికులు సమాచారం అందించటంతో మియాపూర్ పోలీసులు రంగంలోనికి దిగారు. చిరుత పులి కోసం పోలీసులు గాలింపుచర్యలు ముమ్మరం చేశారు.

**చిరుత ఎలా వచ్చిందో?**

నిత్యం జనరద్దీ,వాహనాల రద్దీతో ఎప్పుడూ బీజీగా ఉండే మియాపూర్ ప్రాంతంలో చిరుతపులి కనిపించటంతో స్థానికులల్లో ఒక్కసారిగా గుండెల్లో గుబులుపుట్టింది. జనారణ్యంలోనికి వన్యప్రాణులు రావడంపై పలు అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.ఎవరైనా చిరుతలను పెంచుతూ వాటిని నిర్జనప్రదేశాలలో వదిలివేశారా, చుట్టుపక్కల ఆటవి ప్రాంతాల నుంచి తప్పిపోయి వచ్చిందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు నగరంలో గతంలో ఈలాంటి సంఘటనలు జరిగినప్పటికీ చిరుతలను పెంచుతూ వాటిని వదిలివేస్తున్న వారిని గుర్తించిన దాఖలాలు లేవు. తాజాగా మియాపూర్ మెట్రోస్టేషన్ వెనుకవైపు చిరుత పులి సంచారం పలు ప్రశ్నలకు తెరలేపుతుంది. అధిక జనభా ఉంటూ, ఆటవి ప్రాంతం లేని నిర్జన ప్రదేశంలో చిరుత ప్రత్యక్ష్యం కావడమేమిటని ఆటవిశాఖ అధికారులే తలలు పట్టుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.చిరుత సంచారాన్ని గమనించిన స్థానికులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించటంతో చిరుత కనిపించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో సైతం వైరల్‌గా మారాయి.అసలు చిరుతపులి మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలోనికి ఏలావచ్చిందనే కోణంలో పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.



# టంగుటూరి అంజయ్యకు సిఎం రేవంత్, స్పీకర్ ప్రసాద్‌కుమార్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 18:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత నేత టంగుటూరి అంజయ్య వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వారికి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ టి. అంజయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం లుంబిని పార్కు వద్ద ఉన్న విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్పీకర్‌తో పాటు నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపి జితేందర్‌రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు,అభిమానులు ఉన్నారు.

# విదేశాల్లో చదివే విద్యార్థులకు స్కాలర్‌షిప్ విడుదల చేయండి

### సిఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:** గత మూడు సంవత్సరాలుగా విదేశీవిద్య స్టైఫండ్ విడుదల చేయకపోవడంతో విదేశాల్లో చదవుతున్న బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, బ్రాహ్మణ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నాని ప్రభుత్వం స్పందించి వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈమేరకు శుక్రవారం పలుఅంశాలతో కూడిన లేఖను ముఖ్యమంత్రికి రాశారు. విదేశల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గతప్రభుత్వం 20 లక్షల ఓవర్సిస్ స్కాలర్‌షిప్ ప్రకటించిందని దానిపై ఆధారపడి చాలామంది విద్యార్థులు ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్ళారన్నారు. అయితే ఆవిద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో ఆయా యూనివర్సిటీల్లో ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. దీంతో పలువురు విద్యార్థులు సరిపడ ఆర్థిక స్తోమత లేక అప్పులు పుట్టక చదువును మధ్యలో ఆపేసి ఇండియాకు తిరిగి వస్తున్నారు. ముఖ్యంగా యుఎస్ఏ, ఇంగ్లాండ్, కెనడాలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారని వీరిపై సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకదృష్టిపెట్టాలని కోరారు. ప్లైఓవర్లు, స్కైఓవర్లు, మూసీ సుందరీకరణకు వేలకోట్లు ఖర్చుపెడుతున్న ప్రభుత్వం ఒక విద్యార్థికి 20లక్షల ఇవ్వడానికి బడ్జెట్ సరిపోవడం లేదా అని ప్రశ్నించారు.

## తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో

# న్యూజిలాండ్ భారీ స్కోరు



న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో మూడో రోజు టీమిండియా వెనుకబడి ఉంది. శుక్రవారం ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 231 పరుగుల స్కోరుతో ఉంది.

### 125 పరుగుల వెనుకంజలో టీమిండియా

అయితే ప్రస్తుతం న్యూజిలాండ్ కంటే 125 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. క్రీజులో సర్ఫరాజ్ ఖాన్ 70 పరుగులతో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 1 వికెట్ దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ 52 పరుగులు, విరాట్ కోహ్లీ 70 పరులు చేసి హాఫ్ సెంచరీలతో రాణించారు. అంతకు ముందు భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు 402 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో కివీస్ జట్టు 356 పరుగులు ఆధిక్యం సాధించింది. మ్యాచ్ మూడో రోజైన శుక్రవారం న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు స్కోరుతో ఆట ప్రారంభించింది. 22 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన రచిన్ రవీంద్ర సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 157 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 134 పరుగులు చేశాడు. రచిన్ ఒక వైపు నుండి బ్యాటింగ్ చేస్తూనే ఉండగా, మరోక వైపు నుండి వికెట్లు పడుతూనే ఉన్నాయి.

తొలి సెషన్‌లో డారిల్ మిచెల్ 18 పరుగులు, టామ్ బ్లండెల్ 5 పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 14 పరుగులు, మాట్ హెన్రీ 8 పరుగులతో ఔటయ్యారు. తొలి ఓవర్లలో 4 వికెట్లు పతనమైన తర్వాత టిమ్ సౌథీ రచిన్‌రవీంద్రకు అండగానిలిచి జట్టు స్కోరును 370 పరుగులకు చేర్చాడు. వీరిద్దరి మధ్య 8వ వికెట్‌కు 137 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. భారత్ గడ్డపై 8 వికెట్లకు ఇదేఅత్యధిక భాగస్వామ్యం కావడంతో వీరిద్దరూ 50 ఏళ్ల రికార్డును బద్దలు గొట్టారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ అయింది.





## వరల్డ్ కప్ షూటింగ్‌లో భారత్‌కు

# మరో రెండు పతకాలు

### వివాస్‌కు రజతం, అనంత్‌కు కాంస్యం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఖాతాలో మరో రెండు పతకాలు చేరాయి. టోర్నమెంట్ వకరల్డ్ కప్ ఫైనల్స్ చివరి రోజున భారత్‌కు ఒక రజతం, ఒక కాంస్య పతకాలు లభించాయి. దీంతో వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసేసరికి భారత్‌కు మొత్తం 4 పతకాలు దక్కాయి. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లో జైపూర్‌కు చెందిన వివాన్ కపూర్ రజత పతకాన్ని సొంతం చేసుకోగా, పురుషుల స్కిట్ ఈవెంట్‌లో అనంత్ జిత్ సింగ్ నరూకా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఆరుగురు షూటర్లు పోటీపడ్డ ట్రాప్ ఫైనల్లో 22 ఏళ్ల వివాన్ 44 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వివాన్ కెరీర్‌లో ఇది తొలి అంతర్జాతీయ వ్యక్తిగత పతకం. గతంలో అతడు మూడుసార్లు వరల్డ్ కప్ టీమ్ ఈవెంట్స్‌లో రజత పతకాలు సాధించాడు. ఇక స్కిట్ ఈవెంట్ ఫైనల్లో పారిస్ ఒలింపియన్ అనంత్ జిత్ 43 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని పొందాడు. అనంత్ కెరీర్‌లో ఇదే తొలి వరల్డ్ కప్ మెడల్ కావడం విశేషం. కాగా మహిళల స్కిట్ ఈవెంట్ ఫైనల్లో భారత్ షూటర్ గనీమత్ సెఖోన్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ టోర్నీలో మొత్తంగా భారత్ 2 రజతాలు, 2 కాంస్యాలతో 4 పతకాలు నెగ్గి తొమ్మిత్‌తో ర్యాంకులో నిలిచింది.

## టీ20 సిరీస్ శ్రీలంక కైవసం

### వెస్టిండీస్‌పై 2-1తో గెలుపు

న్యూఢిల్లీ: సొంత గడ్డపై తాజాగా శ్రీలంక జట్టు మెరుపులు మెరిపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో లంక జట్టు ఘన విజయం సాధించింది. 9 వికెట్లు తేడాతో విండీస్ సేనను చిత్తు చేసింది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో శ్రీలంక చేజిక్కించుకుంది. కాగా దంబుల్లా వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే స్కోరు చేయగలిగింది.

కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, గుడకేశ్ మోతీ 32 పరుగులతో మంచి స్కోరును అందించి జట్టును ముందుకు నడిపించాడు. మిగిలిన వారందరూ ఇన్నింగ్స నిర్మించడంలో దారుణంగా విఫలమయ్యారు. ఇక లంక బౌలర్లలో మహీశ్ తీక్షణ 2 వికెట్లు, వనిందు హసరంగ 2 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక వెస్టిండీస్ నిర్ధేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని లంక జట్టు 18 ఓవర్లలో ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి సాధించింది.

స్టార్ వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 68 పరుగులు చేసి అర్ధశతకంతో రాణించగా, కుశాల్ పెరీరా 55 పరుగులతో జట్టుకు స్కోరును అందించాడు. ఈ ఇద్దరితో పాటు, పాతుమ్ నిసాంక 39 పరుగులతో అద్భుతంగా ఆడి అదరగొట్టాడు. కాగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

# టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలుపు



న్యూఢిల్లీ:ఎట్టకేలకు పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. సొంత గడ్డపై టెస్టు మ్యాచ్‌లో గెలుపు సాధించాలనే కోరికను నిజం చేసింది. ముల్తాన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. చాలా కాలం తర్వాత టెస్టు క్రికెట్‌లో బాబర్ అజామ్‌ను తొలగించిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు ఈ విజయం దక్కింది. రెండో టెస్టులో ఇంగ్లండ్ వికెట్లన్నింటినీ పాక్ స్పిన్నర్లు పడగొట్టడం విశేషం. మొత్తం 20 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ పాక్ విజయంలో హీరోగా నిలిచాడు. ఈ అద్భుత విజయంతో పాకిస్థాన్ 1,338 రోజుల సుదీర్ఘ నిరీక్షణ కూడా ముగిసింది. ఈ రెండో టెస్టు

### 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తున

మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో పాక్ 297 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన ఇంగ్లండ్ బ్యాట్స్ మెన్స్ ముల్తాన్ పిచ్‌పై పాక్ స్పిన్నర్లకు లొంగిపోయారు. ఇంగ్లండ్‌కు చెందిన 8 మంది బ్యాట్స్‌మన్‌లను నోమన్ అలీ ఒక్కడే పెవిలియన్‌కు చేర్చాడు. ఫలితంగా జట్టు మొత్తంకలిసి 150 పరుగులు కూడా చేయలేకపోయింది. లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఇంగ్లండ్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో కమ్రాన్ గులామ్ చేసిన సెంచరీ ఆధారంగా 365 పరుగులు చేసింది.

బాబర్ ఆజాం స్థానంలో జట్టులోకి అడుగు పెట్టిన క్రమాన్ 118 పరుగులు చేశాడు.దీంతో ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్‌సలో 291 పరులు చేసింది. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో సల్మాన్ అఘా 63 పరుగులు చేశాడు. పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్ 221 పరుగుల వద్ద ముగిసింది. దీంతో ఇంగ్లండ్ 297 పరుగులలక్ష్యాన్ని అందుకుంది. 298 పరుగుల లక్ష్యాన్ని సాధించడానికి ఇంగ్లండ్‌కు పూర్తి సమయం ఉన్నా వారు చేరుకోలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ 7 వికెట్లు, నోమన్ అలీ 3 వికెట్లు తీయగా, రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు, సాజిద్ 2 వికెట్లు తీశాడు. అంటే 20 మందిలో నోమన్ అలీ 11 వికెట్లు తీయగా, సాజిద్ ఖాన్ 9 వికెట్లు తీశాడు.

## న్యూజిలాండ్‌తో వన్డేకు భారత్

# మహిళా టీమ్ ఖరారు



న్యూఢిల్లీ: మహిళల టీ20 ప్రపంచ కప్‌లో నిరాశజనక ప్రదర్శన అనంతరం ఈ నెల 24 నుండి న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్న వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా కొనసాగనుంది. తాజా వరల్డ్ కప్‌లో భారత్ మహిళా జట్టు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించగా, సారథ్య మార్పు అంశం తెరపైకి వచ్చింది. కానీ సెలక్టర్లు మాత్రం ప్రస్తుతానికి నాయకత్వ మార్పు జోలికి వెళ్లకుండా హర్మన్‌పైనే నమ్మకం ఉంచారు. దీంతో అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 24, 27, 29న జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం సెలక్షన్ కమిటీ 16 మందితో కూడిన భారత్ మహిళల జట్టును ప్రకటించింది. ఇందులో నలుగురు కొత్త ప్లేయర్లకు చోటు దక్కింది. 12వ తరగతి బోర్డు పరీక్షల నేపథ్యంలో వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయ లేదు. ఆల్ రౌండర్ పూజ వస్త్రాకర్‌కు విశ్రాంతి నివ్వగా, ఆశ శోభనను గాయం కారణంగా పరిగణించ లేదు. ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత్ ఎ జట్టు నుండి తేజల్ హసాబ్నిస్, సయాలీ సత్ఘారె, ప్రియా మిశ్రాతో పాటు, మహిళల ఐపీఎల్‌లో రాణించిన సైమా ఠాకూర్ తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చారు. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హేమలత, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, ఉమా ఛెత్రి, నయాలీ, అరుంధతిరెడ్డి, రేణుక సింగ్, తేజల్ హసాబ్నిస్, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, రాధయాదవ్, శ్రేయాంక పాటిల్ ఉన్నారు.

# ఆకాశ ఎయిర్‌లైన్‌కు రూ.30 లక్షల జరిమానా..

న్యూఢిల్లీ, అక్టోబరు 19: ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) రూ.30 లక్షలు జరిమానా విధించింది. ఎస్ఎన్‌వి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఆకాశ ఎయిర్ పలు నియంత్రణ ఉల్లంఘనలకు పాల్పడిందని పేర్కొంది. ఈ జరిమానాను 30 రోజుల్లోపు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసిఎఒ) ఆధ్వర్యంలోని ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ రెగ్యులేషన్ ప్యానల్ (ఎటిఆర్‌పి) ఆమోదం లేకుండా పైలట్లకు శిక్షణ ఇస్తున్నట్లు డిజిసిఎ పేర్కొంది. దాంతో పాటు పైలట్ల శిక్షణ సమయం అధికంగా ఉందని చెప్పింది. క్యాట్ 2/3 ఆపరేషన్ కోసం అర్హత లేని ఎగ్జామినర్‌లను నియమించడం వంటివి ఉల్లంఘనల్లో ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి అనేక అవకాశాలు ఇచ్చినప్పటికీ ఆకాశ ఎయిర్ సరైన విధంగా స్పందించలేదని డిజిసిఎ పేర్కొంది. మే 20, 2024న డిజిసిఎ స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేయడంతో ఈ ఉల్లంఘనలు బయటపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 29, 2024న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంస్థ వివరణ ఇచ్చింది. అయితే దీనిపై డిజిసిఎ సంతృప్తి వ్యక్తం చేయ





లేదు. దాంతో ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్ 1937లోని రూల్ 162 ప్రకారం రూ.30 లక్షలు జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ డిజిసిఎ నుంచి జరిమానా విధించాలంటూ అక్టోబరు 17, 2024న నోటీసు అందింది. సంస్థ ప్రపంచ భద్రత ప్రమాణాలకు కట్టుబడి ఉంది. ఈ విషయంలో డిజిసిఎతో కలిసి పని చేస్తాం అని పేర్కొంది. ఒకవేళ కంపెనీ దీనిపై అప్పీల్ చేయడానికి లేదా పెనాల్టీ చెల్లించడానికి 30 రోజుల సమయం ఉంటుంది.

# ఎంప్లాయీస్‌కు విప్రో గుడ్‌న్యూస్..

ముంబై, అక్టోబరు 19: దేశీయ టాప్-5 ఐటి సేవల కంపెనీలో ఒకటిగా కొనసాగుతున్న విప్రో ఈ యేడాది తన ఉద్యోగులకు వరుసగా శుభవార్తలు చెబుతూనే ఉంది. తాజాగారెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విప్రో, కంపెనీలో పనిచేస్తుననన టెక్కీలు సంతోషం లో పండుగ చేసుకుం టున్నారు. తాజాగా విప్రో తన ఉద్యోగులకు వేతన పెంపులను ప్రకటించింది.సెప్టెంబర్ 1, 2024 నుంచి పెంచిన హైక్స్ చెల్లించబడతాయని చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ పిళ్లై మీడియాకు వెల్లడించారు. తాజాగా రెండవ త్రైమాసిక ఫలితాలను వెల్లడిస్తున్న క్రమంలోనే కంపెనీ ఉద్యోగుల వేతన పెంపుల గురించి ఈ ప్రకటన చేసింది. హైక్స్ తర్వాత కూడా టెక్ దిగ్గజం తన ఆదాయాల మార్జిన్ పెంచు కోగలిగినట్లు వెల్లడైంది. ప్రస్తుత వ్యాపార వాతావరణంలో టిసిఎస్ ఇప్పటికే శాలరీ పెంపు కొనసాగిస్తుండగా, హెచ్‌సిఎల్ టెక్ కనీసం 7శాతం నుంచి అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యక్తులకు 12-15 శాతం హైక్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ మాత్రం ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగానికి వేతన పెంపును పోస్ట్‌పోన్ చేసినట్లు వెల్లడించింది. విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్ 2023లో ఒక ప్రత్యేకమైన బిజినెస్ సైకిల్ శాలరీ ఇంక్రిమెంట్‌లో జాప్యానికి కారణమైందని, అయితే సెప్టెంబర్ రోల్‌అవుట్ ముందుకు సాగడానికి సాధారణ హైక్ సైకిల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఫ్రెషర్ల హైరింగ్ గురించి చెబుతూ కంపెనీ మొదటి త్రైమాసికం నుంచి స్థిరంగా త్రైమాసికానికి 2500-3000 మధ్య ఉద్యోగులను ఆన్ బోర్డ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదే క్రమంలో విప్రో 2025 ఆర్థిక సంవత్సరానికి క్యాంపస్‌లో, బయట సహా 10వేల నుంచి 12వేల మందిని నియమించుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ వెల్లడించారు. అలాగే ఫ్రెషర్ బ్యాక్‌లాగ్ గురించి అడిగినప్పుడు మూడవ త్రైమాసికం చివరి నాటికి అది క్లియర్ అవుతుందని హామీ ఇచ్చారు.





# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, అక్టోబరు 19: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల మధ్య సూచీలు రాణించాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు ఆటో షేర్లలో కొనుగోళ్లతో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 80,749.26 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 218 పాయింట్లు పెరిగి 81,224.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104 పాయింట్లు పెరిగి 24,854 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.80.06గా నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.43 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,726 డాలర్ల వద్ద కొనసాగింది.



# వాణిజ్యం

# 'ఆఫీసుకు రావాల్సిందే': అమెజాన్


ముంబై, అక్టోబరు 19: వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కార్యాలయాలకు రావాలంటూ పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకే వచ్చి పనిచేస్తున్నారు. కానీ మరికొందరు ఇంటి నుంచి పని చేయడానికే మక్కువ చూపుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలకాలని అమెజాన్ ఎడబ్ల్యూఎస్ సిఇఒ మాట్ గార్మాన్ అన్నారు. వారానికి ఐదు రోజులు కార్యాలయానికే వచ్చి పనిచేయాలనే నిర్ణయాన్ని ఆయన బహిరంగంగా వెల్లడించారు. ఇది ఇష్టం లేని వారు ఉద్యోగం వదిలేయొచ్చన్నారు. కార్యాలయంలో తాజాగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన మాట్ గార్మాన్ వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించారు. 10 మంది ఉద్యోగుల్లో 9 మంది ఈ విధానాన్ని స్వాగతించారు. ఆఫీసు వాతావరణంలో పని చేయడానికి ఇష్టపడని వారు, వర్క్ ఫ్రమ్ హోమ్ కావాలనుకునే వారికి ఇతర కంపెనీలు ఉన్నాయంటూ గర్మాన్ హెచ్చరించారు. నూతన విధానాల అమలుకు కృషి చేస్తున్నాం. రిమోట్ వర్క్ కారణంగా కొత్త ఆవిష్కరణలు తీసుకురావడంలో సహకారం కష్టంగా మారుతోంది. మూడు రోజులు కార్యాలయానికి వచ్చి పనిచేస్తే కంపెనీ లక్ష్యాలను చేరుకోవడం చాలా కష్టం అని ఆయన అన్నారు. అమెజాన్ సిఇఒగా యాండీ జెస్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతికి ముగింపు పలకాలని నిర్ణయించారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో ఆవిష్కరణలను మెరుగుపరచడానికి ఐదు రోజులు కార్యాలయానికి రావడం అవసరమని ఆండీ జాస్సీ గత నెలలో ప్రకటించారు. ప్రస్తుతం అమెజాన్ వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే విధానాన్ని అమలు చేస్తోంది. వచ్చే యేడాది నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది.





# గూగుల్ కొత్త చీఫ్ టెక్నాలజిస్ట్ ప్రభాకర్ రాఘవన్

ముంబై, అక్టోబరు 19: గూగుల్ కంపెనీకి చీఫ్ టెక్నాలజిస్ట్‌గా ప్రభాకర్ రాఘవన్ నియమితులైనట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కంపెనీకి సేవలందిస్తున్న రాఘవన్, గూగుల్‌సెర్చ్, అసిస్టెంట్, జియో,యాడ్స్, కామర్స్ వంటి వాటికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. భారత దేశంలో పుట్టి పెరిగిన ప్రభాకర్ రాఘవన్ 1981లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత 1982లో శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీ రింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1986లో బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. 2012లో ప్రభాకర్ రాఘవన్ గూగుల్‌లో చేరారు. అంతకంటే ముందు ఈయన యాహూలో పనిచేశారు. యాహూ నుంచి గూగుల్‌లో చేరిన తర్వాత సెర్చ్ అండ్ యాడ్ ర్యాంకింగ్‌తో పాటు యాడ్ మార్కెట్ ప్లేస్ డిజైన్‌లో పని చేశారు. ఆ తర్వాత గూగుల్ యాప్స్, గూగుల్ క్లౌడ్‌లలోనూ పనిచేశారు. ఈ సమయంలోనే ఈయన స్మార్ట్ రిప్లై అండ్ స్మార్ట్ కంపోజ్ వంటి ఏఐ ఫీచర్స్ ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.




# క్షీణించిన టాటా కెమికల్స్ లాభం

ముంబై, అక్టోబరు 19: టాటా కెమికల్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బలహీన పనితీరు ప్రదర్శించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం 50శాతం మేర తగ్గి రూ.267 కోట్లకు పరిమితమైంది. కానీ సీక్వెన్షియల్‌గా చూస్తే మార్చి త్రైమాసికంలో వచ్చిన రూ.190 కోట్లతో పోలిస్తే పెరిగింది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.495 కోట్లుగా ఉండడం విశేషం. ఆదాయంలో పెద్దగా మార్పు లేకుండా రూ.3,999 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదేకాలంలో ఆదాయం రూ.3,998 కోట్లుగా ఉంది. భారత్‌లో సోడాయాష్‌కు డిమాండ్ స్థిరంగా ఉంది. అమెరికా, యూరప్‌లో కంటెయినర్ గ్లాస్ తదితర విభాగాల్లో డిమాండ్ స్తబ్ధుగా ఉంది. జులై-ఆగస్టులో అసాధారణ వర్షాలతో మిథాపూర్ ప్లాంట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడింది. ఉత్పత్తి తగ్గడంతో మార్జిన్లపై ప్రభావం పడింది అని టాటా కెమికల్స్ ఎండి, సిఇఒ ఆర్ ముకుందన్ తెలిపారు. మార్చి త్రైమాసికంతో పోలిస్తే పనితీరు మొత్తం మీద మెరుగుపడినట్లు చెప్పారు. కష్టమర్లను అట్టిపెట్టుకోవడంతో పాటు స్థిరమైన కార్యకలాపాలపై తమదృష్టి కొనసాగుతుందన్నారు. ఫలితాల నేపథ్యంలో బిఎస్ఇలో టాటాకెమికల్స్ షేరు 2.41శాతం తగ్గి రూ.1,074 వద్ద ముగిసింది





Printed and Published by Girish Sangi, CMD And Manging Editor On Behalf Of Aga AGA Publications LTD, MGM Hospital road Warangal , TELANGANA-506002 RIN No ; 64849/96 Editor * Damerla Saibaba, * Responsible for Selection Of News Under the PRB Act. Regd : No.H/SD/337/12-14 postal line liance-L/R NP WGL-8/12-14



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 19, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## సజావుగా గ్రూప్ పరీక్షల నిర్వాహణకు సన్నద్ధం కావాలి

### తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి





2లో...

ప్రభాతవార్త- సుబేదారి: జిల్లాలో గ్రూప్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు.

## కుల గణనకు కసరత్తు

- విడుదల కానీ మార్గదర్శకాలు
- సిబ్బంది వివరాల సేకరణ
- 60 రోజుల్లో కుల గణన పూర్తి చేసేందుకు చర్యలు
- 24 నుంచి బహిరంగ విచారణ
- ఓటర్ జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే
- అన్ని వర్గాల కుటుంబాల వివరాల సేకరణ



16 లో..

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త: బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కుల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు ఐక్యంగా ఉద్యమించి కుల గణన విషయంలో విజయం సాధించారు. ప్రభుత్వము ఇచ్చిన హామీ నిలుపుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు.

## కేంద్ర, రాష్ట్ర పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి



2లో..

**మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్**

దిశా సమావేశానికి హాజరైన గ్రేటర్ వరంగల్ మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం జిల్లాలోని లబ్ధిదారులకు సకాలంలో అందేలా అధికారులు చూడాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపి బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది.

## ఆయిల్‌ఫామ్ సాగు జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



2లో...

జనగామ టౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త : జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు ప్రగతిపై శుక్రవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతీ ఒక్కరిని ఎఈఓలను ఆయిల్‌ఫామ్ సాగుపైన కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జూలై 27న సమీక్ష నిర్వహించినప్పటి నుంచి శుక్రవారం వరకు జరిగిన ప్రగతిపై సమీక్షించి మూడు నెలల్లో 300 ఎకరాల ప్రగతి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రగతి ఇంకా మెరుగుపడాలని సూచించారు. ప్రనతీ ఏఈఓకి నెలకు ఐదుఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు.

## నమ్మి నట్టేట మునిగిన రైతులు

### రూ. 4 కోట్ల వడ్డి డబ్బులు చెల్లించకుండా టోకరా

చిట్యాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని క్రోసూరుపల్లి శివారులో గతంలో ఏర్పాటు చేసిన కాకతీయ కాటన్ ఇండస్ట్రీ యజమాని రైతులకు మాయమాటలు చెప్పి రూ 4 కోట్ల వడ్డి డబ్బులను చెల్లించకుండా టోకరా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**కాకతీయ జిన్నింగ్ మిల్లు యజమాని నిర్వాహకం**

- రైతులకు శాపం
- మిల్లు ఎదుట రైతుల దీక్ష
- పోలీసుల రంగ ప్రవేశం
- ఎస్పై హామీతో రైతుల దీక్ష విరమణ

2 లో..



# ఆయిల్‌ఫామ్ సాగు జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

మొదటి పేజి తరువాయి...

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జూలై 27న సమీక్ష నిర్వహించినప్పటి నుంచి శుక్రవారం వరకు జరిగిన ప్రగతిపై సమీక్షించి మూడు నెలల్లో 300 ఎకరాల ప్రగతి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రగతి ఇంకా మెరుగుపడాలని సూచించారు. ప్రనతీ ఏఈఓకి నెలకు 5ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు. అలాగే ఆయిల్ సీడ్ సిబ్బంది ప్రతీ ఒక్కరు నెలకు వంద ఎకరాల లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. ఏఈఓలు ఆయిల్‌ఫెడ్, ఉద్యాన అధికారులు ప్రతీ మంగళవారం రైతు వేదికలలో జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి విధిగా హాజరై రైతులతో మాట్లాడి వారికి క్షేత్ర సందర్శన చేసి కొత్త రైతులను ఎంపిక చేయాలని సూచించారు. బిందు సేద్యంపై సమీక్షిస్తూ ప్రతీ కంపెనీ వారి లక్ష్యాలను విధిగా పూర్తి చేయాలని, అలాగే ప్రతీ కంపెనీ ఈనెల 125ఎకరాల చొప్పున లక్ష్యంగా పెట్టుకొని నెరవేర్చాలన్నారు. ఆయిల్‌ఫామ్, బిందుసేద్యం పథకాలపై ప్రతీ ఏవో మండలస్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలియచేశారు. మండలస్థాయిలో ఏవోలు, ఏఈఓలు



ఆయిల్‌ఫెడ్ సిబ్బంది ప్రతీ శనివారం సమీక్షించుకోవాలని తెలియచేశారు. ఈ సమీక్ష సమావేశానికి డీఏవో, డీహెచ్ఎస్ఓ, ఏఓ, హెచ్ఓ, ఆయిల్ సీడ్ సిబ్బంది కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

# కేంద్ర, రాష్ట్ర పథకాలు సకాలంలో లబ్దిదారులకు అందాలి





మొదటి పేజి తరువాయి...

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కె.ఆర్.నాగరాజు, కలెక్టర్ డా.సత్యశారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ చైర్ పర్సన్లు గుంటి రజిత, అంగోతు అరుణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి బలరాం నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలను సంబంధించి పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్లు భవనాలు, జిల్లా పరిషత్, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, జిబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలువుతున్న మహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, నేషనల్ ఫుడ్ సేఫ్టీ, నేషనల్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం, దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, స్వచ్ఛభారత్, గ్రామీణ్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమృత్ 2.0, స్మార్టు సిటి, హృదయ్, 15వ ఆర్థిక సంఘం, ఎంపిల్యాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ఫోర్టల్, పిఎంఈ జీపి, జాతీయ రూరల్, అర్బన్ మిషన్ పథకాల పురోగతిపై కూలంకషంగా సమీక్షించారు. ఈ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబట్టుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారంతో జిల్లాను ప్రగతి పథకంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్థం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు నేరుగా పథకం కింద జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఉపాధి కూలీకి 100 పని దినాలు కల్పించాలన్నారు. జిల్లా శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడీ సహాయకుల పోస్టులు ఖాళీలు భర్తి చేయడానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సివిల్ సప్లై ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ పటిష్టంగా జరగాలని, బియ్యాన్ని అక్రమ రవాణాకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ ద్వారా గ్రేటర్ వరంగల్ నగరంలో పైప్‌లైన్‌లో లీకేజలు అధికంగా ఉండి నగర వాసులు కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్న దృష్ట్యా పబ్లిక్ హెల్త్, బల్దియా అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. నర్సంపేటలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు రేషనలైజ్ చేయాలన్నారు. స్మార్టు సిటీ పథకం కింద చేపడుతున్న పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యం అందించడంతో పాటు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరైన 3 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కోరిన విధంగా గ్రేటర్ వరంగల్‌లోని 14వ డివిజన్‌లో ఏనుమాముల మార్కెట్ వద్ద యుపిహెచ్‌సి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలి సదుపాయలు కల్పించాలన్నారు. జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం కింద వరంగల్ జిల్లా కు లక్షల ఎకరాల్లో సాగునీరు అందించనున్న దృష్ట్యా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

**నగర మేయర్ మాట్లాడుతూ...** స్మార్టు సిటీ పథకం కింద రూ. 944.67 కోట్ల రూపాయల వ్యయంతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో 49 పనులు పూర్తి అయ్యాయని, మిగతా 59 పనులు పురోగతి దశలో ఉన్నాయన్నారు. స్మార్టు సిటీ పనుల గడువు జులై 2024 నాటికి ముగుస్తుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి గడువును మార్చి 2025వరకు పెంచడంపై మేయర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా వేసిన మంచినీటి పైపులైన్లు లీకేజీ అవడం వలన మంచినీటి సరఫరాలో ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈ సమస్య పరిష్కరించుటకు మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు.

**కలెక్టర్ డా.సత్యశారద మాట్లాడుతూ ..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం చేయాలన్నారు. విద్యార్థులు లేని పాఠశాలలను రేషనలైజ్ చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కెఆర్.నాగరాజు, తమ నియోజక వర్గాల్లోని పలు సమస్యలను దిశకమిటి చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :** జూనియర్ సీనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా.పుల్లారమేష్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో బీఏ విభాగం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల మధ్య స్నేహబంధాలు పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల మధ్య వైరుధ్యాలు ఉండకూడదని, తాను చదువుకోవానికి వచ్చిన విద్యార్థులమని భావించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సామాజిక శాస్త్రాల బోధన అధ్యాపకులు డా.భిక్షపతి, డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి, డా.శ్రీధర్‌కుమార్, డా.చారి,



డా.సుచరిత, డా.మాధవి, డా.శేషు, డా.సంజీవ్, డా.చందులాల్, జాస్మిన్, డా.సదాశివ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి నట్టేట మునిగిన రైతులు

మొదటి పేజి తరువాయి...

అప్పటికి కాకతీయ కాటన్ ఇండస్ట్రీని వేలం ద్వారా మరో యజమాని దక్కించుకోవడంతో కథ అడ్డం తిరిగింది. గత ఆరు సంవత్సరాలుగా కాకతీయ కాటన్ ఇండస్ట్రీ యజమాని తోట ప్రసాద్ తమ వద్ద పత్తిని కొనుగోలు చేసి, డబ్బులు వాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని, నమ్మబలికి తమను నట్టేట ముంచినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిల్లు నిర్మాణం కోసం బ్యాంకులు ద్వారా తీసుకున్న అప్పులు యజమాని చెల్లించకపోవడంతో నోటీసుల జారీ అనంతరం మిల్లు, అతని స్థిరాస్తులను బ్యాంకు అధికారులు వేలం వేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జమ్మికుంటకు చెందిన ఓ ప్రముఖ వ్యాపారి కాకతీయ కాటన్ ఇండస్ట్రీని రూ. 3 కోట్ల 7 లక్షల దక్కించుకున్నట్లు తెలిపారు. టెండర్ల ద్వారా మిల్లును దక్కించుకున్న యజమాని, బ్యాంకర్లతో కుమ్మక్కై అతి తక్కువ ధరకు ఇండస్ట్రీని దక్కించుకొని మరమత్తులు చేపడుతున్నట్లు రైతులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు నిరసనకు దిగడం విస్మయానికి గురిచేస్తుంది. అయితే కాకతీయ కాటన్ మిల్ ఇండస్ట్రీ యజమాని రైతులకు చెల్లించాల్సిన అప్పులు చెల్లించే వరక, ఇండస్ట్రీని ప్రారంభించవద్దని, తమకు న్యాయం జరిగే వకు పోరటాలను ఉధృతం చేస్తామని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్నా ఎస్ఐ శ్రావణ్ కుమార్ తన సిబ్బందితో వచ్చి రైతులను చెదరగొట్టేందుకు ప్రయత్నం చేశారు. తమ కూతుళ్ల పెళ్లిళ్ల కోసం యజమాని వద్ద దాచిన డబ్బులను యజమాని కాజేసి చెల్లించకుండా కూడాయించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతన్నారు. అప్పటివరకు టెండర్ల ద్వారా ఇండస్ట్రీని దక్కించుకున్న యజమాని సైతం పనులను ప్రారంభించకుండా ఉండాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకు దిగిన రైతులను బుజ్జగించారు. ససేమీరా అనడంతో ఎస్ఐ శ్రావణ్ కుమార్ రంగంలోకి దిగి రైతులను శాంతింప చేసేందుకు యత్నించారు. రైతులు తాము నష్టపోయిన పరిస్థితులను ఎస్ఐ శ్రావణ్ కుమార్‌కు వివరించారు. కాకతీయ కాటన్ మిల్లు యజమాని, మాయమాటలు చెప్పి రైతులను మోసం చేశారని గ్రహించిన ఎస్ఐ, అతన్ని సోమవారం నిజనిర్ధరణ కోసం రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకు ద్వారా రుణాలను చెల్లించకపోవడంతో నోటీసుల అనంతరం సీజ్ చెయడం జరిగిందని, బ్యాంక్ డబ్బులు చెల్లించకపోవడం వల్ల వేలంలో జమ్మికుంట యజమాని మిల్లును రూ. 3 కోట్ల 7 లక్షలకు సొంతం చేసుకున్నట్లు వివరించారు. కాటన్ ఇండస్ట్రీ వేరొకరు దక్కించుకున్నాక, రైతులు చేసే నిరసన నిష్ప్రయోజనమని రేతులకు నచ్చ చెప్పారు. చివరగా రైతుల నష్టపోయిన పరిస్థితులను ఆకలింపు చేసుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ కాకతీయ కాటన్ మిల్లు యజమాని తోట ప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి సోమవారం ఇండస్ట్రీ ఆవరణంలో చర్చలు జరపల్సిందిగా కోరారు. ఇందుకు యజమాని ప్రసాద్‌ను వచ్చి సమాధానం చెప్పాలని ఆదేశించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ ఇచ్చిన హామీతో రైతులు సంతృప్తిని వ్యక్తం చేసి, నిరసన కార్యక్రమాన్ని విరవింపజేశారు. కార్యక్రమంలో రైతులు ఆకుల రవీందర్, కోడల రవీందర్, సంజీవ్, అల్లం లక్ష్మి, ర్యాకం భాగ్యమ్మ, బత్తిని యాదమ్మ, గోపగాని సదానందం, అల్లం రామయ్య, కొత్తూరి నరసింహరెడ్డి, బిక్కు సుబ్బారావు, వెంకట్రావు, సదాశివరావు, అబ్బా రవి, మక్కిన శివయ్య, బిక్కి ప్రభాకర్, చిలుకల రాజయ్య, ఎస్కే యూసుఫ్ వీధితోపాటు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## సజావుగా గ్రూప్ పరీక్షల నిర్వాహణకు సన్నద్ధం కావాలి

మొదటి పేజి తరువాయి...

శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమషన్ చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి, గ్రూప్ పరీక్షల నిర్వాహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. నవంబర్ 17, 18వ తేదిలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు, డిసెంబర్ 15, 16వ తేదిలలో నిర్వహించు గ్రూప్-2 పరీక్షల నిర్వాహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దృశీకరణ పూర్తియన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజినల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్3 పరీక్షకు 83 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10మంది సీనియర్ జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని పరీక్షా కేంద్రాలు పరిశీలించి వెంటనే అప్‌లోడ్ చేస్తామని, 2 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పోలీస్, రెవిన్యూ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

-నిందితుని నుండి రూ. 16,94,000సొత్తు స్వాదీనం

-నిందితున్ని రిమాండ్‌కు తరలింపు

-చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను

-అభినందించిన జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్




*మహబూబాబాద్,అక్టోబర్18,ప్రభాతవార్త:*
చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను అరెస్ట్‌చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడిస్తూ జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన ఆంగోతు విక్రమ్ డిగ్రీ చదువుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైయ్యాడు. పోగొట్టుకున్న డబ్బులు తిరిగి సంపాదించాలని సెల్‌ఫోన్‌లో చైన్‌స్నాచింగ్ సీన్లు చూసి తానుకూడా అదేరీతిలో డబ్బులు సంపాదించాలనుకున్నాడు. గత సంవత్సరం తన తండ్రి యొక్క హిరో స్పెండర్‌ప్లస్ బైక్‌పై ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తిరుగుతూ ఒంగరిగా వెళ్లే మహిళల మెడలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలకు పాల్పడేవాడు. గొలుసు దొంగతనాలకు వెళ్లేటప్పుడు తన బైక్‌ను ఎవరు గుర్తుపట్టకుండా నెంబర్‌ప్లేట్‌ను తొలగించి ముఖానికి మాస్క్ ధరించి చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడేవాడు. ఇప్పటి వరకు మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణకాలనీలో ఒకటి, బ్యాంకు కాలనీలో రెండు, కంకరబోడు ఏరియాలో ఒకటి మొత్తం 4కాగా, ఖమ్మం టౌన్ ఏరియాలో 7గొలుసు దొంగతనాలు చేసాడు. తాను దొంగలించిన బంగారు ఆభరణాలను విక్రయించడానికి శుక్రవారం ఉదయం 6గంటలకు బయ్యారం నుండి మహబూబాబాద్ వస్తుండగా స్థానిక ఆర్తీగార్డెన్స్ వద్ద పోలీసులు తనిఖీ చేస్తున్న క్రమంలో వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకొని అతన్ని విచారించగా జిల్లాలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న దొంగతనాలు తానే చేసినట్లు ఒప్పుకోగా అతన్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అతని వద్ద 22.4తులాల బంగారు ఆభరణాలు, హిరో స్పెండర్‌ప్లస్ బైక్, ఒప్పొ స్మార్ట్‌ఫోన్, మణప్పురం గోల్డ్‌లోన్ నందు తాకట్టులో ఉన్న బంగారు వస్తువులు 33గ్రాములు మొత్తం వస్తువుల విలువ 16,94,000/- ఉంటుందని తెలిపారు. అతనిపై సస్పెక్ట్‌షీట్, పీడి యాక్టు పెట్టి నిఘా పెంచనున్నట్లు తెలిపారు. ప్రజలకు గుర్తుతెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు అధనపు ఎస్పి చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావుల ఆధ్వర్యంలో ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తున్ని పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.దేవెందర్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ హతిరాంనాయక్, సిసిఎస్ ఎస్సై తాహెర్‌బాబా, ఎస్సై బి.విజయ్‌కుమార్, సిబ్బంది నరేష్, బాలు, హెచ్.జి మధుసూదన్‌రెడ్డిలను జిల్లా ఎస్పి అభినందించారు.

-గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఫోన్ వస్తే ఎవరు మాట్లాడకూడదని అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పి అన్నారు. ప్రజలను ఆశపెట్టడానికి వినూత్నరీతిలో ఫోన్‌లు చేస్తూ లక్కీ డ్రా వచ్చిందని, బ్యాంకు లోన్ వస్తుందని తదితర కారణాలతో ఫోన్‌లు చేసి ఖాతా వివరాలు అడిగితే ఎవరు ఇవ్వకూడదని ముఖ్యంగా ఓటిపిలు, ఆధార్ నెంబర్లు చెప్పకూడదని సూచించారు.



# యువత క్రీడల్లో రాణించాలి

*నెక్కొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*
నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామంలో శ్రీసంత్‌సేవాలాల్ మహరాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల క్రికెట్ క్రీడోత్సవాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలిచిన మొదటి బహుమతి 10వేల రూపాయలతో పాటు షీల్డ్ బహూకరించారు. రెండో బహుమతి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ 5000



రూపాయలతో పాటు బహుమతి అందించారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు చల్ల శ్రీపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, కున్సోతు నైజాం, పొలిశెట్టి భాను ప్రకాష్, ఎడ్ల వెంకన్న, కున్సోతు శంకర్, గొట్లకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య జనార్ధన్, మాలో శివలా ల్, సంతు సేవాలాల్ మహరాజ్ యూత్ అధ్యక్షుడు గుగులోతు వెంకన్న, ఉపాధ్యక్షుడు దరంసోతు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్ ఆవరణలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- కాపాడబోయిన పోలీసులకు గాయాలు

*పాలకుర్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త :*
కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యాభర్తలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా సదరు వ్యక్తితోపాటు అతడిని కాపాడబోయిన ఎస్ఐ, కానిస్టేబుళ్లు గాయపడిన సంఘటన పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకలతండాకు చెందిన లకావత్ శీను అతని భార్య రాధిక మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు చెలరేగుతున్నాయి. దీంతో భర్త వేధింపులు భరించలేక మనోవేధనకు గురైన భార్య రాధిక పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



చేసింది. ఈక్రమంలో శ్రీనును పోలీసులు పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. ఈసందర్భంగా భార్యభర్తలిద్దరికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఒక్కసారిగా శ్రీను తన వాహనంలోని పెట్రోల్ తీసి తన ఒంటిపై పోసుకుని అంతటితో ఆగకుండా వెంటనే నిప్పంటించుకున్నాడు. ఈ హఠాత్ పరిణామంతో అక్కడే ఉన్న ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, కానిస్టేబుల్ రవీందర్‌లు ఇద్దరు కాపాడబోయి గాయపడ్డారు. అనంతరం క్షతగాత్రుడు శ్రీనును మెరుగైన వైద్యంకోసం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈసంఘటనపై ఏసీపీ నర్సయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




## నేరాలు-దారుణాలు

# మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

*నెక్కొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*




నెక్కొండల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మమేందర్‌రెడ్డి చేతుల మీదుగా వాక్ ఫర్ ఫ్రీడమ్ శ్రీధరణి స్వచ్ఛంద సేవ సంస్థ హన్మకొండ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలనపైన అవగాహన నిమిత్తం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో అనేక ప్రాంతాలలో మానవ అక్రమ రవాణా ఘటణలు ఎక్కువయ్యాయి. సమాజంలో ఏర్పడకుండా నేరగాళ్ల రోజు రోజుకి పెరిగిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండటానికి, విద్యార్థులలో ప్రజల్లో సరైన అవగాహన నిమిత్తం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. నెక్కొండ మండల కేంద్రంలో అక్టోబర్ 19వ తేది 2024న మానవ అక్రమ రవాణాపై 200 మంది యువత విద్యార్థిని విద్యార్థులతో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించాలని వాక్ ఫర్ ఫ్రీడమ్, శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాము. పోలీసు విద్య వైద్య, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల సౌజన్యంతో అక్టోబర్ 19 ఉదయం 10గంటలకు విద్యార్థి విద్యార్థులతో ర్యాలీని నెక్కొండ పుర వీదుల్లో నిర్వహించి అనంతరం 200 మందితో అంబేద్కర్ సెంటర్ కూడలిలో మానహారం నిర్వహించాలని ముందస్తు సమాచారం పోలీస్ శాఖ వారికి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ మోహన్, యాకమ్మ, సాయిరెడ్డిపల్లి, మాజీ ఎంపిటిసి బండారుపల్లి శ్రీనివాస్, వెంకన్న, పోలీస్ శాఖ నుండి గౌతమ్, శ్రీలత, తిరుపతి, చైతన్య, కుమార్, విజేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన మహాసభకు తరలి రావాలి

-ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు

*చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



ఈనెల 20న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగు టియుసిఐలోకి,ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు.ఈ మేరకు చెన్నారావుపేటలో శుక్రవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో,ఐఎఫ్టియుని విలీనం చేసి కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్నాయన్నారు.దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐలోకి ఐఎఫ్‌టియు విలీనం అని అన్నారు.ఈ విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంఓ ఐఎఫ్టియు డివిజన్ కమిటీ నాయకులు బానోతు జవహార్ లాల్, మోతె వీరారెడ్డి, వల్ల ఉప్పలయ్య, మదాసీ శ్రీను, గుపతి భిక్షపతి, ఉప్పుల రాజు,యండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్‌కు సన్మానం

*భీమదేవరపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*



హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటాద్రిని ఆలయ ఈవో కిషన్ రావు సన్మానించారు. శుక్రవారం రోజున తెలంగాణలో ప్రసిద్దిగాంచిన వీరభద్ర దేవస్థానం ఆయల కిషన్‌రావు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ పూర్ణ కుంభంతో ఆలయ ప్రదక్షిణ వచ్చేసి అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అడిషనల్ కలెక్టర్‌ను ఆలయ ఈవోతో పాటు అర్చకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో అర్చకులు ప్రజా ప్రతినిదులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ఆర్ నిధుల నుండి నూతన రోడ్లకు 25 కోట్ల నిధులు మంజూరు

**-తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

*కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

మంథని, కమాన్‌పూర్, కాటారం మండలాల గ్రామస్తులు నూతన రోడ్లకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మంథని నియోజకవర్గంలోని, పిడబ్ల్యూడి రోడ్ టు ఎల్ మడుగు వయ ఖానాపూర్, కమాన్‌పూర్ టు పెంచికల్ పేట, రాజాపూర్ టు మంగపేట (కమాన్‌పూర్), దామెరకుంట టు మానేరు (అరేంద), ఒడిపిలవంచ టు గూడూరు, గుండ్రాత్‌పల్లి టు ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్, పిడబ్ల్యూడి టు ధన్వాడ వయ బూడిదిపల్లి (సిఆర్ఆర్) కింద 25 కోట్ల నిధులు మంజూరు పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామం వద్ద పిడబ్ల్యూడి రోడ్ నుండి ఎల్ మడుగు వరకు వయా ఖానాపూర్ 5 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు కొరకు 7 కోట్ల నిధులు కమాన్‌పూర్ మండలంలోని కమాన్‌పూర్ నుండి పెంచికల్‌పేట వరకు రోడ్డు వెడల్పు మూడు కిలోమీటర్లకు 4 కోట్ల నిధులు, రాజాపూర్ బ్రిడ్జి అండ్ రోడ్డు కోసం రాజాపూర్ నుండి మంగపేట (కమాన్‌పూర్) వరకు 3 కోట్ల ఐదు లక్షలు నిధులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం లోని ఒడిపిలవంచ గ్రామంలో ఒడిపిలవంచ నుండి గూడూరు వరకు రోడ్డు కొరకు 2.5 కిలోమీటర్లకు 3 కోట్ల నిధులు గుండ్రాత్‌పల్లి గ్రామం నుండి గుండ్రాత్ పల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ 2 కిలోమీటర్లు 2 కోట్ల నిధులు, పిడబ్ల్యూడి రోడ్డు టూ3 దామరకుంట నుండి మానేరు(ఆరేంద) వరకు 2 కిలోమీటర్లు 2 కోట్ల నిధులు, పిడబ్ల్యూడి రోడ్డు నుండి ధన్వాడ



గ్రామం వయా బూడిదిపల్లి వరకు 3.7 కిలోమీటర్ల రోడ్డూ 3 కోట్ల 95 లక్షలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగా తెలంగాణ ఐటీ మరియు పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో ఈ రోజు సిఆర్ఆర్ నుండి మంథని నియోజవర్గానికి 25 కోట్ల రూపాయల నిధులు పై రోడ్డుకు మంజూరు కావడం జరిగింది, మంథని, కమాన్‌పూర్, కాటారం మండలాలకు రోడ్లకు నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని మంథని, కమాన్‌పూర్, కాటారం మండల మరియు ఖానాపూర్, పెంచికల్ పేట, కమాన్పూర్, రాజాపూర్, దామెరకుంట, గంగ్రాత్‌పల్లి, ఒడిపిలవంచ, గూడూరు, ధన్వాడ ఇతర గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.




## ఎల్ఆర్ఎస్ సర్వే పనులను పర్యవేక్షించిన డిఎల్‌పిఓ

*కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ సర్వే పనులను శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. సర్వే పనుల్లో సిబ్బంది ఏవిధంగా ముందుకు సాగాలో తదితర విషయాలపై సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో వారి వెంట మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, ఇరిగేషన్ ఏఈ రాజేశం, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ షఫీర్ ఖాన్, నాగరాజు, రాజశేఖర్, సురేష్, నవ్యశ్రీ, జ్యోష్ణ, లక్ష్మి, గంగాధర్, కుమారస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ దేవేందర్‌రెడ్డికి అతి ఉత్కృష్ట సేవ పథకం

*ప్రభాతవార్త- సుబేదారి:*



ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు పోలీసు శాఖలో ఇచ్చే అతి ఉత్కృష్ట సేవా పథకం హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డికి లభించింది. కరీంరగన్ జిల్లాకు చెందిన ఈయన 1996లో ఆర్. ఎస్ఐగా ఉద్యోగంలో చేరారు. త్వరలో సివిల్ ఎస్ఐగా కన్వర్షన్ అయ్యారు. పోలీస్ శాఖలో పలు పథకాలు అందుకున్న దేవేందర్‌రెడ్డి తాజాగా అతి ఉత్కృష్ట అవార్డుకు ఎంపిక కావడంతో పలువురు పోలీస్ అధికారులు అభినందించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*శాయంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



శాయంపేట మండల కేంద్రంలోని సీనియర్ జర్నలిస్టు గన్ను సంతోష్‌కుమార్ మాతృమూర్తి గన్ను ధనలక్ష్మి పరమపదించగా శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండలంలోని సాధనపల్లి, పత్తిపాక గ్రామాల జంగా సాంబలక్ష్మి, దామెర మల్లయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం శాయంపేట మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి, గుండె సంబంధిత ఆపరేషన్ కాగా విషయం తెలుసుకున్న గండ్ర వారి ఇంటికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మెతుకు తిరుపతిరెడ్డి, మారెపల్లి నందం, మైలారం మాజీ ఎంపిటిసి విజయ్‌కుమార్, అరికిల్ల ప్రసాద్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పసుల ప్రవీణ్‌కుమార్, కూతాటి రమేష్, కరన్‌బాబు, సుమన్ పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన రైతు నాయకులు

*పరకాల,ప్రభాతవార్త:*



పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా నూతన భాద్యతలు స్వీకరించిన చందుపట్ల రాజిరెడ్డికి రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అద్యక్షులు వరికెల కిషన్‌రావు, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు అన్ని రకాల సదుపాయలు కల్పించాలని అదేవిదంగా మార్కెట్ అభివృద్ధి పరచడంలో పాలకవర్గం మందు ఉండాలని కోరుతున్నట్టు తెలిపారు. వీరితో పాటు ఏఐటియుసి కార్మిక యూనియన్ అద్యక్షుడు లంకదాసరి అశోక్, రైతు రక్షణ సమితి నడికూడ మండల అద్యక్షుడు వాంకె రాజు కార్మికులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్ల దర్నా

*పరకాల,ప్రభాతవార్త:*

కొత్త పాలసీలపై ఏజెంట్ల కమిషన్‌లో కోత విదించడాన్ని నిరసిస్తూ ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుతో నిరసన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం స్తానిక ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద ఏజెంట్స్ అసోషియేషన్ ఆద్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేములపల్లి కుమారస్వామి మాట్లాడుతూ ఏజెంట్ల కమిషన్‌పై కోత విదించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజనీకాంత్ కోశాధికారి రవిందర్, నాయకులు లింగారావు, రాజన్న, కుమారస్వామి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం పరిశీలన

*భీమదేవరపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*



కొత్తకొండలోని అంగన్వాడి కేంద్రంను అడిషన్ కలెక్టర్ వెంకటాద్రి పరిశీలించారు. శుక్రవారం రోజున కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తల నిర్వహణ పిల్లల ఆరోగ్య పరిస్థితిని అందించే పోషకాలపై కాకుండా నిర్వహణ పిల్లల ఆరోగ్య పరిస్థితిని అందించే పోషకాలపై కాకుండా నిర్వహించే రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ సరిగా లేదని అడిషన్ కలెక్టర్ అగ్రహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ భవనంలో విద్యుత్‌తో పాటు సౌకర్యాలను పిల్లల కనిపించే పోషక పదార్థాలపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తానే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ అధికారులు ఎంపీడీవో వీరేశం డిటి సురేష్ నాయక్ ముల్కనూర్ కొత్తకొండ ఉప కేంద్ర పిహెచ్సి డాక్టర్స్ తో పాటు ఏఎన్ఎంలు అంగన్వాడి కార్యదకర్తలు సిబ్బంది పిల్లలు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో ఇసుక మధ్యానం మొరాం దందా

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

మండల కేంద్రం నుండి కాకుండా ఇతర గ్రామాల నుండి ఇసుక మొరం జోరుగా సాగుతుంది. ఎల్కతుర్తి శివారు ప్రాంతమైన హోసన్ పిర్త మండల పరిధి నుండి మండల కంఏద్రానికి మోరం ఇసుక రవాణా జోరుగా సాగుతున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. రాత్రి ఇసుకుల మధ్యానం మెరం దందా చేస్తూ ట్రాక్టర్‌తో వేగంగా వస్తూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్న క్రమములో బాట సారులకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా పర్యవసానంకు నాశనం కలిగిస్తూ ప్రభుత్వానికి నష్టం వాటిల్లోచున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని మీడియా ద్వారా ప్రజలు వివరించారు.

# రహదారుల నిర్మాణానికి రూ. 25 కోట్ల నిధుల మంజూరు...!

**-మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

మంథని నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణానికి గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకం కింద రూ. 25 కోట్లు మంజూరైనట్లు ఆర్థిక శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం–బూడిదపల్లి, గుండ్రాత్‌పల్లి–ఉట్లపల్లి, ఒడిపిలవంచ –గూడురు, దామెరకుంట– ఆరెంద, రాజాపూర్ న–మంగపేట, కమాన్‌పూర్ –పెంచికలపేట, ఖానాపూర్, ఎల్ మడుగు మధ్యలో ఉన్న రోడ్లకు



త్వరలో మహర్దశ రానుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది

**ప్రైవేటు మిల్లర్లకు ధాన్యం బోనస్ వర్తించదు**

**కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలోకే జమ**

**నాణ్యమైన ధాన్యానికి తరుగు విధానం వర్తించదు : అడిషనల్ కలెక్టర్ వెంకటాద్రి**

*భీమదేవరపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వ కొనుగోలు చేస్తుంది అని అడిషనల్ కలెక్టర్ వెంకటాద్రి అన్నారు. శుక్రవారం రోజున కొత్తకొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 150 కొనుగోలు కేంద్రాలని ప్రారంభిస్తామని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని తరుగు విధానం వర్తించదని అన్నారు. ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కాకుండా ప్రైవేట్ మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మితే ప్రభుత్వమిచ్చే బోనస్ వర్తించదని పేర్కొన్నారు. రైతులు ఎఫ్సీఐ నియమాల ప్రకారం మరీ దొడ్డు 33 సన్న రకాలను కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు. వరి కొనుగోలు కేంద్రాలు ఐకెపి అధికారులకు నిర్వహణకు రెండు రోజులు శిక్షణ జరిగిందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని రైతులకు ఇబ్బందులు



కలవకుండా సన్న రకాలను దొడ్డు రకాలను వేరు వేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాల్లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాల్లోకి జయ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగ పద్మజ, డిపిఎం ప్రకాష్, మార్కెటింగ్ అధికారి శ్రీనివాసరావు, ఏబీఎన్ దేవానంద్, ఏవో ఎల్ పద్మ, ఏఈఓ సుమలత, పంచాయతీ సెక్రెటరీ వేణుగోపాల్ రెడ్డి, సీసీలు వీవోలు కమిటీ సభ్యులు మండల ప్రతినిధులు అయినా చిట్టంపల్లి ఐలయ్య, పిడిశెట్టి కనకయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవి, సిద్దమల్ల కృష్ణ, కంకల సమ్మయ్య, పూదరి రవి, సింగం సమ్మయ్య, భాస్కర్ రెడ్డి, వెంకటేష, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## 25న పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



హనుమకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణకి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ప్రైవేటు జూనియర్ కళాశాలల అసోసియేషన్, డిగ్రీ కళాశాల అసోసియేషన్ బాద్యులు మాదాల సతీష్‌నారాయణ, జూనియర్ కళాశాల సత్యనారాయణరెడ్డి, షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్, కనిష్క డిగ్రీ కళాశాల వెంకట్, ఎన్ఆర్ఐ జూనియం కళాశాల రాజు, ఎస్ఎస్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ రమేష్ అలాగే పిడిఎస్‌యు పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు సున్నప్పారావు, పిడిఎస్‌యు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిళి వెంకటరెడ్డిలు పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎస్‌యు విద్యార్థి సంఘం విద్యార్థి సమస్యల పట్ల శాస్త్రీయ విద్య సాదన లక్ష్యంగా సమాజంలో జరుగుతున్న అన్యాయయాలకు వ్యతిరేకంగా క్రియాశీలకంగా ముందుండి పోరాడింది. అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం పాత్ర మరుపులేనిదన్నారు. విద్యార్థి సంఘాలు ఎప్పుడు విద్యార్థుల పక్షాన పోరాడుతాయన్నారు. విద్యార్థులను చైతన్యం చేయడంలో విద్యార్థి సంఘాల పాత్ర క్రియాశీలకంగా ఉంటుందన్నారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల్లో చేరడం వల్ల చదువుతో పాటు సమాజంలో జరిగే మంచి చెడులపై అవగాహన ఉంటుందన్నారు. అలాగే ఎప్పుడు విద్యార్థుల పక్షాన ఉండే పిడిఎస్‌యు 50 వసంతాలు పూర్తి చేస్తున్నందున అక్టోబర్ 25న జరిగే ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం గ్రౌండ్‌లో జరిగే పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు హన్మకొండజిల్లా అధ్యక్షులు బి.వంశీకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్‌నాయక్, భరత్, విశ్వ, ఆదిత్య, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పార ఒలంపిక్స్ కాంస్య పథకం విజేత దీప్తి జీవంజికి ఘనంగా సన్మానం

*పర్వతగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవంజి ఇటీవల జరిగిన పార ఒలంపిక్స్‌లో కాంస్య పథకం విజేతగా విజయం సాధించడంతో ఘనంగా సన్మానం శుక్రవారం మండలానికి చెందిన వివిధ పార్టీ నాయకులు దీప్తి నివాసంలో ఆమెకు శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియపరిచారు.రాబోయే రోజులలో కూడా ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆశభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మాజీ జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు చిన్నపెల్లి దేవేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

*పర్వతగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శుక్రవారం ఉదయం బాల్లె కుమారస్వామి(39)తన పొలానికి నీరు పారేయడం కొరకు బోర్ మోటారు ఆన్ చేస్తుండగా వైర్ కింద పడటంతో షాక్కుగురై మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరు.

## మాజీ డిప్యూటి మేయర్ ఎంబడి రవీందర్ మృతిపై ఎమ్మెల్యే సంతాపం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరంగల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటి మేయర్ ఎంబడి రవీందర్ అకాల మరణం పట్ల వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చూకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు**

*ప్రభాతవార్త- సుబేదారి:*

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని కడిపికొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన దేశంలోని ఏకైక ప్రభుత్వం మనదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాలు, రైతుల పక్షపాతి ప్రభుత్వం అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క రైతు కూడా ధాన్యం విషయంలో మోసపోకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చునని అన్నారు. రైతులకు ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్‌తో కలిసి తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500లను బోనస్ ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ విషయాన్ని



రైతులందరు గుర్తుంచుకోవాలన్నారు. సన్నరకం ధాన్యాన్ని ఎన్ని క్వింటాలు పడిస్తే అన్ని క్వింటాలును కొనేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రోడ్డు సన్నరకం ధాణ్యాలను కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రూ.25వేల కోట్ల నిధులను ప్రభుత్వం సమకూర్చిందని, రైతులు ధాన్యం అమ్మిన కొద్ది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఇందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తిమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యం అందుబాటులో ఉంటుందన్నారు. 9 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోచి వచ్చిన తర్వాత రూ.18వేల కోట్ల రుణమాఫీ చేసి ఇంకా మూడు నాలుగు నెలల్లో మరో రూ.12 కోట్లను అందించడానికి సిద్దంగా ఉందన్నారు. 43లక్షల మంది రైతులకు రూ.30వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.పంటల సాగుకు నాణ్యమైన కరెంటును ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీలైతే హాస్టల్‌ను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను వీలైతే సొంత డబ్బులను ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు ఆటలవైపు దృష్టి సారిస్తారని అన్నారు.

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...**

హనుమకొండ జిల్లాలోని ప్రతి మండలంలో శుక్రవారం ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వరికోతలకు హార్వెస్టర్ యంత్రాల కొరత లేకుండా ఉండేందుకు వాటి యజమానులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. వరి కోతలకు హార్వెస్లర్ల వినియోగంతో ఎలాంటి తరుగు లేకుండా వస్తుందని అన్నారు రైతులతో కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వేరువేరుగా సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ నుండి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి తెలుపు, నీలిరంగు టోకెన్లను ఇవ్వాలని ఏఈవోలను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి ఐతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, అనిత, రంజిత్, దర్గా, కాజీపేట పిఎసిఎస్ చైర్మన్ వనం రెడ్డి, డిసివో నీరజ, జిల్లా పౌరసఫరాల అధికారి ఉమారాణి, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

**జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన అడిషనల్ కలెక్టర్**
**ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌ను సన్మానించిన డీఎం**
**రైతులు, జిల్లాలోని రైస్ మిల్లర్స్ సంక్షేమానికి కృషి చేస్తా**
**జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్**

**ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా ఎన్నికైనా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీని మరియు డిస్ట్రిక్ట్ మేనేజర్ రాంపతిలను, డిఎస్ఓ సయ్యద్ ఫసల్ హుస్సేన్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కమిటీ అధ్యక్షునికి, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. సివిల్ సప్లై డిఎం నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌ను ములుగు సివిల్ సప్లై డీఎం రాంపతి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని రైతాంగం, జిల్లా రైస్ మిల్లర్స్ సంక్షేమానికి పాటుపడుతానని తెలిపారు. గతంలో మిల్లర్లు పడ్డ బాధలను తీరుస్తానని, అందరిని సమానంగా చూసుకుంటూ, బేధాభిప్రాయాలు



లేకుండా చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు, రైస్ మిల్లర్స్‌కు తన వంతుగా చేయూతనందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, మరియు ఆర్గనైజర్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి దేగల భద్రయ్య మరియు బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకోవాలి



**ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేది శ్రీపాల్ రెడ్డి**
**పీఆర్టీయు టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు వేం యాకుబ్ రెడ్డి**

**వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** టీచర్ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరుతూ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షులు అడిచర్ల రాజయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం జవహర్ నగర్ లో ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఫామ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఆర్టీయుటిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో సంఘాలకు అతీతంగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయు టిఎస్ కట్టుబడి ఉందని మరిన్ని సౌకర్యాలు ఉపాధ్యాయులకు కలగాలంటే నల్గొండ, వరంగల్, ఖమ్మం పీఆర్టీయుటీఎస్ అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని ఎమ్మెల్సీ గా గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరెందర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల కిషోర్ బాబు, టీజీఎంఎస్ ప్రిన్సిపాల్ క్రిష్ణ, మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా భారతీయ జనతా పార్టీ

**నరేంద్రమోడీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు**
**బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్**
**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**



**ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సేకరణ లో భాగంగా క్రియాశీల సభ్యత్వ ప్రముఖ్ భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై గ్రామంలో ఇంటింటా తిరిగి భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు చేయనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి దేశంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ దేశంలోనే ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ అని, ప్రతి ఒక్కరు పార్టీకి మద్దతుగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా నాయకులు నగరపు రమేష్, పత్తి నాగేశ్వర్ రావు, భూక్య సుధీర్, ప్రభు, శరత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికే కళాఉత్సవ్

**ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్**

**ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీయడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం కళాఉత్సవ్ పేరుతో కళా పోటీలను నిర్వహిస్తున్నామని ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ తెలిపారు. ములుగు మండల




స్థాయిలో శుక్రవారం నిర్వహించిన కళా ఉత్సవ్ 2024 పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 6 రకాల పోటీలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చూపించారని, ఎంపికైన వారు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చూపించి ములుగు జిల్లా పేరు నిలబెట్టాలని పాల్గొన్న వారికి తెలియజేశారు. పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం, కథలు చెప్పడం మొదలగు అంశాలలో విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారు రేపు అనగా 19 వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ ఈ. సూర్యనారాయణ, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె. మల్లారెడ్డి, ఎంఎన్ఓ వి. తిరుపతి న్యాయనిర్ణేతలుగా ఎమ్డీ. హమీద్, ప్రమీల, లవనిక, యూనీస్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నేడు వెంకటాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**



వెంకటాపూర్ మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా ఈ నెల 19వ తేదీన శనివారం ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటల వరకు 33 / 11 కెవి వెంకటాపూర్ ఉప కేంద్రం మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని వెంకటాపూర్ మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ పెరుమాండ్ల రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ రమేష్ తెలిపారు.

## నేడు పసరలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** పసర స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు మండల ఏఈ దేవ్‌సింగ్, పసర లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచంద్రయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పసర సబ్ స్టేషన్‌లోపసర టౌన్, కోట గడ్డ ఫీడర్,మొద్దులగూడెం, ప్రాజెక్టు నగర ఫీడర్‌లను బందేసి, విద్యుత్ లైన్‌ల మరమ్మత్తు పనులు చేయనుండటంతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఏజెన్సీలో పీసా గ్రామసభలకే అత్యున్నత అధికారం.. పూనెం సాయి

**గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మెమోరాండం**



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త :** ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పీసా గ్రామసభ తీర్మానంతో జరపాలని జిపిస్సి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వెంకటాపురం మండల తాసిల్దార్ లక్ష్మి రాజయ్యకి గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. పీసా గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలని మెమోరాండంలో పేర్కొన్నారు. అనంతరం పూనెం సాయి తాహసీల్దార్‌కి వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ సరైనది కాదన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ (342) ప్రకారంగా 1/70 చట్టాన్ని అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పీసా గ్రామ సభలకే ఉన్నాయన్నారు. అధికార యంత్రాంగం కూడా ఏ మాత్రం ఏజెన్సీ ప్రాంత చట్టాలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పనిచేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్కు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో 33 జీవో వర్తించదని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యత ఆదివాసి కుటుంబాలకి ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేసిందని, ఒక్క ఆదివాసి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదని ఆయన తెలిపారు. అదే తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని వ్యాఖ్యానించారు. ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేసే దిశగా పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఓటమి తప్పదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ పాల్గొన్నారు.

# మీడియా ముసుగులో అక్రమ దందా





**మూగ జీవాలను తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు**
**కారు, డీసీఎం వాహనం సీజ్**
**అక్రమాలకు పాల్పడితే ఎంతాటివారైనా ఉపేక్షించేది లేదు**
**ఎస్ఐ తాజుద్దీన్**

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** మీడియా చాటున ఎలాంటి అనుమతులు లేకుండా డీసీఎం వాహనంలో 22 మూగ జీవాలను తరలిస్తున్నటువంటి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని డిసిఎం వాహనంతోపాటు డిసిఎం వాహనానికి ఎస్కార్ట్‌గా ఉన్న కారును కూడా సీజ్ చేసినట్లు ఏటూర్‌నాగారం ఎస్ఐ తాజుద్దీన్ శుక్రవారం పత్రికలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారు జామున వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో డిసిఎం వాహనం అతివేగంగా రావడం, దాని వెనుకాల ఎస్కార్ట్ వాహనంగా కారు అతివేగంగా రావడం గమనించి తనిఖీ చేయగా అక్రమంగా మూగ జీవాలను తరలించడం గమనించామని తెలిపారు. ఈ అక్రమ రవాణాను మీడియా ముసుగులో కొనసాగిస్తున్నారని ఇందుకు ప్రధాన వ్యక్తి రిపోర్టర్ కన్నబోయిన శ్రీను తండ్రి కొమరయ్య వయస్సు :35 సం॥ అనే వ్యక్తి సెల్ షాపు నిర్వహణ చేస్తూ గత కొంత కాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాలను తరలిస్తూ అక్రమ రవాణా చేస్తున్నాడని తెపారు. రెండవ వ్యక్తి ఆత్కూరి రవీందర్ తండ్రి చిన్ని వయస్సు 29, మంగపేట మండలం, కమలాపురం, జైస్లావత్ కుమార్ తండ్రి వంస్త్రమ్ వయస్సు 24, ఏటూర్‌నాగారం మండలం, దొడ్ల కొత్తూరు గ్రామం, నాల్గవ వ్యక్తి కొడాలి కృష్ణ తండ్రి సారయ్య వయస్సు 34, ములుగు, జంగాలపల్లి గ్రామం వ్యక్తి, 5. ఉచిత శ్రీను తండ్రి కొమరయ్య వయస్సు 22 సంవత్సరాలు అనే వ్యక్తులు అక్రమ మూగజీవాలు తరలింపులో నింధితులు. వీరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. డిసిఎం టిఎస్ 12 విటి 4046, ఎస్కార్ట్ వాహనంగా ఉన్న కారు ఏపి 16 సిఎ 3656 నెంబర్ గల వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇక నుండి ములుగు జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు ఏటూర్‌నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మూగ జీవాలు, అక్రమ ఇసుక రవాణా, అసాంఘీక కార్యకలాపాలపై నిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని న్యిత్యం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. రాత్రి పూట గ్రామాల్లో సంచరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి వ్యక్తులైనా ఉ పేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

# పత్తాలేని... పంతులమ్మ..?

**నెలల తరబడి నుండి విధుల్లో లేని ఎస్జీటీ అధ్యాపకురాలు..?**
**కాంప్లెక్స్ హెచ్.ఎం మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం...?**
**జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినా విచారణ ఎందుకు లేదు..?**
**ఏ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి..?**
**నెలల తరబడి జీతం మంజూరు అయియ్యినట్టు గుసగుసలు**

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త** :కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఓ ఉపాధ్యాయురాలు విధుల్లో చేరినప్పటి నుండి విధులకు హాజరవ్వకుండా ఆమెకు లక్షల్లో జీతాలు మంజూరు అవుతున్నాయని పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఆ అధ్యాపకురాలు పాఠశాలకు రావడం లేదని ముప్పనపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు మండల విద్యాశాఖ అధికారికి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు లేవని ప్రధానమైన ఆరోపణ మండల విద్యాశాఖలో చక్కర్లు కొడుతుంది. అలాగే ముప్పనపల్లి ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరవ్వని అధ్యాపకురాలుపై విచారణ జరిపించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కూడా చర్యలు చేపట్టలేదని మండల జిల్లా విద్యాశాఖలో ప్రధానమైన ఆరోపణ వినబడుతుంది. అదేవిధంగా ఆ అధ్యాపకురాలు ఇప్పటివరకు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో, విధులకు హాజరవ్వకుండా నెలలతరబడి జీతాలు ఎలా మంజూరు అవుతున్నాయో అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారం వెనకాల ఎంతమంది మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు హస్తాలు ఉన్నాయో తెలియాల్సి ఉంది.

**పి. అనంతరం, ముప్పనపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు :**

ఎంపీపీ ఎస్ ముప్పనపల్లి పాఠశాలలో కృష్ణకుమారి అనే అధ్యాపకురాలు నాలుగు నెలల నుండి విధులకు హాజరవ్వడం లేదు. ఆ అధ్యాపకురాలు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో జీవితాలు ఎలా క్లైమ్ అవుతున్నాయో అనే అంశం నాకు తెలియాదు పూర్తి వివరాలు ఎంఈఓకు తెలుస్తాయి.

# కాటాపురం పశువుల ఆస్పత్రికి మోక్షమెప్పుడో....?

**20 ఏళ్లుగా పట్టించుకన్న నాధులే లేరు**
**వ్యాధులు ప్రబలితే సహాయక వైద్యులు రాజు, గోపాలమిత్రలే పెద్ద దిక్కు**
**ఆస్పత్రి భవనం శిథిలావసన్థకు చేరి కూలుతుంది**
**మండల సభ దృష్టికి సైతం ఎన్నో పఫాలుగా ఈ విషయం వెల్లడించాం**
**మండలంలోనే గ్రామం అతి పెద్దది .. ఆస్పృతి లేదు**

*తాడ్వాయి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:*

మండలంలోని కాటాపురంలో పశువుల ఆస్ప త్రికి మోక్షం ఎప్పుడని పలు గ్రామాల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. 20 ఏళ్ల కాలంగా ఆస్పత్రి భవనం ఉన్నపన్పటికీ దానికి మరమ్మతులు చేయకపోవడంతో గాలికి వదిలేశారు. పై కప్పు రేకులన్నీ పగిలిపోయాయి. వర్షపునీరంతా లోపలికి చేరి గదులన్నీ నాశమనమయ్యాయి. దీంతో ఆస్పత్రి భవనం వైపు చూసే వారే లేరు. కాటాపురం పరిధిలోని దామెరవాయి, పంబాపురం, నర్సాపురం, ఐలాపురం, గంగారం, రంగాపురం, భూపతిపురం గ్రామాల్లోని గిరిజనులకు ఒకక్కొ ఇంటికి 100 మేకలు, 50 పశువులు ఉంటాయి. భూపతిపురం గ్రామం చూస్తే చిన్న గ్రామం అయినప్పటికీ పశు సంపద ఎక్కువుగానే ఉంటుంది. ఇదే క్రమంలో గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని బంజర యల్లాపురంలో పశు సందప బాగా పెంచి పోశిస్తున్నారు. ఒకొక్క ఇంటికి ఆవుల దొడ్డి ఉంటుంది. ఊరు బయటనే పోడు భూముల్లో దొడ్డి కట్టి వదిలేస్తారు. ఈ విధంగా ఈ గ్రామంలో 2 వేల నుండి 2500 వరకు దుక్కిటెద్దులు, లేగ దూడలు, ఆవులు ఉంటాయి. ఈ విధంగా గిరిజన గ్రామాల్లో పశు సంపద అదికంగా ఉంటుంది. పశు సంపదకు వ్యాధులు ప్రబలితే పశువుల ఆస్పత్రి లేకపోవడంతో రైతులు విలవిలకొట్టుకుంటున్నారు. అంతే కాకుండా పశువుల ఆస్సత్రిలో డాక్టర్లు లేరు కాంపౌండర్ లేరు. సహాయక వైద్యుడు లేరు. ఈ ఆస్పత్రి విషయాన్నే మండల అభివృద్ధి అధికారులు గాలికి వదిలేశారు. ఇదిలా ఉండగా,, వర్షాకాలంలో ఏమైనా వ్యాధులు ప్రబలితే మండల కేంద్రానికి చెందిన సహాయ వైద్యులు రాజు, గోపాల మిత్ర అనే యువకుడు గ్రామాల్లోకి వెళ్లి పశువులకు వైద్యం చేసి వ్యాధుల భారి నుండి కాపాడుతారు. ప్రతి రోజు వీరిద్దరికి పశువైద్యం చేయడం నిత్య కృత్యంగా మారింది. 10 సంవత్సరాల కాలంగా గోపాల మిత్రా అనే యువకుడు పశువుల వైద్యం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. మండల సభలో సైతం ఈ విషయం చర్చకు వచ్చింది. అప్పటి కో ఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్ , ఎంపిటిసిలు ఈ విషయంపై అధికారులను నిలదీశారు. ఎంపిడివో కానీ, తహసీల్దార్ కానీ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

## ఆర్ట్సకళాశాలలో అంతర్ కళాశాలల క్రీడాపోటీలకు ఏర్పాట్లు పూర్తి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారంనుంచి సోమవారం వరకు నిర్వహించే కేయూ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌జిల్లాల డిగ్రీ కళాశాలల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అంతర్ కళాశాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తెలిపారు.




## రోడ్డు మరమ్మత్తు పనులు చేపడుతున్న ఏటూరునాగారం పోలీసులు

*ఏటూరునాగారం రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ నుండి ఐటిడియే కార్యాలయం మూల మలుపుల వరకు జాతీయ ప్రధాన రహదారి అధ్వానంగా గుంతల మయంగా మారడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో, అద్వానంగా గుంతల అమాయమైన రోడ్డు మరమ్మత్తు పనులు కంకరతో గుంతలు పూడ్చి వేసి ఏటూరునాగారం పోలీసులు మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా ఉంచడం కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికి చాలాసార్లు రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఇట్టి గుంతలను పూడ్చడం జరిగింది. పోలీసు వారి సేవలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ ఉత్సవ్ మండల స్థాయి డాన్స్ పోటీలలో రామన్నగూడెం జెడ్పిహెచ్ఎస్‌కు మొదటి స్థానం

*ఏటూరునాగారం రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*




కళా ఉత్సవ్ మండల స్థాయి డాన్స్ పోటీలలో జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెంనకు చెందిన శ్రీ లావ్యా అండ్ టీం గ్రూపు పర్ఫామెన్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఏటూరునాగారం మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. దీనికి డాన్స్ మాస్టర్ కోడి వెంకట్ మరియు ప్రధానోపాధ్యాయులు మల్లయ్య మండల విద్యాశాఖ అధికారి అభినందనలు తెలియజేస్తూ, జిల్లా స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని తెలియజేయడం జరిగింది. దీనికి ఎంపిక కావడం గర్వకారణమని తెలియజేయడం జరిగింది. దీనికి న్యాయ నిర్ణేతలుగా కోడి వెంకట్, రంజిత్ కుమార్ మరియు వీరభద్రం అభినందనలు తెలియజేశారు. దీనికి జిల్లా స్థాయిలో ఉన్నటువంటి కళాకారులు బాలాజీ రవి జడ్పీ హెచ్ ఎస్ ఏటూరునాగారం ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ క్యాడేట్స్‌కు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త** :యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్‌కాడేట్స్ సాయిలక్ష్మణ్, శ్రీనివాసరావు, శివరాజ్, సాయిచరణ్, హారిక బెంగుళూరులో జరిగిన ఆల్ ఇండియా వాయు సైనిక్ శిబిరంకు హాజరైనందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి అభినందించి భవిష్యత్‌లో భారతీయ వాయుసైనిక్ లో చేరి దేశంకోసం సేవచేయుటకు సిద్ధంగా ఉండాలని, దేశ సమగ్రతకు పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ అధికారి ఫ్లయింగ్ ఆఫీసర్ డా.బి.ప్రసాద్ పాల్గొన్నారు.

# టియుడబ్ల్యుజె, ఐజెయు ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల దరఖాస్తు పత్రం ఆవిష్కరణ

## అధ్యక్షులు శ్రీరాం రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గా ప్రసాద్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త

వరంగల్ జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపునకుగాను ప్రొపోజల్ దరఖాస్తు పత్రాన్ని వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట టియుడబ్ల్యుజె, ఐజెయు నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐజెయు అధ్యక్షులు రామచందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం టియుడబ్ల్యుజె, ఐజెయు జిల్లా శాఖ పక్షాన మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం వరంగల్‌లో వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇండ్లస్థలాలకు సంబంధించి పూర్తి వివరాలు కోరుతూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. కింద తెలిపిన ఫార్మాట్‌లో అప్లికేషన్ పూర్తి చేసి శుక్రవారం నుంచి 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్‌కు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్‌క్లబ్ ఇసి మెంబర్ విజయరాజ్, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ వెంకన్న, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్ల అశోక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అడెపు సాగర్, ఐజెయు జిల్లా నాయకులు శ్రీధర్, బాలాజీ నాయక్, గజ్జి సురేష్, అజయ్, వెంకన్న, ఈధ శ్రీనాథ్, సతీష్ కుమార్, ఆమీర్, శంకర్, కృష్ణ, శ్రీనివాస్ బాబర్ శ్యామ్, పంచకం నర్సయ్య, రాజు, ముమెన్, గణేష్, వలిశెట్టి మురళీ, కృష్ణ ప్రసాద్, రమేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ డిప్యూటీ మేయర్‌కు ఘన నివాళులు

## సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ అకాల మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా గ్రేటర్ వరంగల్ మాజీ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, వరంగల్ పట్టణ సంఘం అధ్యక్షులు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్‌తో పలువురు ప్రముఖులు ఎంబాడి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్యవైశ్య సంఘం, భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త టి.వీరన్న, సోల విజయ్, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నేరం

## ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు పి.వెంకన్న

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త




మానవ అక్రమ రవాణా హీనమైన నేరమని ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు, ఎహెచ్‌టియు వరంగల్ పోలీసు కమిషనరేట్ పి.వెంకన్న అన్నారు. వరంగల్ నగరంలోని కృష్ణాకాలనీలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికలు, మహిళలపై జరుగుతున్న మానవ అక్రమ రవాణా, అవయవాల అక్రమ రవాణా, సైబర్ క్రైమ్, లైంగిక వేధింపులు, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ అంశాలపై 1098, 100,1930 టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శరద్మతి, సిడబ్ల్యుసి మెంబర్ మధుకుమార్, డిసిపిఒ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవళిక, అధ్యాపకులు శ్రీనివాస్ శర్మ, హేమలత, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాల మోత

నడికూడ,(ప్రభాతవార్త:

ప్రైవేటు స్కూళ్లలోకి వెళ్తున్న విద్యార్థులు పుస్తకాల బరువును మోయలేకపోతున్నారు. పుస్తకాల బ్యాగును మోసుకుంటూ నానా అవస్థలు పడుతూ విద్యార్థులు స్కూల్‌కి వెళ్తున్నారు. నడికూడ మండల గ్రామీణ ప్రాంతాల నుండి పరకాల పట్టణం, హన్మకొండలోని ప్రైవేటు స్కూళ్లకు వెళ్తున్న వారు పుస్తకాల బ్యాగును మోసుకుంటూ ఇంటి నుండి స్కూల్ వ్యాన్ వరకు వచ్చి వ్యాన్ వచ్చే వరకు బ్యాగ్‌ను బుజాన మోస్తూనే ఉంటారు. వారి శక్తికి మించి బరువును మోస్తున్నారని కొందరు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇది వారి ఎదుగుదలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. కొన్ని ప్రైవేటు స్కూళ్లల్లో వారే పుస్తకాలు విక్రయించడం స్కూల్‌కు సంబంధించి పలు రకాల మెటీరియల్స్ ఉండడం అవన్ని కొనడంతో విద్యార్థులకు పుస్తకాల బరువు ఎక్కువవుతుంది. విద్యార్థులు 1వ తరగతి నుండే వారి శక్తికి మించి బ్యాగుల బరువు మోయవల్సిన పరిస్థితి వస్తుంది. కనీసం స్కూళ్లలో తరగతి గదిలో విద్యార్థులకు సపరేట్ డెస్క్‌లు లాంటివి ఉంటే కొన్ని పుస్తకాలు డెస్క్‌లో పెట్టుకుని మిగతావి ఇంటికి తీసుకెళ్లేవారని దీంతో కొంత బరువు తగ్గుతుందని కొందరు తల్లి దండ్రులు అభిప్రాయపడుతున్నారు. కాని ఏ ఒక్క స్కూల్స్‌లో ఇలాంటివి లేవు. విద్యాశాఖ అధికారులు పట్టించుకొని ప్రైవేటు స్కూల్స్‌పై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు కళల్లో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :

విద్యార్థులు చదువుతోపాటు కళల్లో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఏకశిల ఉపాధ్యాయ విద్యా కళాశాలలో జిల్లాస్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాముతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కళా ఉత్సవ్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటేనే భవిష్యత్‌లో అనేక రకాల అవకాశాలు లభిస్తాయని ఈసందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు కళల్లోకూడా రాణించడంపట్ల కమ్యునికేషన్ స్కిల్స్ పెరుగుతాయని, ఇవి చాలా ముఖ్యమని తెలిపారు. విద్యార్థి దశ చాలా ప్రాధాన్యతతో కూడుకున్నదని, తమ కళలను సృజనాత్మకతను ప్రదర్శించేందుకు విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు మంచి వేదిక అని తెలిపారు. గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్, విజువల్ ఆర్ట్స్, సాంప్రదాయక కథ చెప్పడం మొదలగు విభాగాలలో మండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన వారు జిల్లాస్థాయిలో పాల్గొంటారు. జిల్లాస్థాయి విజేతలు అయిన విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో నవంబరు 12తేదీలలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, డీసీ ఈబీ కార్యదర్శి చంద్రభాను, న్యాయ నిర్ణేతలుగా మల్లికార్జున్, వీరంజని, డీసీ ఈబీ సహాయ కార్యదర్శి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీచేసిన డీటీడీఓ

జనగాము టౌన్, అక్టోబరు 18 (ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం జనగామ, హన్మకొండ డీటీడీఓ ప్రేమకళ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రేమకళ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధ వహించి పదవ తరగతిలో టెన్ జీపీఏ సాధించాలని, క్రమశిక్షణ కలిగి ఉంటూ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుతీసుకరావాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలుసూచనలు, సలహాలు అందచేశారు. అదేవిధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెనూప్రకారం ఆహార పదార్థాలు అందించాలని, ఎలాంటి అనారోగ్యసమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల భోజనవిషయమై వంట మనుషులకు తగుసూచనలు చేస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని వారిని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వాసు, రతన్‌సింగ్, సరోజన, రాజయ్య, వీరన్న, స్వరూప, సారయ్య, పరమేశ్వర్, ఏఎన్ఎం స్వాతి, హెచ్‌డబ్ల్యుఓ హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ వేలం వాయిదా

*పాలకుర్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అభిషేకం, వాహనపూజ సామాగ్రి మినహాయించి తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం శుక్రవారం సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం, నల్గొండలో నిర్వహించగా సరైన పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 25న శుక్రవారం ఉదయం 11గంటలకు ఆర్‌జేసీ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో హైదరాబాద్‌లో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు ఈనెల 24న సాయంత్రం 5గంటల లోపు ఆలయం బుకింగ్ కార్యాలయంలో ఒకవేయి రూపాయలు చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందాలని కోరారు.

## బోనకొల్లూరుకు బీటీరోడ్డు మంజూరు చేయాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :*

బోనకొల్లూరుకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి బోనకొల్లూరు గ్రామప్రజలు, కాంగ్రెస్‌నాయకులు కలిసి బీటీ రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బీటీరోడ్డు మంజూరుకోసం కృషిచేస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రెసిడెంట్ నూకల బాల్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, బోనకొల్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు బోదాసు స్వామి, బద్దిపడిగ బాల్‌రెడ్డి, చేర్యాల పెద్ద నర్సింహులు, దయ్యాల కొండయ్య, సొప్పరిరాజు, చిక్కుడు మల్లేశం, చిక్కుడు క్రిష్ణ, చిక్కుడు స్వామి, బియ్య యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీటీడీ ఆధ్వర్యంలో భగవద్గీత ఉపన్యాసం

*పాలకుర్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ప్రాతఃకాల సమయంలో వేకువజామున శ్రీరామదాసు పోతన భజన మండలి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇచ్చిన కార్యక్రమంలో మూడవరోజు భగవద్గీత ఉపన్యాసం సోమసత్యం ద్వారా తెలియచేశారు. సోమసత్యం, బొల్లం మల్లేశ్ ఆధ్వర్యంలో భజన సభ్యులు రామాలయంలో హరికీర్తనలతో మార్మోగింది. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ ప్రజల్లో భక్తిభావాలను పెంపొందించి సన్మార్గంలో తీసుకవెళ్లేలా తమ భజన మండలి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో సంకీర్తనలు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## 22న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

*జనగామ టౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త :*

ఈనెల 22న(మంగళవారం) జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించబడునని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి యం.మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీలో ప్లేస్‌మెంట్ కొరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, అర్హత, ఆసక్తి గల జనగామ జిల్లా, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూమ్‌లతోపాటు విద్యార్హతల సర్టిఫికెట్‌లతో జిరాక్స్ కాపీలతో ఉదయం 10.30గంటలకు జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎస్-8సమావేశపు గదిలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జె.గీత సెల్ నెంబర్ 7995430401 ను సంప్రదించాలన్నారు.

## మండలంలో ఘనంగా కొమరంభీం వర్ధంతి వేడుకలు

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో కొమరంభీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమరంభీం 84వ వర్ధంతి సందర్బంగా శుక్రవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం సమీపంలో గం కొమరంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సంఘం హక్కుల పరిరక్షకోసం కోసం సంఘం ఆద్వర్యంలో పోరాటాలు చేసి సాధించుకోవడం జరుగుతుందన్నారు. ఆదివాసీ చట్టాలను పకడ్బందిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు, తెలంగాణ ఆదివాసీ టీచర్స్ ఫెడరెషన్ రాష్ట్రబాధ్యులు మోకాళ్ళ రామచంద్రు, తోడేటి శ్రీనివాస్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఏటిఎఫ్ మండల అద్యక్షులు జబ్బా వీరస్వామి, ప్రధానకార్యదర్శి కబ్బాకుల వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ తాటిశివ, పట్టణ నాయకులు ఎట్టిరాందొర, పటేల్ తాటిరవి, గుమ్మడి మహేష్, తదితరులున్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్‌నాయకులు

*బచ్చన్నపేట, అక్టోబరు 18 ప్రభాతవార్త :*

బండనాగారం గ్రామం నుంచి కట్కూరు గ్రామం వరకు 5.5కి.మీ బీటి



రోడ్డును మంజూరు చేయించినందుకు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈకార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌నల్ల నాగుల శ్వేత వెంకన్న, పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, కోల్ల నర్సి రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చల్లసురేందర్‌రెడ్డి, ఇజ్జగిరి రాములు, గ్రామ కమిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చల్లరమేష్‌రెడ్డి, జంగిలిస్వామి, ఇజ్జగిరి నరేష్, ఆరేళ్ల భాస్కర్, ఇజ్జగిరి పరుశరాములు, ఎల్ల చంద్రారెడ్డి, బత్తిని సాయిబాబా, కాంగ్రెస్‌పార్టీ యూత్‌గండి సురేష్, ఇతర జిల్లాస్థాయిమండల స్థాయినాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఏవో విక్రమ్‌రావు

*తరిగొప్పుల, అక్టోబరు 18 ప్రభాతవార్త :*



తరిగొప్పుల వ్యవసాయ అధికారిగా పెచెట్టి మనో హిత్ విక్రమ్‌రావు శుక్ర ´వారం బాధ్యతలు స్వీక రించారు. తమ కార్యాలయంలో గల రికార్డులను పరిశీలించి భూసార, వ్యవసాయ పంటల వివరాలను ఏఈవోలను అడిగి తెలుసుకున్నారు. రైతులు వ్యవసాయ పం టల సాగులో సమస్యలు వచ్చినా త ´ వ ు ే స వ ల ు వినియోగించుకోవాలని కోరారు.

## ఆలస్యంగా చేప పిల్లల పంపిణిపై ఆగ్రహం..

### పరిమాణంపై నిలదీత..
### నాసిరకంపై మండిపాటు..
### ఎదుగుదలపై అనుమానం..
### కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే..
### 50శాతం మాత్రమే పంపిణి..

*ఇల్లెందు, అక్టోబర్ 18 ప్రభాతవార్త*

చెపల ఉత్తత్తిని పెంచడం, మత్స్యకారుల సామాజిక, ఆర్థిక స్థితిని మెకుగుపరచడం కోసం ప్రభుత్వం పూర్తి ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్నది. ప్రతి ఏడాది వర్షాకాలానికి ముందే చేప పిల్లల కోసం టెండర్లు పిలవాల్సి ఉంటుంది. అలా చేస్తేనే చెరువులు నిండి అదను వరకు చేప పిల్లల పంపిణి సాధ్యమవుతుంది. ఆలస్యమైతే చేప పిల్లలను చెరువుల్లో వదలడం సాధ్యం కాదనే విషయం అందరికి తెలిసిందే. ప్రతి ఏడాది మే నెలలో చేప పిల్లల సరఫరాకు సంబంధించిన టెండర్ల మొదలై..ముగిసేవి. కాంట్రాక్టర్లు కూడా సీజన్ మొదలయ్యేలోపూ చేప పిల్లలను జిల్లాలకు చేర్చి నిండిన చెరువుల్లో 100 శాతం ఉచితంగా వదలడంతో వాటి ఎదుగుదల బాగుండేది. కానీ అందుకు విరుద్ధంగా చేప పిల్లల పంపిణిలో తీవ్ర జాప్యం జరగడంతోపాటు నాసిరకం, జీరో సైజు చేప పిల్లలను పంపిణి చేయడంతో మత్స్య సహకార సంఘాల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

ఇల్లెందు మండలంలో సుమారు 56 కుంటలు, 6 పెద్ద చెరువులున్నాయి. వీటికి అవసరమైన 9,47,700ల చేప పిల్లలను పంపిణి చేయాల్సి ఉండగా ఈ సంవత్సరం 50శాతం అంటే 4,73,850 మాత్రమే ప్రభుత్వం పంపిణికి ఆదేశాలిచ్చింది. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఆ చేప పిల్లల పంపిణికి అధికారులు ఉపక్రమించారు. అయితే సీజన్ దాటిన తర్వాత చేప పిల్లలను చెరువుల్లో వదిలితే వాటి ఎదుగుదల సరిగ్గా ఉండదు. జూలై, ఆగస్టు మొదటి వారంలో చేప పిల్లల పెంపకాన్ని కుంటల్లో మొదలు పెట్టాల్సి ఉంటది. పెద్ద చెరువుల్లో అయితే ఆగస్టు, సెప్టెంబర్ రెండవ వారంలో చేప పిల్లలను వదిలితే ఎదుగుదల ఉంటుంది. అప్పుడే చేపల ఉత్పత్తి బాగా ఉంటుంది. లేదంటే ఏ రకమైనా చేపైనా సరే బరువు అంతంత మాత్రమే ఉంటుందని సంఘ సభ్యులు అంటున్నారు. అయితే ప్రభుత్వం ఆలస్యంగా చేప పిల్లల పంపిణికి శ్రీకారం చుట్టడంతో కాంట్రాక్టర్లు నాసిరకం చేప పిల్లలను మత్స్యకారులకు అంటగడుతున్నారని ఆరోపణలున్నాయి.

**మండిపడ్డ మత్స్య సహకార సంఘ సభ్యులు..**

ప్రభుత్వం ఈ ఏడాది 50శాతం మాత్రమే చేప పిల్లలను పంపిణి చేస్తున్న విషయం గాని, నాసిరంగా, పరిమాణం సరిగాలేని చేపలను ఇస్తున్న విషయంగాని తమకు ఎందుకు చెప్పలేదని అధికారులపై మందిపడ్డారు. ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయకుండా, అవగాహన కల్పించకుండా ఎందుకు పంపిణి చేసేందుకు వచ్చారని నిలదీశారు. ఇదే విషయం ముందుగా చెబితే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేవారిమని అన్నారు. ఇంత ఆలస్యంగా పంపిణి చేస్తే ఎలా చేపలు ఎదుగుతాయని ప్రశ్నించారు. కేవలం రెండు మూడు నెలల్లో చేప ఎదుగుదల ఉండకపోగా అదను వచ్చేనాటికి కప్పలు, కొంగలు చేప పిల్లలను తింటాయన్నారు. తాము పడ్డ కష్టమంతా వూడిదలో పన్నీరులా మిగులుతందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో తాము చేప పిల్లలను తీసుకెళ్లమని తెగేసి చెప్పారు. దీంతో ఉన్నతాధికారులకు ఫోన్ చేసి 50 శాతం నుండి 75శాతానికి పెంచి చేప పిల్లలను ఇస్తామని చెప్పడంతో అయిష్టాంగానే ఒప్పుకున్నారు.

**టెండర్‌లు ఆలస్యం కావడంతో..**

టెండర్లు ఈ ఏడాది జూలై నెలలో జరగడంతో చేప పిల్లల పంపిణిలో జాప్యం జరిగిందని మత్స్య శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి ఇంతియాజ్ తెలిపారు. సహకార సంఘ సభ్యుల అభ్యంతరాల మేరకు 50శాతమే ఇస్తున్న చేప పిల్లలను 75శాతానికి పెంచి ఇస్తున్నామని అన్నారు. సభ్యులు తెలిపిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# గ్రూప్ త్రీ పరీక్ష నిర్వహణకు ఎంపిక చేసిన కేంద్రాలను వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు ఎంపిక చేసిన కేంద్రాలను వెబ్సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ టిజిపిఎస్సీ కార్యాలయం టిజిపిఎస్సి చైర్మన్, సభ్యులు గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలను చర్చించారు. జిల్లా స్థాయిలో సన్నాహాలు, కేంద్రాలు ఏర్పాట్లు,




సెక్యూరిటీ, పరీక్షా విధానం మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఎస్పీ బోనాల కిషన్, ఆపరేషన్స్ డిఎస్పీ నారాయణ, పరీక్ష పర్యవేక్షణ కో ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో ఆర్డినేటర్ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం నేతలు**

గణపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నిధులు కేటాయిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. శుక్రవారం గణపురం నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం నాయకులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసి రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సొంత నిధులతో రూ. 20 లక్షల మంజూరు చేస్తానని గౌడ సంఘం నేతలకు హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్రకు గణపురం గౌడ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురంలో గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవి గౌడ్ ఉపాధ్యక్షుడు మండల రవికుమార్ కార్యవర్గ సభ్యులు పల్లె రమేష్ పల్లె సదయ్య పోశాల రాజయ్య రావుల అశోక్ అరెల్లి కుమార్ గౌడ్‌లతోపాటు మాజీ గౌడ సంఘం అధ్యక్షులు గౌరవ పెద్దమనుషులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షున్ని కలిసిన విజయగిరి సమ్మయ్య

**-బీసీ కులగననకు సహకరిచినందుకు కృతజ్ఞతలు**

మల్హార్‌రావు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు విజయగిరి సమ్మయ్య శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాదులని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజే శారు. కామారెడ్డి బీసీ డిక్లేషన్ అమలు చేస్తు జీవో 18 విడుదల చేసి బీసీ కుల గణనకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక సంస్థలో ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చే విధంగా సహకరించాలని కోవడం జరిగిందని సమ్మయ్య తెలిపారు.



## లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందేలా చూడాలి

**-ఫిర్యాదు చేసిన తహసిల్దార్ స్పందించికపోవడం విచారకరం**

**-యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు**

మల్హార్‌రావు, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల మరియు ఇతర గ్రామాలతో పేద ప్రజల కోసం ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లు భారీ అవకతవకలకు పాల్పడుతన్నట్లు యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు ఆరోపించారు. మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు బియ్యం కోసం షాపుల వద్దకు వెళ్తే సాంకేతిక సమస్య ఉందని ప్రజలకు తిప్పి పంపిస్తున్నారని అంతేకాకుండా బియ్యానికి బదులు నగదు లేదా ఇతర వస్తువులు అంటగడుతూ రేషన్ దుకాణాలను చిన్ననాటి కిరాణా దుకాణాలగా మార్చారని ఆరోపించారు. ఇట్టి విషయంపై పలుమార్లు మండల తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన ఎలాంటి విచారణ చర్యలు చేపట్టకపోవడంలో ఉన్న అంతర్యం ఏమిటని అక్కల బాపు ప్రశ్నించారు. పేదల బియ్యం అర్ధరాత్రి అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ఆయన అన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

మల్హార్‌రావు, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో యాదండ్ల గట్టయ్య (50) అనే రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామ శివారులో గల వ్యవసాయ పంటను అడవి పందుల బారీ నుండి రక్షించుకోవడం కోసం తను ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కంచకు అనుకోకుండా తగలడంతో రైతు గట్టయ్య శుక్రవారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్దనే మృతి చెందాడు. వివరాలు తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మునిరుగా విలపించారు. సమాచారం అందుకున్న కొయ్యూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు.

## నున్నా నారాయణ ఆశయాలబాటలో నడవాలి

గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:

సిపిఎంపార్టి సీనియర్ నాయకులు నున్నా నారాయణ ఆశయాల బాటలో నడవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పార్టి శ్రేణులను కోరారు. వర్ధంతి సందర్బంగా స్థానిక మంగపతిరావు భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉన్నత కుటుంబంలో పుట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతాలలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పార్టిసిద్దాంతాలను నమ్ముకొని నిబద్ధతతో తుదిశ్వాస వరకు పార్టి బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొన్ననాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అన్నారు. జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, గడ్డిపాటి రాజారావు, కందునూరి ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, తాళ్ళపల్లి రమా, చింత ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పైసా ఇస్తానే పని అనేది అవాస్తవం : శ్రీనివాస్ తహసిల్దార్ భూపాలపల్లి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త

భూపాలపల్లి తాసిల్దారన కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగి ఇష్టారాజ్యమనే సాయంకాల దినపత్రికలో ప్రచురితమైన వార్త అవాస్తమని భూపాలపల్లి తహసిల్దారన వై శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై సంబంధిత పొన్నం సరోజన పేరును పొన్నం సమ్మక్కగా మార్చుటకై తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ సెక్షన్ ఉద్యోగి 4వేల రూపాయలు తీసుకున్నాడని న్యూస్ సాయంకాల దినపత్రికలో ప్రచురితమైతే పొన్నం సారమ్మ కుమారుడు అయినటువంటి పొన్నం శ్రీనివాస్ మరియు బండి తిరుపతి, మామిళ్ల శ్రీనివాస్ అనేవారు భూపాలపల్లి తాసిల్దారన ముందర హాజరై పొన్నం సమ్మక్క పని నిమిత్తం తాసిల్దారన కార్యాలయంలో ఎవరికి కూడా ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని మరియు ఏ న్యూస్ ఛానల్‌ను మేము సంప్రదించలేదని న్యూస్లైల్ పత్రికలో వచ్చిన వార్తకు మాకు ఎలాంటి సంబంధం లేదని అది అంత అవాస్తమని పొన్నం సమ్మక్క కుమారులు తెలిపారు.

## కుటుంబ దాడి ఘటనలో ఐదుగురికి రిమాండ్

**-ఎస్ఐ రేఖ అశోక్**

గణపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

బుద్దారం గ్రామంలో గత మంగళవారం రాత్రి గంధం కుమారస్వామి, పరమేష్‌ల ఇండ్లపై విచక్షణారహితంగా దాడి చేసిన ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ శుక్రవారం తెలిపారు. రెండు కుటుంబాల మధ్య ఆస్తి తగాదా విషయమై ఈ దాడులు జరిగాయని జరిగిన సంఘటనపై పూర్తి విచారణ జరిపిన అనంతరం నిందితులను గుర్తించడం జరిగిందని ఎస్ఐ వివరించారు. కేసు నమోదు చేసి రిమాండ్కు పంపిన వారిలో గంధం నాగరాజు (నరేష్) మంజేల దేవేంద్రా, మంజేల రవి, వల్లెపు హరీష్, అలకుంట సురేశ్‌లు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్ఐ రేఖ అశోక్ హెచ్చరించారు.

## డీపీఎల్ - 9 విజేతలకు బహుమతులు అందజేత

కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ధన్వాడ ప్రీమియర్ లీగ్ తొమ్మిదవ సీజన్ ఫైనల్ మ్యాచ్లో ప్రథమ బహుమతి మహి 333 మరియు ద్వితీయ బహుమతి సాన్వి జట్లకి తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాక మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు ఆదేశాల మేరకు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీపన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడి వెంకట్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...డీపీఎల్-9 నిర్వహించిన నిర్వాహకలు ధన్వాడ యూత్ కాంగ్రెస్ నాయకులకి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అలాగే విజయం సాధించిన జట్లకి శుభాకాంక్షలు తెలుపి ఓటమి చెందిన జట్లు దిగులు చెందకుండా ఓటమే గెలుపుకు తొలిమెట్టులా భావించి ముందుకు సాగాలని తెలియజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మద్ధతు ధరలకే ధాన్యం కొనుగోలు

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

*మహబూబాబాద్,అక్టోబర్18,ప్రభాతవార్త:*

రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ మద్ధతు ధరలకే ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వానాకాలం 2024-25 వరిధాన్యం మద్ధతు ధర ఏగ్రేడ్ రకం రూ.2320, సాధారణ రకం రూ.2300, ప్రతి క్వింటాకు బోనస్ రూ.500అధనంగా సన్నరకం రూ.2820 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ యెడాదిలో జిల్లాలో ఐకెపి 64, పిఎసిఎస్ 153, జిసిసి 11, మెప్మా 2, డిఎఫ్‌పిసిఎల్ 3, ఏఎంసి 1 మొత్తం 234ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నేరుగా రైతు ఐరిస్ ద్వారా కొనుగోలు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్‌ఓ మరియన్న తదితరులు పాల్గొన్నారు.




# కల్తీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ**

*బయ్యారం,అక్టోబర్18,ప్రభాతవార్త:*



మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో మొక్కజొన్నతో పాటు వరి, పత్తి ప్రధానమైన పంటలని గిరిజనులు, గిరిజనేతరులు మొక్కజొన్న పంటలను విస్తృతంగా సేద్యం చేస్తారని దీన్ని ఆసరాగా చేసుకొని వ్యాపార వర్గాలు కల్తీ విత్తనాలు అంటగట్టి రైతులను నిలువునా మోసం చేశారని దసరు వ్యాపారస్తులను చర్యలు తీసుకోవాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట రైతులతో కలసి ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ వ్యాపారుల వద్ద వేలాది రూపాయలు వడ్డీకి తెచ్చి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. అతివృష్టి, అనావృష్టి వలన రైతులకు నష్టం వాటిల్లగా వ్యాపారులు కల్తీ విత్తనాలు విక్రయించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. వ్యాపారులు కల్తీ విత్తనాలు విక్రయిస్తుంటే రెవెన్యూ, వ్యవసాయ అధికారులు కనీసం చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే నకిలీ విత్తనాలు విక్రయించిన వ్యాపారులపై చర్యలు తీసుకొని అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నర్సింహ, నాయకులు నాగేశ్వర్‌రావు, మురళీకృష్ణ, బిక్షం, శ్రీధర్, రాకేష్, మధు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైలును సందర్శించిన డిఐజి సంపత్‌కుమార్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్18,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా సబ్‌జైలును శుక్రవారం తెలంగాణ జైళ్లశాఖ డిఐజి మాధారపు సంపత్‌కుమార్ సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వచ్చిన డిఐజిని వరంగల్ జిల్లా సబ్‌జైళ్ల అధికారి విజయ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఐజి జైలు అంతా కలియతిరిగి ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, జైల్లో అమలు చేస్తున్న పద్దతుల విషయాన్ని సబ్‌జైలర్ మల్లెల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జైల్లో పరిశుభ్రత, పచ్చటి వాతావరణం, ఖైదీల సంక్షేమం పట్ల డిఐజి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం డిఐజి సంపత్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జైలు ఉన్నతాధికారులు పట్టేం బిక్షపతి, సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, సదా నిరంజన్, సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీఢలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*



క్రీఢలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంచుతాయని, గ్రామీణ స్థాయిలో క్రీఢానైపుణ్యాలను వెలికితీసేందుకు గ్రామాలలో క్రీఢలను నిర్వహించి క్రీఢాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని మండలవిద్యాధికారి మంకిడి వీరభద్రరావు అన్నారు. శ్రీవేటవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని క్రీడాకారులను, కళాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలనే సదుద్దేశ్యంతో జాంకీరాజు మెమోరియల్ 32వ వార్షికోత్సవం సందర్భంగా బంజార యువజన సేవాసంఘం ఆద్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీవెంకటేశ్వరస్వామి మినిస్టేడియంలో నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఎంఈఓ వీరభద్రరావు సంఘం వ్యవస్థాపకులు, రిటైర్డ్ రైల్వే ఉన్నతాధికారి, ఆలయకమిటి మాజీచైర్మన్ భూక్య కస్నానాయక్, కమిటి సభ్యులు,లతో కలిసి ముందుగా క్రీడాజ్యోతిని వెలింగించి క్రీఢలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామస్థాయిలో నిర్వహించే క్రీఢలను వినియోగించుకొని తమనైపుణ్యాన్ని పెంపొందిచుకోవాలని సూచించారు. క్రీఢాపోటీలతో గ్రామాల, క్రీఢాకారుల మద్య స్నేహభావం, పెంపొందించుకోవాల్సిన క్రీఢానైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. క్రీఢాకారులను ప్రోత్సహించేందుకు ప్రతియేటా క్రీఢలను నిర్వహించడం, ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. క్రీఢాపోటీలలో నాలుగు జిల్లాలు మానుకోట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాలకు సంబందించిన టీంల క్రీఢాకారులు తలపడనున్నారన్నారని సంఘం అద్యక్షులు భూక్యరాంసింగ్ తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం అద్యక్షులు భూక్య రాంసింగ్, భూక్య రమేష్, మాళోత్ శాంతికుమార్, భూక్య.హరినాయక్, భీముడు, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, చిలకబాబు, భూక్య నాగేశ్వరావు, మాజీఎంపిపి లాల్‌నాయక్, రాముగౌడ్, మల్లిబాబు, హెచ్ఎం రామచంద్రు, పిఈటీలు, పిడిలు, క్రీఢాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి సంఘాలకు నోటీసులు అందజేత

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*



స్త్రీనిదిలో బకాయి పడిన సంఘాలకు స్త్రీనిధి రిజినల్ మేనేజర్ ఎస్ మధుసూదన్ ఆద్వర్యంలో శుక్రవారం నోటీసులు జారిచేశారు. గార్ల జీవంచిపల్లిలోని స్త్రీనిధిలో బకాయిపడిన సంఘాలను సందర్శించి నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నోటీసులు జారిఆయన సంఘాల సభ్యులు బకాయిపడిన సొమ్మును వాయిదా ప్రకారం చెల్లించాలని ఆదేశించారు. లేనియెడలా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్త్రీనిధి మేనేజర్ మారుతి, సిసి లక్‌పతి, మండల మేనేజర్ రవి, గ్రామసంఘం సహాయకురాలు సునిత, గ్రామసంఘం అద్యక్షురాలు కృష్ణవేణి, తదితరులున్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

# మేఘ గర్జన సభను జయప్రదం చేయాలి

**-పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్18,ప్రభాతవార్త:*




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్ధి సంఘం పిడిఎస్‌యు 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అక్టోబర్ 21న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మేఘ గర్జన సభను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవెందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంబందిత గొడపత్రికను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్‌యు 50వసంతాల ప్రయాణంలో శ్రాస్తీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపనే లక్ష్యంగా పోరాటాలను నిర్వహిస్తూ విద్యారంగంలో మౌళిక వసతుల కల్పనకై ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాదించిందన్నారు. అదేవిధంగా ఈ నెల 25న వరంగల్ ఆర్ట్స్ కళాశాలలో స్ఫూర్తి సభలను నిర్వహిస్తున్నామని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్, నవీన్, భరత్, రామారావు, ఝాన్సీ, ప్రవళిక, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాది నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-డాక్టర్ జి.రవినాయక్**

*మరిపెడ,అక్టోబర్18,ప్రభాతవార్త:*



క్షయవ్యాదిని నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లైతే క్షయవ్యాదిని శాశ్వతంగా దూరం చేయవచ్చని హెచ్‌పిసి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో 44మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి శాంపిళ్లను జిల్లా కేంద్రానికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు జ్వరం, దగ్గు, జలుబు రాగానే వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. సాధారణ దగ్గు, జ్వరం తొందరగానే నయం అవుతుందని టిబి వ్యాది సోకిన వారికి వచ్చిన జ్వరం, దగ్గు తొందరగా తగ్గదన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించుకొని తొలుత మెడిసిన్ వాడినట్లైతే తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. టిబి సోకిన వారికి ప్రభుత్వం నుండి రూ.500పారితోషికం ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుదర్శన్, ఆచార్యులు, ల్యాబ్ టెక్నిషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి డిగ్రీ అడ్మిషన్ల గడువు పెంపు

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి డిగ్రీ బిఏ, బికాం, బిఎస్సి కోర్సులలో అడ్మిషన్లకు గడువు ఈనెల30వ తేది వరకు పొడిగించినట్లు గార్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ఒక పత్రికా ప్రకటనలో పెర్కొన్నారు. గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీసెంటర్ 211లో ప్రవేశం పొందగోరు విద్యార్థులు మీసేవా కేంద్రంలో ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకొని ధరఖాస్తు ఫారం, ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఒక జత జీరాక్సు సెట్‌ను తీసుకొని స్టడీసెంటర్‌లో సంప్రదించి వెరిఫికేషన్ చేసుకోగలరని సూచించారు. పూర్తి వివరాలకు 7382929811 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ పెర్కొన్నారు.

# పార్టీ అందరిది,కొత్తపాత అనే తేడా లెందుకూ..?

**మెజారిటీ 50వేల వచ్చిందంటే**

**అందరి కృషితోనే**

**విచక్షణ,మతిస్థిమితం**

**కోల్పోయి మాట్లాడుతున్నారు**

*నెల్లికుదురు,అక్టోబర్ 18,ప్రభాతవార్త*



కాంగ్రేస్ పార్టీ అంటేనే అందరిని కలుపుకుపాయే పార్టీ అని,అంతే కానీ కాంగ్రేస్ పార్టీ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి ప్రెస్‌మీట్లో మాట్లాడిన విధంగా కొత్త,పాత నాయకులు,అముగ్గురే చేస్తున్నారు, ఉరికిస్తాం, బట్టలూడదీస్తాం, అనడంతో పాటు ఎమ్మెల్యే డా.మురళినాయక్‌పై మాట్లాడిన పదజాలాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, గురువారం మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ పెట్టి పార్టీనాయకులపై వ్యక్తిగతంగా,పార్టీ పరంగా, ఎమ్మెల్యేపై అవాక్కులు,చవాక్కులు పెలిన నాయకుల్లారా మరోసారి ఈలాంటి సంఘనటలు పునరావృతం అయితే ఊరుకోమని మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాద్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌లు హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో వందలాది మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...గతంలో మండలంలో కాంగ్రేస్ పార్టీనుండి నిలపడటానికి నాయకులు లేని పరిస్థితుల్లో పక్కపార్టీల నుండి కాంగ్రేస్ పార్టీపై ప్రేమ,సౌమ్యుడు మురళినాయక్‌ను మద్దతు ఇవ్వాలని వేలాదిమంది నాయకులు,కార్యకర్తలు జనసముద్రంలా కాంగ్రేస్‌పార్టీలో చేరితెనే నాడు నేటి స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ గెలుపుకు మండలంలో మెజారిటీ 50వేల వచ్చిందంటే అందరి కృషితోనే సాద్యమైందన్నారు.అంతేకానీ ఏఒక్కరి వల్లనో ఈ భారీ మెజారిటీ సాధ్యం కాదన్నారు.గెలుపుకు కొత్తపాత లేదుకానీ, గెలిపించిన తరువాత కొత్త,పాత వారు అనే పదం మీరు వాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గుర్తుంచుకొండి పార్టీలో కొత్త,పాత అనే విదానం మానుకొండి,నేను అనే ఆహం భావాన్ని మరిచి మనం,మనందరం అనే పదాలతో ముందుకు నడువాలి అంతేకానీ నేను గొప్ప,ఊర్లోకి రానివ్వం,తిరగనివ్వం అంటే మీ ఉద్దేశ్యం ఏమిటో ప్రజలకు అర్దమౌతుందన్నారు. మేము పార్టీలో గత 30సంవత్సరాలుగా కొనసాగుతున్నామని,నిన్న మొన్న వచ్చినా మీరా మమ్మల్నీ ప్రశ్నించేదని చమత్కరించారు .మానుకోట ఎమ్మెల్యేగా టికెట్ డా.మురళినాయక్ వచ్చినప్పుడు మొదటిసారిగా నెల్లికుదురు భస్టాండ్ అంబేడ్కర్ సెంటర్లో అంబేడ్కర్‌కు పూలమాలలు వేసి,ఉప్పెనలా,ఓ ప్రభంజనంలా కదిలివచ్చిన ప్రజలకు మురళినాయక్ అభివాదం చెప్తుంటే మొఖం చాటేసి ఇంట్లో దాక్కున్న మీరు,ప్రస్తుత ఎమ్మెల్యే డా.మురళినాయక్ దగ్గరకు రాలేక తప్పుకు తిరుగుతున్నది నిజం కాద అన్నారు? మీము ఎప్పుడైనా వ్యక్తిగతంగా మీమ్మల్ని వద్దు అన్నామా,తిరుగొద్దు అన్నామా? మీరు కలిసివస్తే మేము కలుపుకుపోయ్యే వాళ్ళం,అంతేకాని మీరు వర్గాలు చేసుకుంటూ నీతులు మాట్లాడటం సరికాదని సూచించారు.మాకు వర్గాలు లేవ్,కొత్తపాత లేదు,పార్టీ బలోపేతం,కార్యకర్తల కష్టాల్లో అండగా ఉండటం కాంగ్రేస్ పార్టీకి సైనికుల్లా పనిచేయడమే మా ముందున్న కర్తవ్యం,లక్ష్యం అన్నారు.మీరు మీ ఇకనుండైనా వైఖరిని మార్చుకుని అందరితో కలిసి,కలుపుకుపోయి పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడాలని,అంతేకానీ బేషాజాలతో ఎవ్వరు ఏమి సాధించలేరని హితవు పలికారు.పార్టీ కార్యకర్తకు అపదవస్తే ఎంపి వద్దకు,ఎమ్మెల్యే వద్దకు వెళ్తాడు,అంతేకాని మీరు ఎమ్మెల్యే వద్దకు రాకపోగా,పైనుండి ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేయోద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పులి వెంకన్న,మద్ది రాజేష్,సలుగు హన్మంతు,పట్నంశెట్టి నాగరాజు, యాకసాయిలు,పెరుమాండ్ల మల్లేషం,రావుల సతీష్,తూళ్ళ నరేందర్,వెలిశాల దేవేందర్‌రావు, మాజీ సర్పంచ్ బొమ్మెర అశోక్,కొప్పు శ్రీను, దేవేందర్ నాయక్,గౌస్ పాష, ప్రశాంత్‌లతోపాటు వందలాది మంది పాల్గోన్నారు.

## తొర్రూరు వార్త

## రాష్టస్థాయి సాంస్కృతిక పోటీలకు పవన్ ఎంపిక

*నెల్లికుదురు,అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెంది,మునిగలవీడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇసంపల్లి పవన్,ఇటీవల పాఠశాల విద్యాశాఖ జిల్లా స్దాయి సాంస్కృతిక పోటీలను నిర్వహించగా,డప్పు వాయిద్యం,పాటల కళారంగంలో జిల్లాలో ప్రథమ స్దానంలో నిలిచి,రాష్టస్దాయికి ఎంపికైయ్యారు.

## పెండింగ్ డిఏలను విడుదల చేయాలి

*తొర్రూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను రాష్ట ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు సుధాకరా చారి డిమాండ్ చేశారు,శుక్రవారం తొర్రూరు పట్టణంలోని హైస్కూల్లో టీచర్స్ ఎమ్మెల్సీ లో భాగంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయకపోవడం భాధాకరమన్నారు.అదేవిధంగా పిఆర్సి గడువు ముగిసిప్పటికి ఇప్పటివరకు కొత్త పిఆర్సి విధివిధానాలు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు,ఈ నెల 23న రాష్ట ప్రభుత్వం నిర్వహించే కేబినెట్ సమావేశంలో వెంటనే నాలుగు డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పిఆర్సిని వెంటనే అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్‌ఎం లక్ష్మినారాయణ, ఎస్ టియు నాయకులు తాండాల చంద్రప్రకాష్,చంద్రమౌళి,ప్రభాకర్ రావు,పోలోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఎమ్మెల్యేను అవమానపరిస్తే మా సత్తా చూపిస్తాం : ఎల్‌ఎచ్‌పిఎస్

*నెల్లికుదురు,అక్టోబర్ 18, ప్రభాతవార్త*



గిరిజన ఎమ్మెల్యేను అవమానపరిస్తే గిరిజనులుగా మా సత్తా చూపిస్తామని ఎల్‌ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు దేవేందర్‌నాయక్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో గిరిజన నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజల మద్దతుతో రాజ్యాంగ బద్దంగా మండలంలో 50వేల పైచిలుకు మేజారిటీ సాధించిన ఎమ్మెల్యేను తక్కువ చూపుతూ అవమాన పచ్చే విదంగా ఏకపదజాలంతో మాట్లాడిన అగ్రవర్ణనాయకునికి గిరిజనులు తప్పకుండా బుద్ధిచెప్తారన్నారు. వ్యక్తిగతమైనటువంటి ప్రయోజనాలకోసం స్వార్దపూరిత అవకశాల కోసం ఎమ్మెల్యేను దూషించడం సరికాదన్నారు.డబ్బుందనే ఆహాంకారంతొ మాట్లాడితే గిరిజనులు చూస్తు ఊరుకోరని,మా దమ్మేందో చూపిస్తామని హెచ్చరించారు. డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,ఎల్‌ఎచ్‌పిఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ కస్తూర్బా పాఠశాలను తనిఖీ

*చిన్నగూడూరు,అక్టోబర్18,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్స వ్‌టోప్పో ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అంతా కలియతిరుగుతూ తరగతి గదులను, భోజనశాలను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. వారి వెంట మండల అభివృద్ధి అధికారి రామారావు, తహశీల్దారు మహబూబ్‌అలీ, పాఠశాల ఎస్.ఓ లలిత తదితరులు పాల్గొన్నారు.


## నీటి సరఫరాలో అంతరాయం

*తొర్రూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త*

మరమ్మతుల నేపథ్యంలో నేడు మిషన్ భగీరథ నీటి సరఫరాలు అంతరాయం ఏర్పడనుందని మిషన్ భగీరథ ఎస్ ఈ ఏ సురేందర్ తెలిపారు.బొడ్లాడా గ్రామంలోని సంసు హౌస్ పరిధిలో ఉన్న ప్రధాన పైప్ లైన్ మరమ్మతు కారణంగా నెల్లికుదురు,దంతాల పెల్లి,తొర్రూరు, రాయపర్తి,పెద్దవంగర మండలాల కు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిపారు.ఈ మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు అసౌకర్యానికి సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

# ఎక్సైజ్ శాఖ వాహనాలను తీసివేయాలి

*తొర్రూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త*



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గ్రంథాలయం పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్‌శాఖ వాహనాలను తక్షణమే తీసివేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులె బొల్లం అశోక్ డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య ఆధ్వర ్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ కు అందజేశారు.అనంతరం అశోక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రాంథాలయం ముందు పార్కింగ్ స్థలంలో ఎక్సైజ్ శాఖ వారు పలు కేసులలో సీజ్ చేసిన వాహనాలను గ్రంథాలయం ముందు స్థలంలో పెట్డం వల్ల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులు వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ఎక్కడ వాహోనాలు నిలపాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అదే వారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లే దారి కావడం వల్ల ఇరుపక్కల వాహనాలు నిలపడంతో వాహనాలకు చలానాలు వేయడమే కాకుండా వాహోనాలను తీసుకువెళ్లి కేసులు పెడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రంథాలయం ముందు ఉన్న వాహనదారులకు గ్రంథాలయానికి వేచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.లేరియెడల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులను పట్టణంలోని ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.వినతి పత్రం తీసుకున్న కమిషనర్ స్పందించి మాట్లాడుతూ తక్షణమే ఆ వాహనాలు తీసివేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్,పెరుమాండ్ల మధుబాబు,కొంపెల్లి వెంకట్‌రెడ్డి,నిమ్మల సోమయ్య,శివరాత్రి యాకన్న,బీమా నాయక్, వీరభద్రం, పురుషోత్తం,మందపురి శ్యామ్,పాష తదితరులు పాల్గొన్నారు.

# రెండు మాసాల్లో పూర్తి రైతు రుణమాఫీ

**రెండు మాసాల్లో పూర్తి రైతు రుణమాఫీ**
**డిసెంబర్ 9న రూ.13వేల కోట్లు పంపిణి**
**గూడూరు బస్టాండ్ పరిశీలించిన ఎంపి బలరాంనాయక్**
**మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్లో ఎంపి**
**ప్రాంగణం సిసి చేసేందుకు హామీ**

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



రాష్ట్రంలో రైతు రుణమాఫీ కింద ఉన్న బకాయిలు రూ.13వేల కోట్లు డిసెంబర్ 9న సోనియా జన్మదినం సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ వెల్లడించారు. గూడూరు మండల కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీ నాయకులు ఎంపికి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సమస్యలపై పలువురు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. గూడూరు బస్టాండ్ ప్రాంగణం వర్షం పడితే పూర్తిగా బురదమయమైపోయి ప్రయాణీకులు నానా అవస్తలు పడాల్సి వస్తున్నదని, ప్రాంగణాన్ని సిసి చేయించాలని ఎంపికి విజ్ఞప్తి చేసిన క్రమంలో వెంటనే ఆయన ఈ విషయాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో నేరుగా చరవాణిలో మాట్లాడి పరిస్థితిని వివరించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వగా సిసి నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయ వివరాల నివేదికను అందజేస్తే నిధులు మంజూరు చేయడానికి మంత్రి సముఖత తెలిపారని ఎంపి బలరాంనాయక్ స్పష్టం చేసారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో కలిసి బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. బస్టాండ్‌లో వేచి ఉన్న మహిళా ప్రయాణీకులతో మాట్లాడిన ఎంపి ఉచిత బస్సు ప్రయాణంపై వారి అభిప్రాయాన్ని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ ఆర్థిక భారానికి వెరవకుండా ప్రభుత్వం అమలు చేస్తూ వస్తున్నదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కొరకు నెలకు రూ.6 వందల కోట్లు, గ్యాస్ సబ్సిడీ కొరకు రూ.10 కోట్లు, పెన్షన్ల కొరకు రూ.6వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదన్నారు. రైతు రుణమాఫీ కింద ఇప్పటికే ప్రభుత్వం రూ.18వేల కోట్లు విడుదల చేసిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ఆపకుండా అమలు చేయడం జరుగుతున్నదని, త్వరలో ఇందిరమ్మ ఇళ్లు కూడా ప్రభుత్వం మంజూరు చేసి ఒక్కో లబ్దిదారుడికి రూ.5లక్షల చొప్పున చెల్లించనుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా బిఆర్ఎస్ వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై నానా యాగీ చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారని, తమ ప్రభుత్వం ఇప్పుడు తిప్పలు పడాల్సి వస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వ్యవహారంపై నాయకులు ఎంపి దృష్టికి తీసుకుపోగా ఈ విషయంలో ఎమ్మెల్యే అందరికి న్యాయం చేస్తారన్న నమ్మకం తనకుందంటూ వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మైనారిటీసెల్ రాష్ట్ర నాయకుడు యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, అమరేందర్‌రెడ్డి, మల్లేష్, వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారిన మతోన్మాదం

*కేసముద్రం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*




భారతదేశ అభివృద్ధికి మతోన్మాదం గొడ్డలిపెట్టుగా మారిందని, ఫలితంగా ప్రపంచ దేశాల ముందు మన దేశం అవమానాలకు గురవుతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. కేసముద్రంలో శుక్రవారం జరిగిన సిపిఎం 6వ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలులో విఫలమైందన్నారు. దానిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో తమ ప్రాభవాన్ని కాపాడుకునేందుకు రామ మందిరాన్ని తెరపైకి తెచ్చారన్నారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చి వాటిపై రైతాంగం చేసిన అలుపెరుగని పోరాటాలతో రైతులకు క్షమాపణలు చెప్పి తప్పించుకున్నారన్నారు. పేదల సంక్షేమం మరచి కార్పోరేట్ కంపెనీలను బాగు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో వెనుకంజలో ఉందన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు సీనియర్ నాయకుడు పుట్ట ముత్తయ్య అరుణ పతాకాన్ని ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న, చాగంటి కిషన్, గొడిశాల వెంకన్న, వేల్పుగొండ సావిత్ర, సూరపు సోమయ్య, ఆకులరాజు, అలువాల వీరయ్య, మార్తినేని పాపారావు, బొబ్బాల యాకుబ్‌రెడ్డి, మోడెం వెంకటేశ్వర్లు, కావటి నర్సయ్య, తాడబోయిన శ్రీశైలం, జల్లె జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడాకారుడిని సన్మానించిన ఆటో జెఎసి

*కేసముద్రం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*




ఇటీవల జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించి అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన కేసముద్రం మండలానికి చెందిన ఆటో డ్రైవర్ కుమారుడు షేక్ షాహిద్‌ను ఆటో జెఎసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో జెఎసి అధ్యక్షుడు మంద రవికుమార్, జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి క్రీడాకారుడు షాహిద్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తోటి ఆటో డ్రైవర్ కుమారుడు అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఎదగడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడిగా ఉద్యమ కాలంలో పాల్గొన్న షాహిద్ తండ్రి ఆర్థికంగా ఎంతో నష్టపోయినప్పటికీ క్రీడల్లో కొడుకును ప్రోత్సహించిన తీరు అభినందనీయమన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పెట్టి ఆటోడ్రైవర్ల కడుపులు కొడుతున్నదన్నారు. పేదరికంలో ఉన్న షాహిద్ కుటుంబంపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడాకారుడిగా అతనికి ప్రభుత్వం తగిన సహాయసహకారాలు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని టిజిఎటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. గూడూరు మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిఓనం 3 స్థానంలో మరో జిఓ జారీ చేయాలని, వెంటనే పిఆర్‌సి ప్రకటించాలని, బకాయి ఉన్న 5 డిఎలను వెంటనే విడుదల చేయాలని, ఇడబ్ల్యుఎస్ చట్టాన్ని సవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిజిఎటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.




# అనారోగ్యంతో పంచాయతి కార్మికుడు మృతి

**పరామర్శించిన తహసిల్దార్, ఎంపిడిఓ**

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



గూడూరు మేజర్ గ్రామపంచాయతిలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి మీరాసాబ్ (41)అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందాడు. గత కొంత కాలంగా మధుమేహంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న మీరాసాబ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న తహసిల్దార్ (ప్రత్యేకాధికారి) స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు అతని ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అంత్యక్రియల ఖర్చుల కొరకు రూ.10 వేల నగదును మృతుడి భార్యకు అందజేసారు. అదేవిధంగా మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం, గ్రామపంచాయతి ఉద్యోగుల సంఘం నాయకులు, కార్యదర్శి భీమానాయక్, సిబ్బంది మీరాసాబ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల పంపిణి

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, షెపర్డ్ అండ్ బేరా సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని ఏపూరు గ్రామంలో శుక్రవారం న్యూట్రిషన్ కిట్లు పంపిణి చేసారు. ఏపూరు గ్రామంలో ఇటీవల పలు కుటుంబాలు విషజ్వరాల బారిన పడిన నేపథ్యంలో వారికి పోషకాహారం అందించేందుకు స్థానికుడు బానోతు రామన్న చొరవతో లయన్స్‌క్లబ్, షెపర్డ్ సొసైటీలు ఇంటింటికి ఈ న్యూట్రిషన్ కిట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ రొయ్యూరు సురేష్, సిఐ బానోతు కాశీరాం, బానోతు చంద, వాంకుడోతు చందులాల్, గోపినాథ్, ఈశ్వర్, సుధాకర్, భద్య, మల్లేషం, తరుణ్, సిద్ధు, రాకేష్, లోకేష్, భగత్‌సింగ్, అధ్యరాం పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణి

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని తీగలవేణి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పం పిణి చేసారు. ఈమేరకు శుక్ర ూఎారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు విద్యార్థులకు ఈ క్రీడా దుస్తులను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు క్రీడల్లో రాణించాలని, వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలో పాల్గొనేందుకు ప్రోత్సహించడమే తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పాటు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రహదారులపై ఇసుక లారీలను నిలిపితే కేసులు నమోదు చేయండి

**-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

**-వార్షిక తనిఖీలో భాగంగా వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**-గంజాయి రవాణా, గుడుంబా తయారీని పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి**

**-మావోయిస్టు కదలికలపై మరింత నిఘా పెంచాలి**

**-ఫిర్యాదుల పట్ల మార్యాదగా ప్రవర్తించాలి, వారికి కనీస సౌకర్యాలు కల్పించాలి**

*ములుగు జిల్లా క్రైం (వెంకటాపురం) ప్రభాతవార్త:*

వార్షిక తనిఖీల్లో భాగంగా వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తనిఖీ చేశారు. స్టేషన్ రిసెప్షన్‌లో గల రికార్డ్స్‌ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల నమోదు, వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క ఆర్టికల్స్,ఆయుధ సామాగ్రిని, సిబ్బంది యొక్క నైపుణ్యాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ వెంకటాపురం పోలీస్ స్టేషన్ చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు చత్తీస్‌ఘడ్‌తో అంతరాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున గంజాయి రవాణాపై ఎక్కువ దృష్టి సారించాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నందున ప్రజల భద్రతకై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రశీదు అందించాలని ఎఫ్ఐఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడిన, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది బాధ్యతతో కూడుకున్నదని



క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ కుమార్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు, శిక్షణ (ప్రొజేషనరీ) ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

**-టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని (టీఎస్‌పీఎస్‌సీ) తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఏసీపీ పార్థసారథి పాల్గొన్నారు. నవంబరు 17, 18తేదీలలో నిర్వహించే గ్రూప్3 పరీక్షలు, డిసెంబరు 15, 16తేదీలలో నిర్వహించు గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పలుసూచనలు జారీచేశారు. జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబందించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల ధ్రువీకరణ పూర్తయిన తరువాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందన్నారు. పరీక్షప్రశ్నపత్రాల ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపరిచేందుకు స్ట్రాంగ్‌రూమ్‌లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజినల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్3 పరీక్షకు మూడుపేపర్లు, గ్రూప్2 పరీక్షకు నాలుగు పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 3పరీక్షకు 16పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5615మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, కలెక్టరేట్‌లో స్ట్రాంగ్‌రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.



# గుప్పుమంటున్న గుడుంబా

**గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న తయారీ**

**గుట్టు చప్పుడు కాకుండా తయారీలో వ్యాపారం**

*పరకాల,ప్రభాతవార్త:*

పరకాల డివిజన్ పల్లెల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటుంది.కన్నేళ్లుగా స్థబ్దుగా ఉన్న నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది.గుడుంబా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు.మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద మద్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరలో లబించే గుడుంబా వైపు మరలుతున్నారు.దీంతో పల్లెలతో పాటు పట్టణంలో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.పల్లెల్లో నాటు సారి విచ్చలవిడిగా తయారవుతోంది.ఇటీవల కాలంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి.గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు.మారుమూల గ్రామాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్టు తెలుస్తుంది.ద్విచక్ర వాహనాలపై ఇతర గ్రామాలు పట్టణాలకు సరఫరా చేస్తున్నారు.కొందరు ఆరా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్ద ఎత్తున తయారు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గతంలో గుడుంబా తయారీ పెద్ద ఎత్తున సాగేది.గత బీఆర్ఎస్ హయాంలో తయారీకి అడ్డుకట్ట వేయడానికి నల్ల బెల్లం తయారీని నిషేదించింది.దీంతో సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిద ఉపాది అవకాశాలు కల్పించారు.గుడుంబా తయారీపై ఉక్కుపాదం మోపి ఆయా ప్రాంతాల్లో ఉపాది పనులకు పెద్దపీట వేశారు.అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు.అయితే ఇటీవల కాలంలో తిరిగి సారా గుప్పుమంటుంది.ఇప్ప పువ్వుతో పాటు బెల్లం ,కుళ్లిన అరటిపండ్లు ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారుచేసి దందా సాగిస్తున్నారు.మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద మద్య తరగతి ప్రజలు నాటు సారా వైపు మల్లుతున్నారు.గుడుంబాను నిరోదించాల్సిన సంబందిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నారు.గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు గత రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలు అమలు చేసింది.అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకొని పల్లెల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు.మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద మద్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్టు తెలుస్తుంది.దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది.క్వార్టర్ మద్యం కొనాలన్నా రూ 150 కు పైగానే ఖర్చువుతుంది.ఇలాంటి సమయంలో తక్కువ ధరలో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు.పేదలు కూలీలు నివసించే పలు కాలనీల్లో గుడుంబా సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లోనే గుడుంబా అమ్మకాలు గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్నట్టు సమాచారం.నాటు సారా తయారుచేసే వారిపై అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారువుతుందనే వాదన వినిపిస్తుంది.కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.వర్షాకాలం సీజన్ కావడంతో పంట చేన్ల వద్ద గుట్టుగా తయారు చేస్తున్నారు.అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు నిర్వహించి తయారీ కేంద్రాలను ద్వంసం చేస్తున్నారు.అయినా కఠిన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ యదావిదిగా వ్యాపారం సాగిస్తున్నారు.

# కుల గణనకు కసరత్తు

*మొదటి పేజీ తరువాయి:*

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడంతో ప్రభుత్వము కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈక్రమంలో మార్గదర్శకాలు రూపొందించే పనిలో ప్రభుత్వము నిమగ్నమైంది. రెండు మూడు రోజుల్లో కుల గణనకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అధికారులు కులగననకు కసరత్తు ప్రారంభించారు. ప్రభుత్వము మార్గదర్శకాలు విడుదల చేయగానే 60 రోజుల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. కుల గణనకు ఎన్యుమరేటర్లు అవసరం. ఈ మేరకు జిల్లా అధికారులు ఎన్యుమరేటర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నారు. శాఖల వారీగా సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. బీసీ జనాభా ప్రకారం బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ ఇతర వర్గాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు వీలుగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. అంతేకాకుండా సామాజిక స్థితిగతులు, ఆర్థిక పరిస్థితి తదితర విషయాలను కూడా అంచనా వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. మేరకు ఎంతమంది సిబ్బంది అవసరము జిల్లా స్థాయిలో అధికారులు కార్యాచరణను రూపొందిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో 29 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. 2011 తర్వాత బీసీ జనాభా పెరిగింది. ఓసిలతో పోలిస్తే బీసీ జనాభా అధికంగా ఉంది. కుల గణన చేయడం ద్వారా పథకాల రూపకల్పనకు ఉపయోగపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు కుల గణన ప్రామాణికం కానుంది. ఇది ఇలా ఉండగా 2011 జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీ జనాభా లెక్కించారు. బీసీల లెక్కలను తేల్చలేదు. దశాబ్ధ కాలంగా బీసీ సంఘాల నాయకులు పోరాటాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా బీసీ జనాభా లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందది. అన్ని వర్గాల కుటుంబాల వివరాలు సేకరించనున్నట్లు బీసీ కమిషన్ స్పష్టం చేసింది. గడువులోగా సర్వే పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు బీసీ కమిషన్ కూడా కార్యాచరణను రూపొందిస్తుంది. ఈ సర్వేలో బీసీలతో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టి అన్ని వర్గాల కుటుంబాల వివరాలను సేకరించేందుకు బీసీ కమిషన్ సిద్దమవుతుంది. జనాభా ఆధారంగా బీసీ రిజర్వేష్ల పెంపు పలుకులాల గ్రూపుల్లో మార్పులు తదితర అంశాలపై ప్రభుత్వానికి సమగ్ర సిఫారసులతో నివేదికలు అందించేందుకు బీసీ కమిషన్ చర్యలు తీసుకుంటుంది. సర్వే నిమిత్తం ప్రభుత్వము 150 కోట్లు కేటాయించింది. ఓటరు జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే చేపట్టాలని నిర్ణయించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేసేందుకు బీసీ కమిషన్ కార్యాచరణను సిద్దం చేస్తుంది. సర్వే నిమిత్తం అవసరమైన యంత్రాంగం బీసీ కమిషన్‌వద్ద లేకపోవడంతో ప్రణాళిక శాఖను నోడల్ విభాగంగా పేర్కొంది. ప్రభుత్వము ఆదేశాలతో ప్రణాళిక శాఖ సమగ్ర కుటుంబ సర్వేకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేకు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10,000 మంది సూపర్వైజర్లు అవసరమని అంచనా వేశారు. ఒక్కొక్కరు రోజు కనీసం 15 నుండి 20 కుటుంబాల సర్వే చేస్తారని బిసి కమిషన్ పేర్కొంది. ప్రస్తుతము 54 రకాల వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. యాప్ల ఆన్‌లైన్లలో వివరాలు తీసుకోవాలని భావించిన సమగ్ర సర్వే చేసేందుకు కాగిత రూపంలో ఫారాన్ని ఎంపిక చేశారు. న్యాయ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. వివరాలను నమోదు చేశాక కుటుంబ సభ్యుల సంతకాలను తీసుకుంటారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే వివరాలన్నీ సర్వే పోర్టల్లో నమోదు చేస్తారు ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వేను పర్యవేక్షిస్తారు. కొన్ని కులాల గ్రూపులు మార్చాలని డిమాండ్ చేస్తుండడంతో బీసీ కమిషన్ పరిశీలిస్తుంది. సమగ్ర కుటుంబ సర్వేతో వాస్తవాలు స్పష్టమవుతాయి. ఈ ఏడాది డిసెంబర్ వరకు కుల గణన సర్వే కొన సాగనున్నందున ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించడం కష్ట సాధ్యం. ప్రభుత్వం కూడా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగనన పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.